WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శనివారం ఏప్రిల్ 19, 2025 | సంపుటి - 21 | పేజీలు -12 + 8 | సంచిక 212 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## భగవద్గీత, నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు



- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ

2

TV3 CHANNEL

## ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంపై దాడే

- వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమే
- సిపిఐ కార్యదర్శి రామకృష్ణ విమర్శలు

# హైదరాబాద్‌కు మరో భారీ పెట్టుబడి



వివరాలు 2లో..

### రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు


### సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఒప్పందం

జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

*జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ- డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు.*

- ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్
- తెలంగాణను ఏఐ రాజధానిగా తీర్చిదిద్దే ప్రాజెక్ట్ ఇదే
- జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలతో రేవంత్

**హైదరాబాద్, (నినాదం):** మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టుబడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్




## బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట



ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్

2

## భూభారతితో సమస్యలకు చెక్

అవగాహన సదస్సులో పొంగులేటి

- పైసా ఖర్చు లేకుండా భూభారతిలో ఫిర్యాదులు
- తహసిల్దార్ పరిధిలో సమస్యలు పరిష్కారం
- ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు



## నెల రోజుల కాల్పుల విరమణ పాటిద్దాం



- చర్చలకు సానుకూల వాతావరణం కల్పిద్దాం
- శాశ్వత పరిష్కారం కోసం ముందుకు సాగుతాం
- మావోయిస్టు పార్టీ నార్త్ - వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేష్ పేరుతో విడుదల
- ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి స్పందించాలని విన్నపం

2

## దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు



- రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి
- కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ, (నినాదం):** ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల

▸▸తరువాయి 2లో

### మజ్లిస్ పార్టీ ఉచ్చులో

# కాంగ్రెస్ బిఆర్ఎస్



### మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా

- జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారింది
- ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, (నినాదం):** ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో

▸▸తరువాయి 2లో

## మద్యం విక్రయాల్లో నేను జోక్యం చేసుకోలేదు

- అందుకు కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కెసిరెడ్డి
- లిక్కర్ స్కామ్ సిట్ విచారణలో విజయసాయిరెడ్డి



**విజయవాడ, (నినాదం):** గత జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు. నాటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ

▸▸తరువాయి 5లో




## మా పవన్ సర్ పోరాటాలను గుర్తించారు

- డిప్యూటీ సిఎం పవన్ పెద్ద మనసు
- గిరిజనుల ముఖాల్లో చిరునవ్వులు
- కాళ్లకు చెప్పులతో కనిపించిన గిరిజనులు



**అమరావతి (నినాదం):** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పెద పాడు గ్రామస్థులందరికీ చెప్పులు పంపిణీ చేశారు. ఇటీవల అడవితల్లి బాట అనే కార్యక్రమంలో భాగం గా పవన్ ఆదివాసీ గ్రామం పెదపాడులో పర్యటించిన సమయంలో పాంగి మిథు

▸▸తరువాయి 5లో

## బెట్టింగ్ యాప్‌లపై త్వరలోనే నిషేధం

- జీవితాలు నాశనం అవుతున్నాయి
- సమగ్రచట్టం తెస్తామన్న మంత్రినారా లోకేశ్



2

## కాకాణి ఎక్కడున్నా బయటకు రావాలి



- వీధిభాష మాట్లాడడం జగన్‌కు సరికాదు
- ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు, (నినాదం):** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.. గత నెలరోజులుగా పరారీలో ఉన్నారు. ఆయన కోసం హైదరాబాద్,

▸▸తరువాయి 5లో

## విద్యార్థుల వీసాల రద్దులో 50శాతం భారతీయులే

- ఆందోళన వ్యక్తంచేసిన కాంగ్రెస్ పార్టీ
- అమెరిక దృష్టికి తీసుకెళ్లాలన్న జైరామ్ రమేశ్



**న్యూఢిల్లీ, (నినాదం):** అమెరికాలోని విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం పెద్ద మొత్తంలో రద్దు చేస్తున్న క్రమంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని

▸▸తరువాయి 2లో



## విద్యార్థుల వీసాల రద్దులో
# 50శాతం భారతీయులే

ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అమెరికా దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 327 వీసా రద్దు కేసులు తమకు అందినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈవిషయంపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎటు-వంటి స్పందన లేదు. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేకపోతున్నామని.. తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాగా నిరసన కార్యక్రమాలలో పాల్గొనని వారి వీసాలు కూడా రద్దయినట్లు- కళాశాలలు పేర్కొంటున్నాయి. వీసాల రద్దుకు అధికారులు సరైన కారణాలు కూడా తెలియ జేయట్లేదని విద్యార్థులు వాపోయారు.

## దళిత విద్యార్థులు
# వివక్షను ఎదుర్కోరాదు

పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు. గతేడాది మార్చి 21న దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటు వంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.

# హైదరాబాద్‌కు మరో భారీ పెట్టుబడి

స్థానం సుస్థిరంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, ఐటీ సర్వీసుల్లో ప్రపంచంలో పేరొందిన ఎన్‌టీటీ-డేటా, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫస్ట్ క్లౌడ్ ప్లాట్‌ఫాం సంస్థ నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చాయి. టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం హైదరాబాద్‌లో నిర్మించబోయే ఈ సదుపాయం 400 మెగావాట్ల డేటా సెంటర్ క్లస్టర్. 25,000 జీపీయూలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. 500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వమిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది. ఈ భారీ పెట్టుబడుల ఒప్పందంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని అన్నారు. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా, సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రతిభావంతులైన నిపుణులు అందుబాటులో ఉండటంతో ఏఐ సంబంధిత డిజిటల్ సేవల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఎడబ్ల్యూఎస్, ఎస్‌టీటీ-, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్‌ఎల్‌ఎస్ వంటి పెద్ద కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టుల వరుసలో ఎన్‌టీటీ భారీ పెట్టుబడుల ఒప్పందంతో దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్ గా హైదరాబాద్ స్థానం మరింత బలపడిరదని అన్నారు. టోక్యోలో ప్రధాన కార్యాలయం కలిగిన ఎన్‌టీటీ- డేటా, ఐటీ సేవలు, డేటా సెంటర్లు, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో పేరొందిన కంపెనీ. 50 కంటే ఎక్కువ దేశాల్లో 193,000 మంది ఉద్యోగులతో, ప్రపంచంలోని టాప్ 3 డేటా సెంటర్ ప్రొవైడర్లలో ఈ కంపెనీ ఒకటి. పబ్లిక్ సర్వీసెస్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, మాన్యుఫాక్చరింగ్, టెలికాం వంటి రంగాలకు ఈ సంస్థ సేవలు అందిస్తుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్‌లో రెండో రోజు పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. శుకవారం జపాన్ రాజధాని టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్ షోలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ రోడ్ షోకు జపాన్‌లోని వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికిపైగా పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలంటూ ఈ సందర్భంగా జపాన్ పారిశ్రామిక,వ్యాపారవేత్తలను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఆ క్రమంలో ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోందని రైజింగ్ బృందం తెలిపింది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు,నైపుణ్యంతో కూడిన ప్రతిభ,స్థిరమైన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని వారికి సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మరోవైపు జపాన్‌తో తెలంగాణ ప్రభుత్వం మరో ఒప్పందం కుదుర్చుకొంది. రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ సానుకూలంగా స్పందించింది. అందుకోసం రూ.562 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకొంది. టోక్యోలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ అవగాహన ఒప్పందంపై తోషిబా, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణ పారిశ్రామిక విధానాలు తమను ఆకట్టుకున్నాయని హిరోషి ఫురుటా స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూల గమ్యంగా ఎదుగుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుంది. దీని ద్వారా పవర్,డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ సామర్థ్యం విస్తరించనుంది. జీఐఎస్ తయారీ కోసం ఫ్యాక్టరీలను టీటీడీఐ అప్‌గ్రేడ్ చేస్తోంది. ఆ క్రమంలో ఈ మూడో ఫ్యాక్టరీ ఏర్పాటు ద్వారా రుద్రారంలో పరిశ్రమలు మరింత విస్తరించనున్నాయి. ఇదే పర్యటనలో మరో భారీ పెట్టుబడి ఒప్పందాన్ని తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకొంది. ఎన్‌టీటీ డేటా- నెయిసా సంస్థ తెలంగాణలో రూ.10,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. టోక్యోలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకొంది. దీంతో 400 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు కానుంది. 25,000 సీపీయూలతో శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ తయారు చేయనుంది. లిక్విడ్ ఇమ్మర్షన్ టెక్నాలజీతో క్లస్టర్ నిర్మాణం చేపట్టనుంది. తెలంగాణలోని విద్యా సంస్థలతో భాగస్వామ్యానికి రూపకల్పన చేయనున్నారు. దేశంలోనే అతిపెద్ద ఏఐ మౌలిక సదుపాయం ఇదే కావడం గమనార్హం. తెలంగాణను ఏఐ రాజధానిగా తీర్చిదిద్దే ప్రాజెక్ట్ ఇదే అవనుంది. ఏడబ్ల్యూఎస్,ఎస్‌టీటీ,కంట్రోల్‌ఎస్ తర్వాత మరో మెగా ప్రాజెక్ట్ ఇదే కానుంది.

# నెల రోజుల కాల్పుల విరమణ పాటిద్దాం

**ఖమ్మం, (నినాదం):** మావోయిస్టు పార్టీతో చర్చలకు చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటే నెల రోజులపాటు రెండు వైపులా కాల్పుల విరమణ పాటిద్దాం అని మావోయిస్టు పార్టీ నార్త్ - వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేష్ ప్రకటన విడుదల చేశారు. చర్చలకు సానుకూల వాతావర ణం ఏర్పడేలా ప్రభుత్వ బలగాలపై కాల్పులు జరపవద్దని మావోయిస్టు పార్టీ క్యాడర్‌కి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర బలగాల నుంచి కాల్పులు జరగకుండా ఆపేలా చర్యలు తీసుకొని ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ బాధ్యత వహించాలని మావోయిస్టు నేత రూపేష్ తన ప్రకటనలో విన్నవించారు. శాంతి చర్చల విషయమై మావోయిస్టు పార్టీ నుంచి ఏప్రిల్ 8న విడుదల చేసిన లేఖ వెనుక ఎలాంటి వ్యూహంలేదని ఈ లేఖలో స్పష్టం చేశారు. శుక్రవారం విడుదలైన రెండవ లేఖ వివరాలు ఇలా ఉన్నాయి... శాంతి చర్చలకు సంబంధించి ఏప్రిల్ 8న తను విడుదల చేసిన మొదటి ప్రకటనపై వెంటనే స్పందించినందుకు ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మకు మావోయిస్టు పార్టీ నేత రూపేష్ ధన్యవాదాలు తెలిపారు. తన భద్రతకు హామీ ఇచ్చినందుకు, ఈ శాంతి చర్చల ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్లడానికి తనని అనుమతించినందుకు రూపేష్ ముందుగా ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కాగర్ పేరుతో జరుగుతున్న మారణకాండను తక్షణమే ఆపడమే ఈ ప్రయత్నం ముఖ్యోద్దేశం అని మొదటి లేఖలో చెప్పినట్లు గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని, ఇది కేవలం శాంతి చర్చల ద్వారా సాధ్యమౌతుందని, ఈ ఆఫర్ వెనుక మరో వ్యూహం లేదని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రిని ఉద్దేశించి మీరు, నేను చర్చలకు సిద్ధంగా ఉన్నప్పుడు కనీసం తాత్కాలిక కాల్పుల విరమణను ప్రకటించడం ఇరుపక్షాలకు అత్యవసరమని పేర్కొన్నారు. ఇది షరతు పరిధిలోకి రాదని, శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో భాగమే కనుక దీనిపై మీ (ఉప ముఖ్యమంత్రి) స్పందన కోసం వేచి చూస్తామని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, నేను మరికొందరు సహచరులు ఏమి ఆలోచిస్తున్నారో నిర్ణయించడానికి మా సెంట్రల్ కమిటీ, స్పెషల్ జోనల్ కమిటీలోని ప్రముఖ కామ్రేడ్‌లను కలవడం అవసరమని వెల్లడించారు. చర్చల లో మాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మధ్యంతర ప్రతినిధి బృందం, మా పార్టీ ప్రతినిధులతో పాటు అతనిని కలవడానికి తనకి, తన సహచరులకు భద్రత యొక్క హామీ ఉండాలని పేర్కొన్నారు. అందు కోసం ప్రభుత్వ సాయుధ బలగాల కార్యకలాపాలను నెల రోజుల



పాటు నిషేధించాలని ప్రభుత్వానికి రూపేష్ విజ్ఞప్తి చేశారు. ఈ చర్చల సమయంలో ప్రభుత్వ సాయుధ బలగాలపై తుపాకులు కాల్చవద్దని తమ సహచరులందరికీ పత్రికా ప్రకటనలు, ప్రత్యేక లేఖల ద్వారా తను ఇప్పటికే విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. కనుక మీరు నాతో ఏకీభవించి మాతో చర్చలు జరపడానికి సిద్ధంగా ఉంటే ఛత్తీస్‌గఢ్‌లో ఒక నెలపాటు కాల్పుల విరమణ కోసం మోహరించిన అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దళాలకు ఆదేశాలు జారీ చేసి బస్తర్‌లో హింసను వెంటనే ఆపాలని ప్రభుత్వానికి విన్నవించారు. భద్రతా బలగాలపై దాడి చేయవద్దని తన లేఖ (పార్టీ క్యాడర్‌కు) జారీ చేసిన తర్వాత కూడా ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు నిరంతరం దాడి చేసే ఆపరేషన్‌లు జరిగాయని,

ఏప్రిల్ 12న బీజాపూర్ జిల్లా భైరామ్‌ఘర్ బ్లాక్ పరిధిలోని ఇంద్రావతి నది ఒడ్డున అనిల్ పూనెంతోసహా ముగ్గురిని పట్టుకుని చంపారని, ఏప్రిల్ 16న కొండగావ్ జిల్లాలోని కిల్లెం సమీపంలో డివిసి సభ్యుడు హోల్డర్‌తోసహా ఇద్దరు వ్యక్తులు మరణించారని దీన్ని ఎలా అర్థం చేసుకోవాలన్నారు. ఈ మారణకాండలు ఇలాగే కొనసాగితే శాంతి చర్చల కోసం చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఉపయోగపడవని, కావున శాంతి చర్చలు ముందుకు సాగేలా, శాశ్వత పరిష్కారం లభించేలా వీటన్నింటికి స్వస్తి పలకాలని ప్రభుత్వాన్ని, విజయ్ శర్మను పత్రికా ముఖంగా మరోసారి అభ్యర్థించారు. సమస్యను పరిష్కరించడానికి మా న్యాయమైన డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని దేశంలోని ప్రజాస్వామ్య ప్రేమికులందరికీ ఈ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు తన మొదటి పత్రికా ప్రకటనకు ప్రతిస్పందిస్తూ, బిజెపి, కాంగ్రెస్ నాయకులు తమకి వ్యతిరేకంగా చెప్పిన అనేక విషయాలపై ఇపుడు స్పందించడం లేదని, తను ప్రస్తుతం శాంతి చర్చలు అంశంపైనే దృష్టి పెట్టినట్లు వెల్లడించారు.



## భగవద్గీత, నాట్యశాస్త్రానికి
# అంతర్జాతీయ గుర్తింపు

**న్యూఢిల్లీ, (నినాదం):** భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్య శాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడిరచారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించు కున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడిరచారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూ ర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండిరటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# బెట్టింగ్ యాప్‌లపై త్వరలోనే నిసేధం

**అమరావతి (నినాదం):**

బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామని మంత్రి లోకేష్ హెచ్చరించారు. బెట్టింగ్ యాప్‌లపై లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా స్పందించారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్దికంగా దెబ్బతింటున్నారని, ఇట-వంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా చైతన్యం కావాల్సి ఉందన్నారు.


## బిఆర్‌ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట

**గజ్వెల్, (నినాదం):** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు-, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ చైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు
- పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం

హైదరాబాద్: హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడిరది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడిరది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిరది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడిరది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు- చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు- కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి.దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ , ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్ , ఎరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడిరది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ-, కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో పలు చోట్ల గాలి వాన కురిసింది. నగరంపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లుగా వాతావరణం మారిపోయింది.



# భూభారతితో సమస్యలకు చెక్

ములుగు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం సామాన్య రైతులకు న్యాయం జరిగేవిధంగా ఉంటుందని, రైతుల కళ్లలో ఆనందం చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్షమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతి కార్యక్రమంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి రెవన్యూ సదస్సుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతు అని, రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైధరణి పోర్టల్ తీసుకువచ్చి గులాబీ నాయకులు ఇష్టా రీతిని వారి పేర్లపై వందల ఎకరాలు పట్టాలు చేయించుకుని, చట్టాన్ని చుట్టంగా మలుచుకుని రైతు బంధు పొందారు తప్పా సామన్య పేదరైతుకు న్యాయం జరిగిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడగానే ధరణి పోర్టల్ ను బంగాళా ఖాతంలో కలిపి సామాన్య రైతుకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా భూ భారతి చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చిన మేరకు భూ భారతి చట్టం తీసుకువచ్చామని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని ఎంచుకున్నట్లు- తెలిపారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాదా బైనామాద్వారా రైతులు పెట్టుకున్న దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల 24 వేలు ఆన్‌లైన్ లో ఉన్నాయని, అన్నింటికీ భూ భారతిలో అవకాశం కల్పించి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా భూ భారతి చట్టం రూపొందించి, చట్టం చేసిన 90 రోజుల్లోనే విధి, విధానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూ భారతి పోర్టల్‌లో రైతు సమస్యలపై దరఖాస్తు చేస్తే ముందుగా తహశీల్దార్ పరిధిలో ఉంటుందని, తహశీల్దార్ చేయకపోతే ఆర్డిఓ, అదనపు కలెక్టర్ సరిచేయాలని, కలెక్టర్ చొరవ తీసుకుని పరిష్కారం చూపాలని అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయనున్నట్లు- అందులో సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా ఉంటుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే హైదరాబాద్‌లోని రెవెన్యూ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అధికారులు నిబద్ధతలో పనిచేయాలని, గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు- చేసి స్వయంగా కలెక్టర్లు వెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చెప్పిన మాట వినలేదని విఆర్వో, విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి, 23 వేల మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక అధికారి ఉండాలనే ఉద్దేశంతో తిరిగి గ్రామపాలనాధికారుల వ్యవస్థ తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలు పరిష్కంచేందుకు కృషి చేస్తారన్నారు. ధరణి చట్టం చేసిన తర్వాత రెవెన్యూ సదస్సులు ఎందుకు పెట్టలేదని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. సదస్సులు పెడితే ధరణి బాధితులు మీ వీపులు పగలకొట్టేవారని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి పొంగులేటి వ్యాఖ్యానించారు. నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సాగు చేసుకుంటున్న రైతుల పేర్లకు బదులు, పింక్ షర్ట్ వేసుకున్న వాళ్లకు పట్టా పాసు పుస్తకాలు ఇచ్చింది గత కేసీఆర్ సర్కార్ అని ఆయన ఆరోపించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రైతులు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలకు అక్కడున్న రైతులు హర్షం వ్యక్తం చేశారు. ధరణి పార్ట్ బీలో 18 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని, పేదల ఆరున్నర లక్షల ఎకరాల భూమి అందులోనే ఉందని చెప్పారు. ఆ పేదల భూ సమస్యకు భూభారతి పరిష్కారం చూపుతుందని ఆయన హామీ ఇచ్చారు. భూముల మ్యాప్‌లు ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని, భూముల కొలతలకు, 6 వేల మంది సర్వేయర్లను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. భూభారతి చట్టానికి విధివిధానాలు ఖరారు చేశామని, ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల అభిప్రాయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కళ్లముందుంచుకుని పని చేస్తుందని స్పష్టం చేశారు. పేదలకు నిత్యం తోడుగా నిలబడే సంకల్పంతోనే ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పేదింటి బిడ్డలకు సన్నబియ్యం అందిస్తే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అసహనంతో రెచ్చిపోతున్నారని ఆమె మండిపడ్డారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చూసి వారు ఓర్చలేకపోతున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై అన్యాయం చేసిందని, ముఖ్యంగా భూ వ్యవహారాల్లో పేదలపై వివక్ష చూపిందని ఆమె ఆరోపించారు. భూములపై జరిగే అక్రమాలను అరికట్టేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, గతంలో 'ధరణి' పేరిట ప్రజలను మోసం చేశారని ఆమె వ్యాఖ్యానించారు. మేము తెచ్చిన కొత్త చట్టం ద్వారా భూములు అర్హులైన వారికే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇది ఒక మంచి లక్ష్యంతో రూపొందించిన చట్టం అని సీతక్క వివరించారు. ఇల్లు లేని వారికి గృహ నిర్మాణం కల్పించాలన్నదే ప్రభుత్వం ముందున్న ముఖ్యమైన లక్ష్యమని, ప్రతి పేద కుటు-ంబం కుండపోత వర్షాల్లోనూ సురక్షితంగా ఉండేలా ఒక గుడిసె అయినా ఉండాలని అనుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు. గత ప్రభుత్వంలో వీఆర్వోలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, చివరికి వారినే నిందించారని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు కొత్త చట్టం అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, జిల్లా

**LOST OF DOCUMENT**

I, B.K. DWARAKANATH, S/o. B.K. Ramachandra Rao R/o. H.No. 304, MRHB Colony, Plot, building no 35, sy no 489, Second Cross, Bangalore, Karnataka. My original Regd. Sale Deed Doc. No. 28/1990. Dt: 04-01-1990 have been lost by me while travelling from Bangalore to Hyderabad. I have lost it at Patancheru on 01-04-2025. If anybody found please Contact:

**9951231030**

IN THE COURT OF HONBLE II ADDL JUNIOR CIVIL JUDGE-Cum- VI ADDITIONAL METROPOLITAN MAGISTRATE MEDCHAL-MALKAJGIRI DISTRICT
At: L B Nagar
**O.S. NO: 514 OF 2025**
**Between:**
Smt. T ANURADHA ......**Plaintiff**
**And**
THE TAHSILDAR MEDIPALLY MANDAL & ALL CONCERNED ...**Defendants 1& 2**
**To All Concerned**
That the above-named plaintiff was filed the above suit for declaration to declare her as Class I Legal Heir of deceased Late V HANUMANTHA RAO who died intestate Dated 06.12.2023 Against you and another, said suit is posted on 09.05.2025 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd 09.05.2025 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.
**SCHEDULE OF PROPERTY:**
All that plot no. 43C, admeasuring 200 Sq.yds or 167 Sq.mtrs forming part of Sy.nos 33/10 and 33/11 Situated at Chengicherla Village and Gram panchayat, Medipally mandal (then Ghatkesar Mandal), Medchal-Malkajgiri District (then Rangareddy Dist) wide Layout plan sanctioned by the Gram panchayat, and bounded by:
North :: 25-Wide Road,South :: Plot No. 6C,East::Plot No. 42,West ::Plot No. 44C
**//By Order of the court//**
SD/-
Y BHARATH Advocate.
Ho.No: 2-81/59/43 Dwarakanagar phase 1, Chengicherla, Hyderabad 500098, Ph:9618214652, Email: ybharath716@gmail.com

IN THE COURT OF HONBLE I ADDL JUNIOR CIVIL JUDGE-Cum- V ADDITIONAL METROPOLITAN MAGISTRATE ::MEDCHAL-MALKAJGIRI DISTRICT
At: L B Nagar
**O.S. NO: 383 OF 2025**
Between:
Smt. BATHINI ANASUYA & OTHERS ...**Plaintiffs 1 to 5**
**And**
THE TAHSILDAR MEDIPALLY MANDAL & ALL CONCERNED ...**Defendants 1 & 2**
**To All Concerned**
That the above-named plaintiff was filed the above suit for declaration to declare them as Class I Legal Heir of deceased LateSri BATHINI YADAGIRI who died intestate Dated 09.10.2024Against you and another, said suit is posted on 07.05.2025 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd 07.05.2025 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.
**SCHEDULE OF PROPERTIES:**
**PROPERTY-1**
All that the piece and parcel of plot No. 22 Northern part, in survey no's 76/6, 76/16 and 108, admeasuring 124.3 Sq. yds., or 104 Sq. mtrs., situated at Chengicherla village and Grampanchayat, Medipally mandal (then Ghatkesar mandal), Medchal-Malkajgiri District (then Rangareddy dist) Under SRO Ghatkesar, and bounded by:
NORTH:Plot No.23, SOUTH Plot No. 22 , Southern part, EAST : 25' wide Road, WEST :Plot No. 27.
**PROPERTY-2**
A plot bearing No. 78 part (South part), admeasuring 164 Sq. yards or137.13 Sq. Meters in survey No. 1 Part situated at Chengicherla village and Grampanchayat, Medipally mandal (then Ghatkesar mandal), Medchal-Malkajgiri District (then Rangareddy dist), and bounded by:
NORTH: 33' Wide Road,SOUTH:Plot No.78 Southern part,EAST:Plot No. 78 Part (North part, East side),WEST:33' Wide Road.
**PROPERTY-3**
All that the plot No. 169, in survey no's 258 and 259 admeasuring 200 Sq. yds., or 167.2 Sq. mtrs., situated at Lalitha Nagar, Dayara Village, Keesara Grampanchayat, Keesara mandal, Medchal-Malkajgiri District., and bounded by:
NORTH:Plot No. 168,SOUTH:25' wide Road, EAST:Plot No. 150,WEST:25' wide Road.
**//By Order of the court//**
SD/-
Y BHARATH Advocate.
Ho.No: 2-81/59/43 Dwarakanagar phase 1, Chengicherla, Hyderabad 500098, Ph:9618214652, Email: ybharath716@gmail.com

# గుడ్డు వెరీ బ్యాడ్..




- చిన్న పరిమాణంలో దిగుమతి అయిన గుడ్లు
- ఇవి తింటే పౌష్టికాహారం లభించేనా.?

**కోదాడ,(నినాదం):** అంగన్వాడీ కేంద్రాల్లో గుడ్లను చూసి గుడ్లు తేలేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఈ కేంద్రాలకు సరఫరా అయ్యే గుడ్లు పక్షి గుడ్ల పరిమాణంలో ఉండడమే ఇందుకు కారణం. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూలు పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సోమ, మంగళ, బుధ, శుక్రవారాల్లో ఉడికించిన గుడ్లను పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ గుడ్లు చాలా చిన్నవిగా ఉంటున్నాయి. ఈ తెర వెనుక వ్యవహారంలో పెద్దతతంగమే నడుస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గుడ్ల పంపిణీలో కాంట్రాక్టర్లు అవకతవకలకు పాల్పడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక తక్కువ పరిమాణం కలిగిన గుడ్లు కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్నాడు . ఎవరైనా లబ్ధిదారులు ఇంత చిన్న గుడ్డా అని ప్రశ్నిస్తే తీసుకుంటే తీసుకో లేకపోతే లేదని అంగనవాడి నిర్వహకులు సమాధానం ఇస్తున్నట్లు సమాచారం..

**చిన్న గుడ్లు మాకొద్దు..**

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న గుడ్లను పిల్లలు నిరాకరిస్తున్నారు. గుడ్ల పరిమాణంలో బాగా తేడా ఉండడంతో చిన్న గుడ్లు మాకొద్దంటూ పిల్లలు మారాం చేస్తున్నారు. ఇక గుడ్ల విషయమై కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తే ధరలు పెరగడంవల్ల చిన్నగుడ్లు సరఫరా చేస్తున్నామని చెబుతున్నారని తల్లిదండ్రులు అంటున్నారు. అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లను నిర్వహిస్తున్న విషయం విధితమే. కాని ఆశయం ఘనంగా ఉన్నా అమలు మాత్రం అస్తవ్యస్తంగా ఉంది. అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందని ద్రాక్షలాగే మారుతోంది. ఏదో ఒక కొర్రీ చూపెట్టి నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. బలహీనతను పోగొట్టే కోడిగుడ్ల సరఫరాలో సైతం అవినీతి జరుగుతుండడం అంగన్వాడీల పనితీరుకు నిదర్శనం. అధికారులు కనీసంలోనే ఈ వ్యవహారం నడుస్తుందని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.సంబంధిత శాఖలో కీలకంగా వ్యవహరించే కొంతమంది ఆఫీసర్ల అండదండలతోనే కాంట్రాక్టర్లు నాణ్యతలేని చిన్న సైజు కోడిగుడ్లను సరఫరా చేస్తున్నట్లుగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంగన్‌వాడీల ద్వారా పంపిణీ చేసే కోడిగుడ్లు వాస్తవానికి ఒక్కోటి 45గ్రాముల నుండి 50 గ్రాముల బరువు ఉండాలి. మొతంగా ఒక ట్రే లో ఉండాల్సిన 30కోడిగుడ్లు 1350గ్రాముల నుండి కిలోన్నర బరువు ఉండాల్సి ఉంటుంది. కానీ సగటున ఒక్కో గుడ్డు 40గ్రాములు ఉండగా ట్రే బరువు 1200గ్రాములు దాటడం లేదని తెలుస్తుంది. నాణ్యతలేని తక్కువ బరువు ఉన్న గుడ్లను పంపిణీ చేయడం ద్వారా కావాల్సిన స్థాయిలో పోషకాలు గర్భిణీలకు,బాలింతలకు, చిన్నారులకు అందడం లేదు.



**అనంతగిరి లో 10 కేంద్రాలకు సరఫరా...**

అనంతగిరి మండల వ్యాప్తంగా 36 అంగన్వాడి కేంద్రాల్లో ఉన్నాయి. దిగుమతి చేసిన 10 కేంద్రాలలో గుడ్డు పరిమాణం చాలా తక్కువ పరిమాణంలో ఉన్నాయి. కేవలం 30 నుండి 35 గ్రాములు మాత్రమే పరిమాణంలో ఉంటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.మండల వ్యాప్తంగా కేంద్రాలకు చిన్నారులు సుమారు 1600 కు పైగా, గర్భిణీలు సుమారు 150 మంది, బాలింతలు సుమారు 180 మందికి పైగా వచ్చి పౌష్టికాహారంతో పాటు భోజనం చేసే వెళ్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.వీరికి అందాల్సిన గుడ్డు అనంతగిరి మండల వ్యాప్తంగా సుమారు 10కేంద్రాలలో నిర్ణీత పరిమాణానికి మించి తక్కువ గుడ్లు సరఫరా అవుతున్నాయి.

**కోళ్లఫారాలనుంచి సేకరణ :**

అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు కోళ్ల ఫారాలనుంచి చిన్న గుడ్లను తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫారాల్లో నాణ్యత ఉన్న గుడ్లను మార్కెట్లకు తరలించి గ్రేడింగ్ ద్వారా వేరుచేసిన చిన్న గుడ్లను, పాడైన గుడ్లను కాంట్రాక్టర్లకు అమ్ముతున్నారన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. గుడ్ల నాణ్యతపై అంగన్వాడీ కేంద్రాలను ప్రాజెక్టు అధికారులు పరిశీలించకపోవడం, ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**సరఫరా జరిగేలా చూస్తా..**

**అనంతగిరి మండల సూపర్వైజర్, మంగ**

అంగన్వాడీ కేంద్రాలకు టెండర్ నిబంధనలు మేరకు గుడ్లు సరఫరా జరిగేలా చూస్తాం. త్వరలోనే అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తాం నిబంధనలకు విరుద్ధంగా చిన్న సైజు గుడ్లు సరఫరా చేసినట్లు గుర్తిస్తే సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటాం ..చిన్న సైజు గుడ్లు సరఫరా జరిగితే సమస్యను అంగనవాడి టీచర్ లబ్ధిదారులు గుర్తించి ఐసిడిఎస్ అధికారుల దృష్టికి తీసుకురావాలి.

# శ్రీరంగాపూర్ మండలాన్ని అభివృద్ధి చేయండి

- డిగ్రీ కళాశాల, 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి
- రంగనాయక స్వామి ఆలయానికి పర్యాటక శోభ కల్పించండి
- రాష్ట్ర ప్రభుత్వానికి రాచాల విజ్ఞప్తి





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** అభివృద్ధికి నోచుకోని శ్రీరంగాపూర్ మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజలు ఉప్పెనలా తరలివచ్చారు. ఉదయం మండల కేంద్రానికి చేరుకున్న రాచాలకు నాయకులు డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్, భగీరథ, వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ గ్రామంలోని అన్ని వార్డులలో నడక సాగించి రంగనాయక స్వామి ఆలయంలో ముగించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ మండల కార్యాలయాలు లేక ప్రజలు, ఉద్యోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వాటిని నిర్మించాలన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. రంగ సముద్రం కట్ట కింద నివాసం ఉంటున్న ప్రజలు వర్షాకాలం భయంతో జీవిస్తున్నారని, ఊట నీరు ఇండ్లలోకి రావటంతో ఇండ్లు మెత్తబడి కూలిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి మరోచోట పునరావాసం కల్పించి ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని లేనిపక్షంలో కనీసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. వందల ఏళ్ల చరిత్ర.. సంస్థానాదీశుల కాలంనాటి ఆలయాలకు పర్యాటక శోభ ప్రతిపాదనలకే పరిమితమవుతోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం అభివృద్ధి, టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించి, ఈప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, నాయకులు పాండురంగ యాదవ్, వివి గౌడ్, రాఘవేందర్, మహీందర్ నాయుడు, దేవర శివ, గుంటి రవి, రాజేష్, రవి నాయుడు, బీసన్న, సుమన్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **17 ఏప్రిల్, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **(1) అంబటి స్రవంతి భర్త: జగన్,** వయస్సు: 37 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 3-18, మంగపేట, వరంగల్, పిన్ కోడ్: 506172, సెల్: 9618086684. ...**రుణగ్రహీత నెం. 1. (2) అంబటి జగన్ తండ్రి కేశవ రావు,** వయస్సు: 39 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 3-18, గంపోనిగూడెం, మంగపేట, వరంగల్ జిల్లా, పిన్ కోడ్: 506172, సెల్: 9441001973. ...**సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 1. 3) కోడెం నరేష్ తండ్రి: లక్ష్మి నర్సయ్య,** వయస్సు: 31 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 3-39/7/3/1, టీచర్స్ కాలనీ, ఎంఇఓ ఆఫీస్ ప్రక్కన, మంగపేట, వరంగల్ జిల్లా, పిన్ కోడ్: 506172, సెల్: 9491997041. ...**సహ-రుణగ్రహీత/హామీదారు నెం. 1.** | **రూ. 32,06,359/-** (రూపాయలు ముప్పై రెండు లక్షల ఆరు వేల మూడు వందల యాభై తొమ్మిది మాత్రమే) |

**MGURUTF2210310007 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు: **అంబటి స్రవంతి,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **8652/2022,** ఎస్ఆర్ఓ ములుగు మరియు ములుగు జిల్లా, ములుగు మం॥, మంగపేట రెవెన్యూ గ్రా॥ & గ్రామ పంచాయతీ, బోరు నర్సాపూర్ వద్ద 363.00 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి రూఫ్ గృహము ఇం.నెం. 4-122/3/ఎ (కొత్తది) (పాత ఇం.నెం. 4-122/3) యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** భీమనేని మారుతీ రావ్ యొక్క ఖాళీ ఇంటి స్థలము, **పడమర వైపు:** దారి, **ఉత్తరం వైపు:** భీమనేని మారుతీ రావ్ యొక్క ఖాళీ ఇంటి స్థలము, **దక్షిణం వైపు:** ఆర్ & బి రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: ములుగు
తేది: 17.04.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **17 ఏప్రిల్, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| (1) లక్ష్మీ ట్రాన్స్‌పోర్ట్ అండ్ డైలీ పార్శిల్ సర్వీస్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ ఐయ్యా భాస్కర్ తండ్రి: ఐక్కయ్య, వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 3-116/113, గంపోనిగూడెం, మంగపేట, వరంగల్ (జిల్లా), పిన్ కోడ్: 506172, సెల్ నెం. 9985767675. ...**రుణగ్రహీత నెం. 1. (2) ఐయ్యా భాస్కర్ తండ్రి: ఐక్కయ్య,** వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 3-116/113, గంపోనిగూడెం, మంగపేట, వరంగల్ (జిల్లా), పిన్ కోడ్: 506172, సెల్ నెం: 9985767675. ....**(సహ-రుణగ్రహీత/హామీదారు). (3) ఐయ్యా కేశవులు తండ్రి: ఐక్కయ్య,** వయస్సు: 37 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 3-116/113, గంపోనిగూడెం, మంగపేట, వరంగల్ (జిల్లా), పిన్ కోడ్: 506172, సెల్ నెం: 8985762418. ...**(సహ-రుణగ్రహీత/హామీదారు). (4) ఐయ్యా లక్ష్మి భర్త: భాస్కర్ (లేదా) తండ్రి: పోల్ సుధాకర్,** వయస్సు: 36 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. 3-116/113, గంపోనిగూడెం, మంగపేట, వరంగల్ (జిల్లా), పిన్ కోడ్: 506172, సెల్ నెం. 9491116739. ...**(సహ-రుణగ్రహీత/హామీదారు). (5) పూసం రామయ్య తండ్రి: పాప్పయ్య,** వయస్సు: 24 సంవత్సరాలు, నివాసం: ఇం.నెం. టీచర్స్ కాలనీ, గంపోనిగూడెం, మంగపేట, వరంగల్ (జిల్లా), పిన్ కోడ్: 506172, సెల్ నెం: 9491688134, 9059334436. ...**(సహ-రుణగ్రహీత/హామీదారు).** | **రూ. 19,56,162/-** (రూపాయలు పంతొమ్మిది లక్షల యాభై ఆరు వేల నూట అరవై రెండు మాత్రమే) |

**MGURUTF2205310003 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు: **ఐయ్యా భాస్కర్ & ఐయ్యా కేశవులు,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **4534/2022,** ములుగు జిల్లా, మంగపేట గ్రా॥ మరియు మం॥ వద్ద 847.00 చ॥గ॥ల ఇంటి స్థలములో 935.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి నివాస భవనము ఇం.నెం. 3-116/113 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** బసిబోయిన నాగమ్మ ఇంటి స్థలం, **పడమర వైపు:** దా॥ శ్రీనివాస్ ఇంటి స్థలము, **ఉత్తరం వైపు:** బండి మార్గం, **దక్షిణం వైపు:** ఆర్ & బి రోడ్డు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: ములుగు
తేది: 17.04.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# 19 సర్వేనంబర్‌లో ఆగని లొల్లి

- బుల్డోజర్లు పెట్టిన అధికారులు
- అడ్డుకుంటున్న రైతులు
- తమకు రావాల్సిన నష్టపరిహారం అందలేదంటూ ఆందోళన
- బాధితులకు కాకుండా ఇతరులకు నష్టపరిహారం అందించాలనీ ఆరోపణలు



**కొడంగల్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** కొడంగల్ మండలం లోని అప్పాయిపల్లి గ్రామంలో గల 19 సర్వేనంబర్ లొల్లి ఇంకా కొనసాగుతూనే ఉంది. గత ఆరు నెలల క్రితం నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా మెడికల్ కళాశాల నిర్మాణానికి అప్పాయిపల్లి గ్రామంలో గల 19 సర్వే నంబర్ రైతులకు నష్టపరిహారం అందజేస్తామని,అభివృద్ధి కి సహకరించాలని భూసేకరణ చేసి నష్టపరిహారం కింద రైతులకు చెక్కులు పంపిణీ చేశారు.ఇదే కాకుండా ఇళ్ళస్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు,లో అవకాశం కల్పిస్తామని, బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని అధికారులు భరోసా ఇచ్చారు. అభివృద్ధి లో భాగంగా నిన్న టి నుండి అధికారులు బుల్డోజర్లు పెట్టి పనులు కొనసాగిస్తుండగా రైతులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా శు క్రవారం రైతులు ఆందోళనకు దిగారు. తమకు రావాల్సిన నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదని, అసలు బాధితులు కాకుండా ఇతరులకు నష్టపరిహారం అందించారనీ, అధికారులు ఎవరికి కొమ్ముకాస్తున్నారంటు మండిపడ్డారు. తమకు రావాల్సిన పూర్తిస్థాయి నష్టపరిహారం అందించిన తర్వాతే పనులు కొనసాగించాలని ఘంటాపథంగా నిలదీశారు. ఈ సందర్భంగా రైతులు తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్,శేఖర్ గౌడ్, నర్సప్ప,లు మాట్లాడుతూ రైతులకు ఇస్తామన్నా నష్ట పరిహారం 10 లక్షలు ఇవ్వకుండా మధ్యలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో కుమ్మకై దాదాపుగా 70 నుండి 80 లక్షల వరకు భూములు లేని వారికి, రికార్డ్ లో లేనివారికి ఇచ్చారనీ, ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా చేస్తున్న నిరసనను పోలీసులు భంగం చేయడం సరైన పద్ధతి కాదని పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. కొడంగల్ ఎస్ఐ సత్యనారాయణ పోలీసులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని,రైతులతో మాట్లాడుతూ, సమస్య ను అధికారులకు తెలియజేసి మీకు న్యాయం చేసే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చి ఆందోళన విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బ బుగ్గయ్య, బుగ్గమ్మ,దోబ్బలి ఫకీరప్ప, అమృతప్ప,కిష్టయ్య గౌడ్, సావిత్రమ్మ, నారాయణ సింగ్, బాలప్ప, తెలుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్**
ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING
రిజిస్టర్డ్ ఆఫీస్: ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362266
కార్పొరేట్ ఆఫీస్: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరెగావ్ (ఈస్ట్), ముంబయి-400063, ఎంహెచ్.

**స్వాధీనతా ప్రకటన** (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)ను చూడుము)


ఇందుమూలముగా తెలియజేయడమేమనగా జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్-అహ్మదాబాద్ యొక్క తేది: 24.03.2025 నాటి ఉత్తర్వులు అనుసరించి రికార్డు అయిన ప్రకారం 11.03.2024 నాటి విలీన పథకం ప్రకారం **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** మరియు **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** మధ్య విలీనం సందర్భంగా తనఖా ఆస్తులకు సంబంధించి **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా విలీన కంపెనీ అయిన **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్** కు బదిలీచేసి ఈ క్రింద షెడ్యూల్ ఎలో తెలిపిన తనఖా ఆస్తికి సంబంధించి SARFAESI చర్యలను చేపట్టినారు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ తదనుగుణంగా **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్) వారి అధీకృత అధికారి** అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టములో సెక్షన్ 13(2) క్రింద **దిగువ తెలిపిన తేదిన జారీ చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారం సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు **(పేర్లు మరియు చిరునామా దిగువ తెలుపబడినవి)** అయిన మిమ్మల్ని కోరడమైనది.
కానీ దిగువ తెలిపిన రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13 (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ (ఎబిసిఎల్)** వారికి చెందవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | స్థిరాస్తి (తనఖాపెట్టిన ఆస్తులు) వివరణ | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1. | 1. మెస్సర్స్ దివ బ్యూటీ కాస్మోటిక్స్, ప్రొప్రైటర్ శ్రీమతి కశ్వి రాజంపేట, 2. శ్రీమతి కశ్వి రాజంపేట 3. శ్రీ అబ్దుల్ రహీమ్ సయ్యద్ 4. శ్రీ సయ్యద్ మహమ్మద్ హయత్ LAN: ABHYDSTS000000735738 & ABHYDSTS000000608220 | డిఎన్ తేది: 06.02.2025. తేది: 06.02.2025 నాటికి రూ. 68,48,676/- | తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, నాచారం గ్రామం, రాఘవేంద్రనగర్ కాలనీ, బ్లాక్ నెం. 7 వద్ద సర్వే నెం. 143లో 324 చ.గ.లు లేదా 270.86 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 4లో ఇ.నెం. 4-7-9/2/1 (పిటిఐఎన్ నెం. 1010400470) తో గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 3, **తూర్పు:** 25' వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి భూమి. | 17.04.2025 (లాంఛనముగా స్వాధీనత) |
| 2. | 1. మెస్సర్స్ అనిత అదితి మరియు కమీషన్ మర్చంట్ ప్రొప్రైటర్ దేశబక్తుల శివ కుమార్ 2. దేశబక్తుల శివ కుమార్ తండ్రి రాజ మొగిలి దేశబక్తుల 3. దేశబక్తుల శ్వేత భర్త దేశబక్తుల శివ కుమార్ LAN:ABWARSTS000000813707 | డిఎన్ తేది: 11.02.2025 తేది: 06.02.2025 నాటికి రూ. 1,03,57,940/- | వరంగల్ ఆర్ఓ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హన్మకొండ జిల్లా, నయీంనగర్ నెహ్రూ నగర్ వద్ద 149.50 చ.గ.లు (లేదా) 124.99 చ.మీ.ల విస్తీర్ణముతో ఇ.నెం. 2-2-196 (భాగము)తో గల ఖాళీ ప్రదేశముతో పాటు ప్రస్తుతమున్న ఆర్‌సిసి & ఏసి షీట్ రూఫ్ కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇ.నెం. 2-2-196 (భాగము)తో విక్రయదారు యొక్క గృహములోని మిగులు భాగము, **పడమర:** శ్రీమతి విజయా రెడ్డి గృహము, **ఉత్తరం:** నాలా (పెద్దమోరి), **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు. వరంగల్ ఆర్ఓ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ హన్మకొండ జిల్లా, నయీంనగర్ నెహ్రూ నగర్ వద్ద 149.50 చ.గ.లు (లేదా) 124.99 చ.మీ.ల విస్తీర్ణముతో ఇ.నెం. 2-2-196 (భాగము)తో గల ఖాళీ ప్రదేశముతో పాటు ప్రస్తుతమున్న ఆర్‌సిసి & ఏసి షీట్ రూఫ్ కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** శ్రీమతి అంజలి గృహము, **పడమర:** ఇ.నెం. 2-2-196 (భాగము)తో విక్రయదారు యొక్క గృహములోని మిగులు భూమి, **ఉత్తరం:** నాలా (పెద్దమోరి), **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు. | 17.04.2025 (లాంఛనముగా స్వాధీనత) |

ప్రదేశం: మేడ్చల్-మల్కాజిగిరి, వరంగల్, తెలంగాణ
తేది: 19.04.2025
సం/-
అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్


# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఏప్రిల్ 18(నినాదం):** ఈ నెల 12న కాటారం మండలం ఆదివారంపేటలో ఒడేటి మల్లక్క అనే వృద్ధురాలి హత్య కేసులో నిందితు డిని అరెస్ట్ చేసినట్లు కాటారం డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. వృద్ధురాలి హత్య కేసులో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బారెగూడ గ్రామానికి చెందిన మొరలే శివ అలియాస్ శివాజీని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కాటారం పోలీస్‌స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 12న మల్లక్క హత్య జరుగగా ఆమె కూతురు ముల్కల శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మహాదేవ్‌పూర్, కాటారం సీఐలు రాంచందర్‌రావు, నాగార్జున్‌రావు, కాటారం ఎస్ఐలు అభినవ్, శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు, ఆదారాలు సేకరించినట్లు తెలిపారు. ఈ క్రమంలో విచారణలో బాగంగా ఈ నెల 18న మొరలే శివ అలియాస్ శివాజీని అదుపులోకి తీసుకుని విచారించగా మల్లక్కను తానే హత్య చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం మృతు రాలి కోడలు శ్రీలతతో నిందితుడికి పరిచ యం ఏర్పడి కాగజ్ నగర్ లో కొద్ది రోజుల పాటు సహజీవనం చేసినట్లు తెలిపారు. నిందితుడు శివ వేదింపులు భరించలేక శ్రీలత అతన్ని వదిలి కాటారం మండలం ఆదివారంపేటకు వచ్చింది. అయితే నిందితుడు శ్రీలతను ఎలాగైనా కలువాలనే ఉద్దేశంతో ఆదివారంపేటకి వచ్చి శ్రీలతను పలు మార్లు కలుద్దామని అడుగగా ఆమె నిరాకరించిందని, దీంతో ఆమెపై నిందితుడు కక్ష్య పెంచుకుని శ్రీలత అత్తను చంపితే ఆస్తి కోసమే శ్రీలత చంపిందని అనుమానించి ఆ కేసు శ్రీలత మీదకే వస్తుందని, శ్రీలతను ఏ రకంగానైనా కేసులో ఇరికించి జైలుకి పంపాలనే ఉద్దేశంతో ఈ నెల 12న రాత్రి 10:30 గంటలకు నిందితుడు శివ పథకం ప్రకారమే మృతురాలి ఇంటికి వెళ్లి, ఆమె నిద్రిస్తున్న సమయంలో గొడ్డలితో తలపై పలుమార్లు కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందిందని వివరించారు. నిందితుడు ఘటనా స్థలంలోనే గొడ్డలిపడవేసి పారిపోయాడని, కేసు విచారణలో బాగంగా అనుమానితుడైన శివను నమ్మదగిన సమాచారం మేరకు కాటారంలోని పత్తి మిల్లు వద్ద అదుపులోకి తీసుకుని విచారించి, అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా హత్య కేసును చేధించిన కాటారం డీఎస్పీ రాం మోహన్ రెడ్డి, సిఐలు నాగార్జున రావు, రాం చందర్ రావు, ఎస్ఐ అభినవ్, శ్రీనివాస్ లను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# 23న వనపర్తి జిల్లాకు మందకృష్ణ రాక



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** ఈనెల 23న వనపర్తి జిల్లా మదనాపురం మండలం గోపన్ పేట, ఆత్మకూరు గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణలకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ మహెూత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, దళిత సంఘాలు, జర్నలిస్టులు, కళాకారులు, మేధావులు, కుల సంఘాల నాయకులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య, గద్వాల కృష్ణ, గంధం నాగరాజు, గోవిందు, చిన్న వెంకటేష్, శ్రీరాములు, ఆంజనేయులు, కొండన్న, గంధం లక్ష్మయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## సంపాదకీయం



# ప్రజా సమస్యలపై పోరాడేదెవరు ?

దేశంలో సమస్య ఏదైనా ఉద్యమించాల్సిన అసవరం ఏర్పడింది. ఆయా వర్గాలు తమ అవస్థలను తెలియ చేసేందుకు ఎక్కడిక్కడ ఉద్యమ రూపంలో ప్రభుత్వాలకు తెలియ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే పార్లమెంట్, అసెంబ్లీలు అధికార పార్టీ, విపక్షాల సొంత ఎజెండాలతో నడుస్తున్నాయి. కేంద్రంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు, ఆయా రాష్ట్రాల్లో పాలక, ప్రతిపక్షాలు కూడా సొంత ఎజెండానే అనుసరి స్తున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన జరగడం లేదు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై అందరిదీ ఒకటేదారి. ఈ క్రమంలో జాతీయస్థాయి ఉద్యమం చేస్తేనే విపక్షాలను ప్రజలు నమ్ముతారు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజా రంజక పాలన అందిస్తేనే ఇది సాకారం అవుతుంది. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్దానికి కదిలినా ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఇడి కేసులపై ధర్నాలు చేస్తున్న కాంగ్రెస్ కూడా అసలు ప్రజా సమస్యలపై పోరాటం చేయడం లేదు. కేవలం తన రాజకీయ లబ్దికి అవసరమైన విషయాలపైనే పోరాటాలను, విమర్శలను ఎంచుకుంటోంది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి ఉద్యమం చేయడానికి అడపాదడపా లెఫ్ట్ పార్టీలు రంగంలోకి దిగుతున్నా..వాటి బలం చాలడం లేదు. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు, కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. ఈ దశలో ఇక ఉమ్మడిగా పోరు చేయడానికి అన్ని పార్టీలను కలుపుకుని పోవడానికి సిద్దం కావాలి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసిపోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవడం అసవరమని అన్ని పార్టీలు గుర్తించాలి. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతక్యతను క్యాష్ చేసుకోవాలని బిజెపి ఊస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో నేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం దేశంలో ఏర్పడింది. ఎందుకంటే పెట్రో, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు వంటివాటిపై పోరాడాల్సిన అసవరం నిరంతరంగా ఉంది. ఉత్తరాదిలో పది రాష్ట్రాల్లో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమటలు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వస్తున్నా.. వారిలో నిజాయితీ కానరావడం లేదు. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులు దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ హామీలు అటకెక్కాయి. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. గత పదేళ్ల యూపిఎ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకు పోయిం దన్న ఇమర్శలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడం లేదు. దేశంలో రైతుల వద్ద భూములను వివిధ పరిశ్రమల అవసరాల కోసం బలవంతంగా లాక్కొంటున్న తీరును ఎండగట్టాల్సి ఉంది. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారు. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోంది. ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కులగణన కూడా కేవలం రాజకీయ లబ్ది కోసం తప్ప మరోటి కాదు. నిరుద్యోగం పెరిగింది. ఉన్న ఉద్యోగాలు ఊడి పోతున్నాయి. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణ బలంగా నాటుకుంది. కార్పొరేట్ శక్తుల ప్రభావం ప్రభుత్వ పాలనలోకి చొచ్చుకొచ్చేందుకు తలుపులు తెరిచారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయి. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరిం చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ప్రజలు గుర్తించారు. ఈ మేరకు దగాపడ్డ వర్గాలను కలుపుకుని ఉద్యమించేందుకు ఉద్యుక్తులు కావాల్సి ఉంది. ప్రజలే తమ సమస్యలను ఎజెండాగా చేయాలి. ఆయా రంగాల్లో ఉన్న వారిని గుర్తించి సమస్యలపై జాతీయస్థాయి పోరాటాలు ఉధృతం చేయాలి. ఇందుకు కలసివచ్చే రాజకీయ పార్టీలను కూడా కలపుకుని పోవాలి. ట్రంప్ సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆర్థివేత్తలు అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. పెరిగిన ధరల వలన కొనుగోలు శక్తి తగ్గుతోంది. పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించకపోవడం వలన రవాణాఛార్జీలు పెరిగి ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. ఈ సమస్యలపై దృష్టి సారించాలి.

# అట్టడుగు వర్గాలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం

◆ శ్రామికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

న్యూఢిల్లీ, (నినాదం న్యూస్) :
సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పాయి ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు,




ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి.

# బిజెపిలో మారుతున్న సమీకరణాలు


సమర్థ అధ్యక్షుడి ఎంపిక కోసం కసరత్తు ◆ పార్టీ, ప్రభుత్వంలో మార్పులు అంటూ ప్రచారం

న్యూఢిల్లీ, (నినాదం న్యూస్) :
బిజెపి తదుపరి అధ్యక్షుడి ఎంపికపై బిజెపి ఇంకా స్పష్టత ఇవ్వకున్నా.. సమర్థ నేత అన్వేషణలో ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణ్యాదికి చెందిన, బలహీనవర్గాలకు చెందిన నాయకుడిని ఎంపికచేసే పనిలో ఉన్నట్లు దేశ రాజధానిలో వార్తలు ప్రచారం అవుతున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడితో పాటు, పలు రాష్ట్రాల అధ్యక్షులను నియమించాల్సి ఉంది. సామాజజిక సమీకరణాలు కూడా ముఖ్యమే. అన్నింటికీ మించి ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి దగ్గరగా ఉన్న సమర్థ నేత కూడా అవసరమే. ఈ క్రమంలో గతంలో శివరాజ్ సింగ్ చౌహాన్ పేరు బలంగా వినిపించింది. మధ్యప్రదేశ్ సిఎంగా బలమైన ముద్ర వేసారు. ఇప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా మంచిపేరు తెచ్చుకున్నారు. ఆయనపట్ల ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకత ఉండకపోవచ్చు. ఇదంతా ఒక ఎత్తయితే దక్షిణాదిలో పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బిజెపి అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయాన్ని మోడీ సందర్శించడం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో త్వరలో భారతీయ జనతా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలక మార్పులు జరగనున్నట్లు రాజకీయ ప్రచారం సాగుతోంది. మరో వారం పది రోజుల్లో బీజేపీకి జాతీయ అధ్యక్షుడు రానున్నారు. పార్టీపై పూర్తిగా పట్టుబిగించి ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయనున్న బలమైన నేతనే పార్టీ అధ్యక్షుడుగా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేతలకు, బీజేపీ అగ్రనేతలకు మధ్య చర్చ సాగిందన్న ప్రచారం కూడా ఉంది. ఈ క్రమంలోనే బలమైన నేత అన్వేషణలో ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, హరియాణా సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను కూడా నియమించాల్సి ఉంది. పార్టీలో సిద్దాంతానికి కట్టుబడి ఉండే నేతలను ప్రధాన



కార్యదర్శులుగా, కార్యదర్శులుగా నియమించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ప్రధాని మోదీ పూర్తిస్థాయి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరపనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తున్నవారికి అవకాశం కల్పించనున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. పార్టీలోనూ, మంత్రివర్గంలోనూ యువనేతలకు కూడా కీలక ప్రాధాన్యం కల్పించనున్నట్లు- తెలిసింది. నాలుగైదు రాష్ట్రాల్లో గవర్నర్లను కూడా మార్చే అవకాశాలు లేకపోలేదు. మరోవైపు హోంమంత్రి అమిత్ షా కూడా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ తో చర్చలు జరిపారు. మోదీ కూడా వీరితో మంతనాలు జరిపినట్లు సమాచారం. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలైను కేంద్రంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆయన దక్షిణాదిలో,ముఖ్యంగా తమిళనాడులో ప్రభావంచూపే నేతగా ఎదిగారు.అన్నాడిఎంకేతో బీజేపీ జతకట్టడంతో ఆయన తమిళనాడు అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అన్నామలైను కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకునే అవకాశం కూడా లేకపోలేదని పార్టీ వర్గాలు అంటున్నాయి.

# కోరికలే అసలు శత్రువులు !



కోరికలు ఎప్పుడూ.. మనలను పరుగులు పెట్టిస్తుంటాయి. అదికావాలి...ఇది కావాలన్న జిహ్వను రగిలిస్తుంటాయి. శరీరమన్నాక మార్పులు సహజం. శరీరం మార్పులకు లోనై పుట్టుక నుంచి చావు వరకు యవ్వనం, వార్థకం వంటి లక్షణాలను పొందుతుంది. యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమైపోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.

## వైఎస్ జగన్ కేసులో

# ఈడీ దూకుడు

◆ రూ.800 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్
◆ ఎంపిగా క్విడ్‌ప్రోకు పాల్పడినట్లు ఆరోపణలు



న్యూఢిల్లీ, (నినాదం న్యూస్) :
మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. 14 ఏళ్లుగా కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసులో రూ. 800 కోట్ల విలువైన భూములు, షేర్లను ఈడీ జప్తు చేసింది. 2009 – 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు తీసుకుంది. జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారని దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్న భూములు, కొన్ని కంపెనీలలో ఉన్న వాటాలను ఈడీ అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ ఆస్తులు జగన్ రెడ్డి వ్యక్తిగతం కంటే ఎక్కువగా ఆయన కుటుంబం, సంబంధిత కంపెనీలు, సహచరుల పేరిట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది. అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు. ఆయనపై దాదాపు 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి గతంలో జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించారు. ఇప్పుడు తాజాగా ఆ కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది. జగన్‌కు సంబంధించి ప్రస్తుతం రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. 2009– 2010– 2011 మూడు సంవత్సరాల్లో నమోదైన సీబీఐ కేసులను ఆధారంగా చేసుకుని దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. జగన్ కంపెనీలు, బినామీలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలను సీబీఐ గతంలో మోపింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగించారు. 14 ఏళ్ల తర్వాత రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. పునీత్ దాల్మియా కంపెనీకి చెందిన రూ.793 కోట్లు– జప్తు చేసినట్లు– ఈడీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గతంలో కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులను పునీత్ దాల్మియా కంపెనీకి కట్టబెట్టడం, వారికి లాభాలు చేకూరడంతో ఆ కంపెనీ నుంచి డబ్బులు తీసుకున్నారనే విషయాన్ని సీబీఐతో పాటు– ఈడీ కూడా విచారణలో వెల్లడించింది. భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. ఈడీ అధికారులు కూడా అదే అంశాన్ని స్పష్టం చేశారు. బినామీల పేరుపై ఉన్న ఆస్తులు, క్విడ్ ప్రోకు పాల్పడ్డాక లబ్ది పొందిన కంపెనీలకు చెందిన ఆస్తులను కూడా ఈడీ జప్తు చేసింది. కడప జిల్లాలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టడం, వారికి లబ్ది చేకూర్చే విధంగా అప్పటి ఎంపీ జగన్ వ్యవహరించారని ప్రస్తుతం ఈడీ అధికారులు విచారణలో వెల్లడించారు. 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ 2013లో చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్నో ముఖ్యవిషయాలను ప్రస్తావించింది సీబీఐ. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టిందని సీబీఐ విచారణలో వెల్లడించింది.

# అలుపెరుగని పోరాట యోధుడు గౌతు లచ్చన్న



భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది. గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 – ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేక మంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణ భూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతి లో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాథం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు.లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929–30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. 1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు. ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా–లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనారు. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది.

## మత విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్

**•మంత్రి నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు, ఏప్రిల్18(నినాదం న్యూస్):** మరోసారి అధికారం కోసం జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాద ఘటనపై దుష్ప్రచారం చేసి.. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని అన్నారు. వక్ఫ్ బిల్లుపై వైకాపా ద్వంద్వ వైఖరి దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజక వర్గంలో శుక్రవారం మంత్రి నిమ్మల పర్యటించారు. పోడూరులో రూ.2.62 కోట్లతో పంటకాల్వల వద్ద రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్ చరిత్రలో ఓటింగ్ అయ్యాక విప్ జారీ చేసిన ఘనత జగన్‌దే. నాస్తికుడిని తితిదే ఛైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన తప్పు. ఆయనకు చెందిన రూ.800 కోట్ల విలువైన షేర్లను ఈడీ సీజ్ చేసింది. దేశంలోని విచారణ సంస్థలన్నీ ఆయన్ని వేలెత్తి చూపుతున్నాయని పేర్కొన్నారు.

## మా పవన్ సర్ వచ్చి పోరాటాలను గుర్తించారు



అనే వృద్ధురాలు పవన్‌కళ్యాణ్ కోసం నడిచి వచ్చి స్వాగతం పలికారు. ఆ వృద్ధురాలితో పాటు గ్రామంలోని అనేక మంది మహిళలు చెప్పులు లేకుండా ఉన్నట్లు ఆయన గుర్తించారు. వారిని కనీసం చెప్పులు లేకండా చూసి చలించి పోయారు. గ్రామంలో ఎంత మంది జనాభా నివసిస్తున్నారని స్థానిక అధికారులను అడిగారు. ఆ గ్రామంలో దాదాపు 345 మంది నివసిస్తున్నారని తెలుసుకున్నారు. వెంటనే వారందరికీ ఏ సైజు చెప్పులు సరిపోతాయో తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాజాగా గురువారం గ్రామంలోని అందరికీ డిప్యూటీ- సీఎం కార్యాలయ సిబ్బంది చెప్పులు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ నుంచి బహుమతి అందుకున్న తర్వాత గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు. డిప్యూటీ సీఎంకు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మా పవన్ సర్ వచ్చి మా పోరాటాలను గుర్తించారు. మరే ఇతర నాయకుడు మా సమస్యలను పట్టించుకోలేదు. మా గ్రామాన్ని సైతం ఎవ్వరూ సందర్శించలేదు. మా గ్రామాన్ని సందర్శించి తమ ఇబ్బందులను పరిష్కరించినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలని ఓ గ్రామస్థుడు భావోద్వేగానికి గురయ్యాడు. తమ కోసం ఏకంగా ఉప ముఖ్యమంత్రే చెప్పులు పంపడంతో వాటిని ధరించి సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్‌తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు గురువారం ప్రతి ఇల్లు తిరుగుతూ వాటిని పంపిణీ చేశారు. తమ కష్టం తెలుసుకొని.. చొరవ తీసుకొని తీర్చిన పవన్‌కల్యాణ్‌కు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు

## కాకాణి ఎక్కడున్నా.. బయటకు రావాలి



బెంగళూరు, చెన్నై, ఏపీ ఇలా తదితర ప్రాంతాల్లో పోలీసుల వేట కొనసాగు తూనే ఉంది.. బంధువులు, స్నేహితుల నివాసాలపై కూడా నిఘా పెట్టారు పోలీసులు.. అయితే, కాకాణి ఆచూకీ చెబితే బహుమతి ఇస్తాను అంటూ బంపరాఫర్ ఇచ్చారు మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎక్కడున్నాడో తెలియడం లేదు.. నేను ఆఫర్ ఇస్తున్నాను.. వైసీపీ వాళ్లు కానీ ఎవరైనా కావచ్చు ఆయన ఆచూకీ తెలిపితే కాకాణి ఇంటి పక్కన ఉన్న కరోనా హౌస్ ను బహుమతిగా ఇద్దామని ఆలోచిస్తున్నా అని ప్రకటించారు.. అందరూ ముందుకు రండి.. కాకాణి ఆచూకీ తెలపాలని కోరారు.. పోలీసుల చొక్కాలు విప్పుతానని అన్నాడు.. సవాళ్లు విసిరారు.. తొడలు కొట్టారు.. ఇప్పుడు ఎక్కడున్నారు..? పిరికి పందలా దాక్కున్నారు..! అంటూ కాకాణిపై ఘాటు ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యాఖ్యలు చేశారు.. గతంలో నాకు విదేశాలలో ఆస్తులు.. విదేశీ బ్యాంకులలో ఖాతాలున్నట్టు- తప్పుడు పత్రాలు విడుదల చేశారు.. ఆ కేసులో రెండు నెలల పాటు- దాక్కున్నారు.. సుప్రీంకోర్టు ఇచ్చిన కండిషన్ బెయిల్ తో బయటకు వచ్చారు.. ఇక, వైసీపీ ప్రభుత్వం రాగానే దోపిడీకి పాల్పడ్డారు.. నాపై తప్పుడు కేసులు పెట్టారు అని మండిపడ్డారు.. కాకాణి మాట్లాడిన భాష సరికాదు అని హితవు పలికారు.. అలాగే వల్లభనేని వంశీ కూడా.. జగన్ కు ఏమాత్రం మానవత్వం ఉన్నా వల్లభనేని వంశీ మాట్లాడినప్పుడే చర్యలు తీసుకోవాల్సిందని సోమిరెడ్డి అన్నారు.. ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ కూడా పోలీసులపై మాట్లాడిన బాష సరికాదు.. అంత దిగజారి పోతారనుకోలేదన్నారు. కాకాణి దర్శనమిస్తే చూడాలని ఉంది.. చాలా రోజులైంది.. మంత్రులుగా పనిచేసిన వాళ్లు ఇలా పిరికివాళ్లుగా పారిపోతారని అనుకోలేదు అంటూ సెటైర్లు వేశారు.

## ఇంకా మూడు రోజులు వానలే వానలు..



**అమరావతి, ఏప్రిల్18 (నినాదం న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. కొన్ని ప్రాంతాల్లో ఎండలు ఠారెత్తిస్తుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది. వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. నిన్నటి, మరాఠ్వాడ నుండి మన్నార్ గల్ఫ్ వరకు ఉన్న ద్రోణి ఈరోజు ఉత్తర మధ్య మహారాష్ట్ర నుండి మరాఠ్వాడ, అంతర్గత కర్ణాటక, రాయలసీమ, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతోంది. ఆంధ్ర ప్రదేశ్ - యానంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ, నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాం :** శుక్రవారం, శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాం, రాయలసీమలలో రాగాల ఐదు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముంది. తరువాత రోజుల్లో గణనీయమైన మార్పులేక పోవచ్చు. అని అమరావతి వాతావరణ కేంద్రము సంచాలకులు ప్రకటనలో తెలిపారు.

## ఘోర రోడ్డు ప్రమాదం..

**అనంతపురం, ఏప్రిల్18 (నినాదం న్యూస్):** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బ్రిడ్జి గోడను బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు అనంతపురం జిల్లా హిందూపురం వాసులు స్పాట్‌లోనే మృతి చెందారు. మృతులు నాగభూషణ్, నాగరాజు, మురళి, సోమగా గర్తించారు. కర్ణాటక యాద్గిర్ జిల్లా షహాపూర్ సంతలో గొర్రెలను కొనుగోలు చేసేందుకు వెళ్లారు. రాయ్ చూర్ జిల్లా గబ్బురు పోలీస్ స్టేషన్ పరిధిలోని అమర్‌పురాలో వీరు ప్రయాణిస్తున్న వాహనం బ్రిడ్జిని ఢీకొట్టింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుల వివరాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. ఈ ఘటనతో బ్రిడ్జిపై భారీగా నిలిచిపోయిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం విక్రయాల్లో జోక్యం చేసుకోలేదు

అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు చేసి.. కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. సిట్ బృందం దాదాపు 3 గంటల పాటు ఆయన్ని విచారించింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మద్యం అమ్మకాల విషయంలో ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశాను. అన్ని ప్రశ్నలకూ రాజ్ కసిరెడ్డే సరైన జవాబులు చెప్తాడని చెప్పా. మొత్తం నాలుగు ప్రశ్నలు అడిగారు. నా సమాధానాలతో తృప్తి చెందారని భావిస్తున్నా. మరోసారి పిలిచినా వస్తానని సిట్ అధికారులకు చెప్పాను. రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి. జగన్ పక్కనున్న కోటరీ నాపై లేనిపోనివి చెప్పి



ఆయన మనసు మార్చింది. కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డా. నా నెంబర్-2 స్థానం రెండువేల స్థానానికి పడిపోయింది. గతంలో జరిగిన రెండు సమావేశాల గురించి సిట్ అధికారులు తనను ప్రశ్నించినట్లు తెలిపారు. ఆ రెండు సమావేశాల్లో ఏం చర్చించారని, ఎవరెవరు పాల్గొన్నారని సిట్ అధికారులు అడిగారన్నారు. మొదటి సమావేశం హైదరాబాద్‌లో జరిగిందని, విజయవాడలో జరిగిన రెండో సమావేశంలో లిక్కర్ పాలసీపై చర్చించామని సిట్ అధికారులకు చెప్పానన్నారు. ముడుపుల గురించి అడిగారు. నాకు తెలియదని చెప్పాను. రాజ్ కసిరెడ్డి వసూలు చేసిన డబ్బులు ఎవరికి వెళ్లాయో నాకు తెలియదు. ఎవరికైనా సిఫారసు చేశారా? అని అడిగారు. రెండు కంపెనీలకు సిఫారసు చేశానని చెప్పాను. ఒకరికి రూ.60 కోట్లు, మరొకరికి రూ.40 కోట్లు ఇచ్చారని చెప్పా. రుణం మాత్రమే ఇప్పించాను. నిధుల వినియోగం గురించి తెలియదని చెప్పాను. వ్యవసాయం చేసుకుంటానన్న వ్యక్తికి రాజకీయాలు ఎందుకని అంటున్నారు.

నేను ఎప్పుడూ ఎంపీ కావాలని అడగలేదు. రాజకీయాల్లోకి మళ్లీ రావాలంటే ఇతరుల అనుమతి అవసరం లేదు. ప్రజలు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తా. వారి న్యూస్ ఛానల్‌లో నాపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. మద్యం స్కామ్‌లో బిగ్‌బాస్ ఎవరో రాజ్ కసిరెడ్డిని అడగాలని విజయసాయిరెడ్డి అన్నారు.

## బెట్టింగ్ యాప్‌లపై త్వరలోనే నిషేధం

**•సమగ్రచట్టం తెస్తాం**
**•మంత్రినారా లోకేశ్**



**అమరావతి, ఏప్రిల్18(నినాదం న్యూస్):** బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామని మంత్రి లోకేష్ హెచ్చరించారు. బెట్టింగ్ యాప్‌లపై లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా స్పందించారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇట-వంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా చైతన్యం కావాల్సి ఉందన్నారు.

## విజయవాడలో ఆర్.ఎస్. బ్రదర్స్ 2వ షోరూమ్





**విజయవాడ, (నినాదం):** విజయవాడలో బీసెంట్ రోడ్ క్రాస్, ఏలూరు రోడ్‌లో ఆర్.ఎస్. బ్రదర్స్ 2వ షోరూమ్ శుభారంభం చేసింది. ముఖ్యఅతిథిలుగా లోకసేభ సభ్యులు కేశినేని చిన్ని, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ సభ్యులు బొండా ఉమామహేశ్వర రావు, కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలాస్వామి హాజరయ్యారు. ప్రత్యేక ఆకర్షణగా, జాతీయ అవార్డు గ్రహీత, నటీ కీర్తి సురేష్ విచ్చేసి, జ్యోతి ప్రజ్వలనతో శుభారంభాన్ని అందించారు. అనంతరం ఆమె ఆర్ఎస్ బ్రదర్స్ వారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నెలకొల్పిన రెండవ షోరూమ్‌లోని వైవిధ్యభరితమైన వస్త్రశ్రేణిని సందర్శించి, "విజయవాడ, ఆ పరిసరాల్లోని షాపింగ్ ప్రియులు ఈ మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని రకాల వేడుకలకు అనువైన షాపింగ్ కోసం ఈ షోరూమ్‌ను తప్పక సందర్శించాలని, ఇక్కడి షాపింగ్ అనుభూతిని గుర్తుండిపోయే ఘట్టంగా హృదయాల్లో పదిలపరచుకోవాలని అన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్లు పి.వెంకటేశ్వర్లు, ఎస్.రాజమౌళి, టి.ప్రసాదరావు, ఆంధ్రప్రదేశ్‌లో తమ బ్రాండ్ వేగంగా విస్తరిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబానికి శ్రేష్ఠమైన, నాణ్యమైన దుస్తులను సాంస్కృతిక విలువలు కలగలిపిన శైలిలో అందించాలన్నదే తమ లక్ష్యమని వారు తెలిపారు.

## వైసీపీపై సంచలన వ్యాఖ్యలు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్



**తిరుమల, ఏప్రిల్18 (నినాదం న్యూస్):** శ్రీ సత్యసాయి జిల్లా: టీటీడీ గోశాల లాంటి సున్నితమైన అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయాల్లోకి లాగుతున్నారని మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మరల్చి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం మడకశిరలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడారు. మూడు నెలల్లో 44 ఆవులు చనిపోయాయనేది వాస్తవం...అవి కూడా అనారోగ్య , వయసు రీత్యా చనిపోయినవేనని అన్నారు. వేల ఆవులు ఉన్న చోట ఇలాంటివి సహజమని చెప్పారు. గోశాలలో ఏం జరుగుతుందో చూపిస్తామంటే వైసీపీ నాయకులు ఇంటి దగ్గర పడుకొని డ్రామాలు ఆడుతున్నారని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శలు చేశారు. నెయ్యి విషయంలో కూడా త్వరలో వివరాలు రాబోతున్నాయని చెప్పారు. కల్తీ మద్యంలో ఎవరైతే భాగస్వాయం ఉన్నారో వారంతా బయటకు వస్తారని అన్నారు. 2500 గోవులకు జియో ట్యాగ్‌లు వేశామని స్పష్టం చేశారు. క్విడ్ ప్రోకోలో భాగంగా దాల్మియా సిమెంట్స్ నుంచి రూ.720 కోట్ల హవాలా మార్గంలో జగన్‌కి వచ్చాయని.. అందుకే ఈడీ ఆస్తులు అటాచ్ చేస్తుందని అన్నారు. మదనపల్లి రికార్డ్స్ దగ్ధం కేసులో త్వరలో మరిన్ని వివరాలు బయటకు వస్తాయని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణలో ఎమ్మెస్ రాజు పోరాటం మరువలేనిదని తెలిపారు. కోడికత్తి, గుండె పోటు విషయాల్లో వైసీపీ ఎలా డైవర్షన్ పాలిటిక్స్ చేశారో అందరికీ తెలుసునని మంత్రి సత్యకుమార్ విమర్శించారు.

**లిక్కర్ స్కాంపై సమగ్ర విచారణ**
**- మంత్రి అనగాని సత్యప్రసాద్**

మడకశిరలో 50 ఎకరాల్లో డిఫెన్స్ పరిశ్రమ రాబోతోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఒకే రోజు 4 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించి మరో 3 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు మంత్రులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములపై, మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం... లిక్కర్ స్కాంపై సమగ్ర విచారణ జరుపుతున్నామని చెప్పారు. పీ4 లాంటి అద్భుతమైన కార్యక్రమంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. అభివృద్ధి దిశగా జిల్లాను ముందుకు నడుపుతున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

## జనసేనలోకి భారీగా చేరికలు



**అమరావతి, ఏప్రిల్18(నినాదం న్యూస్):** జనసేనలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి పాలైన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆ పార్టీ దీనస్థితిని ఎదుర్కొంటోంది. వైసీపీ నుంచి నాయకులు వెళ్లిపోతున్నారు. కూటమి వైపు చూస్తున్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీటీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు టీడీపీ, జనసేన తీర్థం పుచ్చుకుంటున్నారు. కొంతమంది టీడీపీలో చేరగా మరికొందరు జనసేనలో చేరుతున్నారు. తాజాగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడుకు చెందిన 8 మంది వైసీపీ ఎంపీటీసీలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ పార్టీ జెండా కప్పి మంత్రి కందుల దుర్గేశ్ జనసేనలోకి ఆహ్వానించారు. పెంటపాడు - 3 ఎంపీటీసీ దేవాబత్తుల నాగమణి, నర్సిపురం ఎంపీటీసీ తోట నిరీక్షణరావు, వల్లూరుపల్లి ఎంపీటీసీ దెయ్యం శ్రీనివాసరావు, రాచర్ల ఎంపీటీసీ చెంతన శారద, మేన వల్లూరు ఎంపీటీసీ కె దేవికారాణి, బి. గండేపాడు ఎంపీటీసీ డి సత్యనారాయణ, రావిపాడు ఎంపీటీసీ బొచ్చెల తాతారావు, మొంజిపాడు ఎంపీటీసీ నంద్యాల వెంకన్న బాబు కు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆశయాలు, కూటమి ప్రభుత్వ పని తీరు నచ్చి తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని వైసీపీకి చెందిన 8 మంది ఎంపీటీసీలు జనసేనలో చేరారని ఆయన తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, కూటమి ప్రభుత్వ పని తీరు నచ్చి తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని వైసీపీకి చెందిన 8 మంది ఎంపీటీసీలు జనసేన పార్టీలో చేరారు.

## ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంపై దాడే

**•వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమే**
**•సిపిఐ కార్యదర్శి రామకృష్ణ విమర్శలు**



**విజయవాడ, ఏప్రిల్18 (నినాదం న్యూస్):** న్యాయవ్యవస్థపై ముఖ్యంగా సుప్రీం తీరుపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. జడ్జీలకు బాధ్యత లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. సుప్రీంకోర్టు తాజా తీర్పు రాష్ట్రపతిని ఆదేశిస్తోందని. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని కామెంట్ చేశారు.. అయితే, ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలను సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. భారతదేశంలో అధికారంలో ఉన్న పెద్దలు న్యాయవ్యవస్థపై దాడి చేస్తున్నారు.. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం.. రాష్ట్రాల గవర్నర్ల పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆయనకు నచ్చడం లేదు.. దేశంలో ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు.. ?వక్ఫ్ లో ఇతర మతస్తులను పెట్టొద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగం పై దాడిగా పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు పై సొలిసిటర్ జనరల్ కూడా సుప్రీంకోర్టును అవమానించే పద్ధతిలో మాట్లాడుతున్నారు.. ప్రమాదకరమైన వక్ఫ్ బిల్లు పాస్ కావడానికి టీడీపీ కారణమవ్వడం దురదృష్టకరం అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతిచ్చి చంద్రబాబు, నితీష్ కుమార్.. దేశవ్యాప్తంగా చిచ్చు పెట్టారు.. చంద్రబాబు ఇచ్చిన సవరణలను ఆమోదించకపోయినా.. ఎందుకు బిల్లుకు మద్దతు తెలిపారు? అని నిలదీశారు.. చంద్రబాబు తన స్వార్థ రాజకీయాలు పక్కన పెట్టాలని సూచించారు. ఏపీలో కామెడీ రాజకీయం నడుస్తోంది.. రకరకాల కారణాలతో గోశాల ఆవులు చనిపోయుండొచ్చు.. దానికి అంత చర్చ దేనికి..? ఆవుల మృతి పై కరుణాకర్ రెడ్డి చేసిన సూచనలు తీసుకుంటే తప్పేముంది? కూటమి పార్టీలన్నీ కలిసి పక్కా కామెడీ ట్రాక్ నడిపిస్తున్నారు అంటూ ఎద్దేవా చేశారు.. రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు పారదర్శకంగా వ్యవహరించాలని రామకృష్ణ సూచించారు .. రాజధాని అప్పులకు కేంద్రమే ష్యూరిటీ- ఇస్తుందని.. చివరకు హడ్కో, వరల్డ్ బ్యాంక్, ఏషియన్ బ్యాంకు నుంచి అప్పులు తెచ్చారన్న ఆయన.. జర్మనీ సంస్థ నుంచి ఐదువేల కోట్లు- అప్పుతెచ్చారు.. అమరావతి కోసం 62 వేల కోట్లు అప్పులు తెచ్చారు .. ఈ అప్పుల్లో కేంద్రం ఏమైనా గ్రాంట్ ఇచ్చిందా..? ఈ అప్పును కేంద్రం చెల్లిస్తుందా..? అని ప్రశ్నించారు. సెల్ఫ్ స్టసైనబుల్ ప్రాజెక్ట్ అని చెప్పి మరో 44 వేల ఎకరాలు తీసుకోవాలని చూడటమేంటి..? అని నిలదీశారు.. సీఎం సొంతజిల్లా చిత్తూరులో అన్నీ మూతపడ్డాయి.. కడప స్టీల్ ఫ్యాక్టరీ గురించి చంద్రబాబు మాట్లాడటం లేదు.. 26 జిల్లాల్లో అత్యధికంగా వలసలున్న జిల్లా కర్నూలు.. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ఎవరడిగారు నిన్ను.. మే2వ తేదీ మళ్లీ ప్రధాని రావడం దేనికి? అంటూ సీఎం చంద్రబాబుపై సీపీఐ కార్యదర్శి రామకృష్ణ ప్రశ్నల వర్షం కురిపించారు.


## భార్యపై అనుమానంతో.. భర్త ఘాతుకం



**అమరావతి, ఏప్రిల్18(నినాదం న్యూస్):** అప్పటివరకు వాళ్లిద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉన్నారు. రోజంతా కాయకష్టం చేసుకుంటూ.. వచ్చిన దానితో తృప్తిగా జీవితాన్ని సాగిస్తున్నారు. కానీ హ్యాపీగా సాగుతున్న వారి జీవితంలోకి అనుమానం అనే భూతం ఎంటర్ అయింది. దీంతో భార్య ప్రవర్తనపై భర్తకు అపనమ్మకం ఏర్పడింది. రోజంతా కష్టపడితే వచ్చిన డబ్బంతా భర్త, భార్యకు ఇస్తే..ఆమె మరో వ్యక్తికి ఇస్తుందనే అనుమానం వచ్చింది. దీంతో ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. చిన్నగా మొదలైన గొడవలు కాస్త ప్రాణాల మీదకు తెచ్చుకునేంత వరకు వెళ్లాయి. వివరాల్లోకి వెళితే .. పల్నాడు జిల్లా క్రోసూరు మండలం చెంచుకాలనీకి చెందిన చర్ల శ్రీను, మంగమ్మ దంపతులకు ఇరవై ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం ఇందులో ఒక కుమార్తెకు వివాహం కూడా జరిపించారు. దిష్టి బొమ్మలు అమ్ముకుంటూ ఈ భార్యభర్తలు జీవనం సాగిస్తుంటారు. ఊరూరా తిరిగి దిష్టిబొమ్మలు అమ్ముకుంటూ వచ్చిన డబ్బులతో భర్త శ్రీను కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కష్టపడి తెచ్చి ఇచ్చిన డబ్బంతా ఖర్చు అయిపోవడం..గత కొంతకాలంగా భార్య మంగమ్మ ప్రవర్తనలో మార్పును గమనించాడు భర్త శ్రీను. దీంతో భార్యపై అతనికి అపనమ్మకం ఏర్పడింది. కష్టపడిన సొత్తంతా ఖర్చయిపోవడంతో శ్రీను పదే పదే మంగమ్మను ప్రశ్నించడం మొదలుపెట్టాడు. మంగమ్మ వివాహేతర సంబంధం కొనసాగిస్తూ డబ్బులన్నీ అతనికే ఇస్తుందనే భావనకు వచ్చాడు. ఇదే విషయంపై తరచూ వీరి మధ్య గొడవలు జరిగేవి. తాజాగా ఓ రోజు ఉదయం ఇద్దరి మధ్య గొడవ ప్రారంభమైంది. కొద్దిసేపటి తర్వాత ఆవేశం ఆపుకోలేని శ్రీను ఇంట్లో ఉన్న బ్లేడ్ తో మంగమ్మ గొంతు కోసి పరారయ్యాడు. తీవ్ర గాయాలైన మంగమ్మను స్థానికులు సత్తెనపల్లి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో మంగమ్మ చికిత్స పొందుతుంది. కాపురంలో వచ్చిన కలతలతోనే శ్రీను భార్యపై బ్లేడ్ తో దాడి చేశాడని స్థానికులు కూడా చెబుతున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు శ్రీను కోసం గాలింపు చేపట్టారు. ప్రస్తుతం మంగమ్మ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని వైద్యులు చెప్పారు.

## ఆ విషయం బయటికి రాకూడదనే చంద్రబాబుకు పాస్టర్లు గుర్తొచ్చారా..

**•కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు**



**అమరావతి, ఏప్రిల్18(నినాదం న్యూస్):** చంద్రబాబుకు ఇప్పుడు ఎందుకు పాస్టర్లు గుర్తుకొచ్చారని, ఆ హత్యను రూపు మాపే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆరోపించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తున్నట్లు కూటమి సర్కార్ జీవో విడుదల చేసింది. దీనిపై ట్విట్టర్ వేదికగా స్పందించిన పాల్.. సీఎం చంద్రబాబుపై ఫైర్ అయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడ్ ఫ్రైడే గుడ్ న్యూస్ కింద 8 వేల మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు ఇస్తున్నామని ప్రకటించారని తెలిపారు. కానీ ఇప్పుడు ఎందుకు ఇస్తున్నారో చెప్పాలని సీఎంను కోరారు. పాస్టర్ ప్రవీణ్ పగడాలది హత్య అని కోట్ల మంది క్రిస్టియన్లు, హిందువులు, ముస్లింలు మందుకు రావడంతో పాస్టర్ల ద్వారా వారి నోరు మూయించే ప్రయత్నం చేస్తున్నారా అని మండిపడ్డారు. హిందువులను క్రైస్తవులుగా మారుస్తున్నారని చంద్రబాబు అన్న తర్వాతే పవన్ కళ్యాణ్ మొదలు పెట్టాడని, ఇప్పుడు 8 వేల మంది పాస్టర్లకు ఐదు వేలు ఇస్తే.. మరి 80 వేల మంది పాస్టర్ల సంగతి ఏంటని, వేల మంది మౌలానాలు, హిందూ ప్రీస్ట్ ల సంగతేంటని అడిగారు. ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ న్యాయం చేయాలి కదా అని అన్నారు. ఇక దైవజనులారా మన ఆత్మను మనం అమ్ముకుంటామా? అయినా చంద్రబాబు ఆయన సొంత డబ్బు ఏమైనా ఇస్తున్నాడా అని నిలదీశారు. లక్ష రూపాయలు కూడా చేతిలో లేని లక్షల కోట్లకు అధిపతి ఎలా అయ్యాడని ప్రతీ ఒక్కరూ ప్రశ్నించాల్సి అవసరం ఉందన్నారు. మనం ఎవరూ కూడా అమ్ముడుపోవద్దని, కలిసి పోరాడదాం.. మన పార్టీని మనం గెలిపించుకుందాం అని కేఏ పాల్ పిలుపునిచ్చారు.

## మోడల్ పరీక్షలతో విద్యార్థులకు ఆత్మస్థైర్యం పెంపు




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన ఎస్ఆర్ విద్యాసంస్థల నిజామాబాద్ జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ అధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 6 సెంటర్ లు 900 మంది విద్యార్థులు కు నిర్వహించిన మోడల్ ఎప్ సెట్ - నీట్ పరీక్ష పత్రాన్ని కంటేశ్వర్ లోని ఎస్ఆర్ (ఎంఎస్ఆర్) క్యాంపస్ లో శుక్రవారం ఎస్ఆర్ నిజామాబాద్ జోనల్ ఇంచార్జ్ శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఎఫ్ సెట్ పరీక్షలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మోడల్ ఎఫ్ సెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిర్వహించే పరీక్షలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలా అనేది కూడా చాలా ఉపయోగమని వీటన్నిటికైనా ఒక అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఏర్పాటు చేసిన మోడల్ ఎంసెట్ ఎంతో ఉపయోగమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు సుధాకర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం, ఎస్ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ మహిపాల్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ నాయకులు కుషాల్ ,వంశీ ,కార్తీక్ ,శిరీష ,నరేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో భారీ చోరీ

- 13 తులాల బంగారం, 40 తులాల వెండి అపహరణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** నగరంలోని ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. ఈ సంఘటన శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మిస్బావుల్ రెహ్మాన్ అనే వ్యక్తి కుటుంబ సమేతంగా హైదరాబాద్ వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. పడక గదిలో ఉన్న బీరువాను ధ్వంసం చేసి అందులోని 13 తులాల బంగారం, 40 తులాల వెండితోపాటు నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరీ గురువారం రాత్రి జరిగి ఉంటుందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం ఉదయం మిస్బాహుల్ రెహమాన్ కొడుకు ఇంటికి వచ్చేసరికి గేట్ తాళం వేసింది వేసినట్టు ఉండగా ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడినట్టు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆనవాళ్ళు, వేలిముద్రలు సేకరించారు.

# సేవకు రూపం దాల్చి శిష్యుల పాదాలు కడిగే ఘట్టం




**ఆళ్లపల్లి, ఏప్రిల్ 18 నినాదం న్యూస్:** మండల కేంద్రంలోని రోమన్ కతోలిక మిషన్ (ఆర్ సిఎం) పునీత పౌలు, పేతురు దేవాలయంలోని పవిత్ర గురువారం రాత్రి 12 మంది క్రైస్తవ భక్తులకు (శిష్యుల) పాదాలను కడగడం, గురుత్వ స్థాపన (గురువుల పండుగ) కడరా భోజనం (శిష్యులతో చివరి కలయిక) ప్రేమాగ్ని, దివ్యసత్ప్రసాదం స్థాపించడం పలు పవిత్ర సాంఘ్యాలను నిర్వహించడం జరిగిందని, ఆళ్లపల్లి ఆర్సియం చర్చి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ యాకోబు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఆర్సియం చర్చిల్లోని పవిత్ర గురువారం అర్ధరాత్రి పలు సాంగ్యాలను ఆర్సియం క్రైస్తవ భక్తులకు గురువులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సర్వమానవాళి పాపాత్ముల పరిహార్ధమై, కలవరి సిలువలో బలియాగానికి ముందు12 మంది శిష్యులతో చివరి కలయికతో పాదాలను కడిగి, గురువుల గురుత్వాన్ని గుర్తుచేస్తూ, గొర్రెపిల్ల బలి యాగాన్ని, అప్పద్రాక్షరసాల్లో స్వయంగా ఏసుప్రభువు రక్తాన్ని, శరీరాలను సేవించాలని క్రీస్తు భగవానుడు లేఖనాల్లో ప్రవచించిన తరహాలో గురువులు క్రీస్తు ప్రభువు స్థానంలో ఉండి, క్రైస్తవ భక్తులకు, విశ్వాసాలను దృఢపరిచే విధంగా వాక్యోపదేశాలను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ మేరీ శాంతాల్, దామరిస్, మహిత, ఉమ్మడి ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు కరకపల్లి నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, ఉపదేషులు కిరణ్, నాగేశ్వరరావు, అంతోని, రాములు, ఇందు కుమార్, మహిళా నాయకులు సులోచన, రుక్మిణి, అన్నపూర్ణ, లలిత, జయమ్మ, రాజీ, మంగ, సునీత, యువకులు రమేష్, బాబురావు, చిన్నచారి, మోహన్రావు, శివాజీ, బన్నీ, సంజయ్, ఉదయ్ జీవన్, జోజి, నవీన్, జీవన్ పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** నిజామాబాద్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఖానాపూర్ రోడ్ లో ఆర్కె ఇండస్ట్రీస్ లో ఐదవ రోజు అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు అవగాహన కల్పించారు. శుక్రవారం ఇండస్ట్రీలో పనిచేసే కార్మికులకు, యాజమాన్యానికి అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో 50 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్గిమాపక అధికారి నరసింహారావు, సుమన్ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రవీందర్ జన్మదిన వేడుకలు



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ బార్ కౌన్సిల్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది మున్నూరు రవీందర్ జన్మదినోత్సవాన్ని శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కోశాధికారి భాసెట్టి శ్రీను, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా అధికార ప్రతినిధి మనివర్ధన్ సాగర్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు దంతోజు నవీన్ చారి, నల్లబోతుల అరవింద్, రాయన్న సాగర్, విజయ సాగర్, ఆగపోగు చాణక్య, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలి

- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు రెవెన్యూ సదస్సులను తనిఖీచేసిన ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం, ఏప్రిల్ 18( నినాదం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం చెరువు మాధారం, కొత్త కొత్తూరు గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను ఇంచార్జ్ కలెక్టర్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. చెరువు మాధారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 160, కొత్త కొత్తూరు గ్రామానికి సంబంధించి 28 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ప్రకారం మండలంలోని సదాశివపురం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం నుండి రెవెన్యూ సదస్సు నిర్వహించి 46 కు పైగా దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు బోధనలు శాంతి సందేశాలు

- గుడ్ ఫ్రైడే సందర్భంగా శిలువ మోస్తున్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, ఏప్రిల్ 18( నినాదం న్యూస్):** జీసస్ ఏసుక్రీస్తు మానవాళి కోసం చేసిన త్యాగం ఈరోజు గుర్తు చేసుకోవాల్సిన అవసరం చాలా ఉందని , క్రీస్తు జీవితకాలంలో చేసిన ప్రేమ దయ క్షమాభిక్ష లాంటి బోధనలు ప్రపంచంలో సూర్య చంద్రులు ఉన్నంతవరకు శాంతి సందేశాలుగా నిలిచిపోతాయని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా జరిగాయి. క్రైస్తవ మత విశ్వాసపరులు గ్రామంలో సిలువను మోస్తూ క్రీస్తు ప్రార్థనల తో భారీగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ క్రైస్తవులతోపాటు తాను సైతం సిలువను మోసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే మానవాళి చేసిన పాపాలకు తాను సిలువ వేయబడ్డాడని, జీసస్ శత్రువుల పట్ల కరుణ, అనాథల కొరకు దయ ప్రేమ, ప్రజల పట్ల త్యాగం లాంటివి మనమందరం స్ఫూర్తిదాయకంగా, ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. లోకంలో అధర్మం పెరిగినప్పుడు కొన్ని కాలాల్లో కొంతమంది మహా పురుషులు జన్మిస్తారని, 2000 సంవత్సరాల క్రితం జీసస్ అవతరించి ఆనాడు జరిగే రాజుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి, వివిధ ప్రాంతాల్లో తిరిగి కుష్టు మూగ గుడ్డి వారిని తన మహిమలతో, తన బోధనలతో బాగు చేయడం జరిగిందని, దీనిని జీర్ణించుకోలేని నాటి రాజులు తనపై రాజద్రోహ నేరం మోపి సిలువ వేయడం జరిగిందని, శిలువపై రక్త మోడుతున్నప్పటికీ క్షమ దయ తో తనను శిక్షించే వారిని సైతం క్షమించమని యెహోవాను ప్రార్థించారని బైబిల్ చెపుతుందని తెలిపారు. 40 రోజులుపాటు దీక్షతో ఉన్నవారిని, ఈరోజు ఉపవాసం ఉండి ఈ కార్యక్రమం చేయుచున్న వారందరిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, గుండ్ల వెంకన్న మోదుగు ఆనందరావు, ఆదూ రి వీరమ్మ, పలిమల ఆరోగ్యం, మరియు క్రైస్తవ మత విశ్వాస పరులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తాం..

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి (నినాదం న్యూస్ ) :** రేగుల కుంట చెరువులో మురుగు నీరు కలవకుండా 60 లక్షల రూపాయలతో చెరువు చుట్టూ ఇరిగేషన్ శాఖ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న మురుగు నీటి మళ్లింపు యూజీడీ నిర్మాణం పనులు చేపట్టడం జరిగినదని, యూజీడీ పైప్ లైన్ నిర్మాణం పనుల ద్వారా చెరువులో కలుషిత నీరు కలవకుండా ఉంటుందని, స్వచ్ఛమైన వర్షం నీరుతో చెరువు ఎప్పుడు కళకళగా విరాజిల్లుతుందని, చుట్టపక్కల ప్రజలకు, వాకింగ్ వచ్చే ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేశారు. శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీలో రేగుల కుంట చెరువును, డంపింగ్ యార్డ్ ను పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రేగుల కుంట చెరువుకు దశ దిశ మారిందని, ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తీరిందని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగినదని అన్నారు. మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా పని చేసి నేడు చెరువును పునరుద్ధరణ చేసామన్నారు. చెరువు సుందరికరణ పనులు చేపట్టడం ద్వారా రేగుల కుంట చెరువును సుందర శోభితవనంగా తీర్చిదిద్దామని తెలిపారు. అదేవిధంగా డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగినది. అక్కడ జరుగుతున్న చెత్త సేకరణ, నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించడం జరిగినది. భవన నిర్మాణ వ్యర్థాలను సి.ఎన్.డి కి అప్పగించాలని భవన నిర్మాణ వ్యర్థాలను రోడుపై వేసి ప్రజలకు అసౌకర్యానికి, ఇబ్బందికి గురి చేయవద్దని, ఒక వేళ అట్టి వ్యర్థాల తొలగించుటకు టోల్ ఫ్రీ నంబర్ 1800-120-1159 ఒక కాల్ చేస్తే వారు మీ ఇంటికి వచ్చి భవన నిర్మాణ వ్యర్థాలను వెంటనే తీసుకొని పోతారని స్థానికులకు తెలియచేశారు. అట్టి భవన వ్యర్థం నిర్మాణలను రాంకీ సంస్థ వారు సేకరించి జీడిమెట్లలోని వారి డంపింగ్ యార్డుకి తరలిస్తారని తెలియచేసారు. భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్ల పై, ఫూట్ ఫాత్ లపై, నాలలలో, చెరువులలో డంపింగ్ చేయడం నిషేధమని తెలిపారు. కాలనీ వాసులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రోడ్ల కిరువైపుల చెత్త చెదారం లేకుండా తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేంద్రియాణం నయనం ప్రధానం




**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** మానవునికి ఉన్న అవయవాల అన్నింటిలో కల్లా కళ్ళు అతి ప్రధానమైనది.మానవునికి ఏది చూడాలన్న, ఎలాంటి రంగురంగుల ప్రపంచానికి సాటి చెప్పేది కళ్ళు. అవునా అన్ని అవయవాలలో కల్లా గొప్ప అవయవం కండ్లు.

**కండ్ల సంరక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..**

కళ్ళు మన శరీరంలోనే అత్యంత ముఖ్యమైన మరియు సున్నితమైన అవయవాలను ఒకటి. ఇవి ప్రపంచాన్ని చూడడానికి, అందమైన దృశ్యాలను ఆహ్వానించడానికి పూర్తిగా సహాయపడతాయి. కాబట్టి కళ్ళను కాపాడుకోవడం ఆరోగ్యమైన అలవాట్లను అలవర్చుకోవటం వలన మంచి సూపును అంతేగాకుండా ఆరోగ్యాన్ని మెండుగా నిలుపు కోవచ్చు.

**కళ్ళకు ఎలాంటి సంరక్షణ అవసరం..**

కండ్లు ఎప్పటికప్పుడు శుభ్రం గా ఉంచుకోవాలి. కండ్లలో ధూళి, వెలుతురు,హానికరమైన పర్యావరణ అంశాలకు గురవుతూ ఉంటాయి. సరైన రీతిలో చూసుకోకుంటే కంటి అలసట,పొడి భారడం, అంటువ్యాధులు ప్రబలటమే కాకుండా దీర్ఘకాలిక నష్టం వస్తుంది. ప్రస్తుత సమాజంలో డిజిటల్, కంప్యూటర్ పరికరాలు విరివిగా వాడటం వలన,సెల్ఫోన్ అధికంగా ఉపయోగించడం వలన విద్యార్థులు, ఉద్యోగుల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**డాక్టర్ ప్రశాంత్ నాయక్, ఐ స్పెషలిస్ట్, నేత్ర ఆప్టికల్స్,మరిపెడ..**

ఎక్కువసేపు కంప్యూటర్ గాని,ఐఫోన్ గాని చూడాల్సి వచ్చినప్పుడు ప్రతి 20 నిమిషాలకు, 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువులను కనీసం 20 సెకండ్ల పాటు చూడాలి. సూర్యుడు వలన కంటి అలసట తగ్గించడంలో సహాయపడుతుంది. సరైన వ్యక్తులు కలిగిన ప్రదేశంలో కంప్యూటర్ గానీ, సెల్ ఫోన్ కానీ వాడడం జరగాలి. సరైన వెలుతురు కలిగిన ప్రదేశంలో పనిచేయాలి.చదవడానికి పని చేయడానికి గల గది మంచి వాతావరణంలో ఉండాలి. తక్కువ వెలుతురులో చదవటం వలన కళ్ళపై ఒత్తిడి పెరుగుతుంది. సన్ గ్లాసులు ధరించాలి. బయటికి వెళ్ళేటప్పుడు సూర్యకిరణాల నుంచి వచ్చే కిరణాలు వల్ల కళ్ళకు నష్టాన్ని కలిగించవచ్చు..వాటి నుంచి రక్షణ కోసం సన్ గ్లాసెస్ను ఉపయోగించాలి.అంతేగాకుండా సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలి.విటమిన్ ఏ, సి ,ఈ, ఒమేగా త్రీ, ఫ్యాట్ని ఆమ్లాలు కండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.క్యారెట్లు,పాలకూర,చేపలు, నిమ్మకాయలు పండ్లు వంటి తింటే కండ్లు ఆరోగ్యంగా ఉంటాయని డాక్టర్ ప్రశాంత్ నాయక్ వివరించారు.

# మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుచేయాలి

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** మహిళలకు33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, పూలే, అంబేడ్కర్ ఆశయాలు అమలు జరపడం కోసమే ఐద్వా నడుం బిగించిందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం ఐద్వా రాష్ట్ర బస్సు జాత నిజామాబాద్ లోని సిపిఎం కార్యాలయంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐద్వా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ ఈ బస్సు జాత ముఖ్య ఉద్దేశం మహిళలపై హింసను అరికట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, విద్యా, వైద్యం ఉద్యోగం అందించాలని, ఉచిత పథకాలు పెట్టకుండా అర్హులైన వారికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు చేతి నిండా పని కల్పించి మహిళలకు నిరుపేదలకు ఆర్థికంగా మెరుగు పడే విధంగ ప్రభుత్వాలు పని చేయాలన్నారు. లేదంటే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి హక్కుల కోసం ప్రత్యేక పోరాటాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బస్సు జాతాలో రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశలత, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సాయిలీల, జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కమిటీ సభ్యులు రజియా, మాధవి, కళావతి, స్వప్నతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 18 నినాదం న్యూస్:** మండల కేంద్రంలోని ఆళ్లపల్లి, ఆర్సిఎం దేవాలయాల్లోని గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఆర్సిఎం విచారణ గురువు ఫాదర్ కూరపాటి యాకోబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా ఏసు ప్రభు సిలువ వేయబడిన రోజున శుభశుక్రవారం వేడుకలను క్రైస్తవులు పురవీధుల గుండా బహిరంగ సిలువమార్గం, సుల్వారాధన, సిలువపై పలికిన 7 మాటలు క్రైస్తవ భక్తులకు విశ్వాసులకు పలు చర్చిల్లోని బోధించారు. ఏసుప్రభు శుక్రవారం సిలువ వేయబడి శనివారం తెల్లవారుజామున మృత్యుంజయుడై పునరుద్ధాన ఏసుప్రభువు వేడుకలను క్రైస్తవ భక్తులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ మేరీ శాంతల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, సంఘ పెద్దలు కన్నయ్య, చిరంజీవి, చంటి, మమత, సునీత, సంతోషం, కర్కపల్లి నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, నిట్ట ప్రవీణ్, సుధాకర్, దాసు, అబ్బాస్, గాడుదుల ప్రసాద్, బాబు, స్వామిదాస్, శేఖర్, కౌసల్య, బాయమ్మ, మనెమ్మ, చిట్టెమ్మ, సుజాత, విజ్జమ్మ, మౌనిక, సంగీత, పరమ సులోచన, రాజీ, మంగ, అన్నపూర్ణ, లలిత, రుక్మిణి, కుమారి, సునీత, కనకలక్ష్మి, నరసింహారావు, బొమ్మెర నాగేశ్వరరావు, కిరణ్, జీవన్, అంతోని, నవీన్, బన్నీ, జయమ్మ పాల్గొన్నారు.

## బిసిసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దత్తునాయక్ పిలుపు




**మహేశ్వరం, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** తెలంగాణ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి 4వ మహాసభలు ఏప్రిల్ 21 ,22 నా శంషాబాద్ రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సందర్భంగా ఏఐటి యుసి జిల్లా కార్యవర్గ సభ్యు రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి జి. కోటేష్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో లేబర్ అడ్డా దగ్గర మహాసభలకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా aituc రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. దత్తు నాయక్ హాజరై వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో నిర్మాణరంగం చాలా కీలకమైనది ఈ రంగంలో దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పని చేస్తున్నారన్నారు. నిర్మాణా రంగంలో పనిచేయు కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ నాయకత్వన నిర్వహించిన పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యుడిఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. 2014లో కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్పులు చేస్తూ దేశంలో వివిధ కార్మిక సంక్షేమ కొరకు ఏర్పాటు చేసిన బోర్డులను కూడా ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ నెల 21వ తారీఖున ఉదయం 10 గంటలకు ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ గోడపత్రిక ఆవిష్కరణలో శ్రీశైలం, మోహన్, శంకర్, శివ, బన్సీలాల్, దివాకర్, చంద్రయ్య తదితరు కార్మికులు పాల్గొన్నారు.

## పుష్కర పనుల్లో నాణ్యత లోపం

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్





**మహాదేవపూర్ ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మే 15 నుండి జరిగేసరస్వతి నది పుష్కరాల అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపం కోట్ట వచ్చినట్టు కనబడుతుందని మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఒక ప్రకటనలో ఆరోపించాడు. పుష్కరాలు దగ్గర పడుతున్న వేళ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించడంతో కాంట్రాక్టర్లు పనులు నాణ్యత లోపం తో చేపడుతున్నారని ఎండోమెంట్ పనుల్లో నాన్ లోకల్ కాంట్రాక్టర్లకు ఎలాంటి టెండర్లు లేకుండా పనులను అప్పగించారని ఆ కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా పనులు నిర్వహిస్తున్నారని వాటిపై పర్యవేక్షణ కరువైందని అన్నారు. కాళేశ్వరం లో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్ల రూపాయలు కేటాయించిందని కానీ కొంతమంది కాంట్రాక్టర్లు స్వార్థ ప్రయోజనాల కోసమే నాణ్యత లోపంతో శరవేగంగా పనులు నిర్వహిస్తున్నారని వెంటనే అధికారులు స్పందించి అట్టి పనులపై క్వాలిటీ కంట్రోల్ వాళ్లతో చెక్ చేయించి పనులు సమర్థవంతంగా నిర్వహించేలా చేయాలని ఆయన తెలిపారు.

## అసంపూర్తిగా గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులు

- రూ.4 లక్షలు మంజూరైతేనే పనులు పూర్తి
- త్వరగా పూర్తిచేసి ఉపయోగంలోకి తేవాలంటున్న ప్రజలు



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం కర్నమయ్యకుంట తండా గ్రామపంచాయతీ కార్యాలయ భవనం పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఇబ్బందులు తొలగించాలని తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. ఈ కర్ణమయ్యకుంట తాండా గ్రామపంచాయతీ కి లక్ష్మీదేవిపల్లి గ్రామం కూడా ఇందులో ఉంది. అప్పట్లో ప్రభుత్వం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం ఎన్ ఆర్ జి ఎస్ క్రింద రూ.20 లక్షలు కేటాయించింది. అందులో రూ.16 లక్షలు మంజూరైతే ఆ నిధులతో నిర్మాణం పనులు చేశారు. కానీ పనులు పూర్తికాలేదు. ఇంకా ప్రభుత్వం నుండి రూ.4లక్షలు మంజూరు అయితేనే మిగతా మిగిలిపోయిన పనులు పూర్తవుతాయి. పెండింగులో పెయింటింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, విండోస్ ఇతర పనులు మిగిలి ఉన్నాయి. గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులు పూర్తయి ఎనిమిది నెలలు అవుతుంది. మిగతా పెండింగ్ లో ఉన్న పనులు చేసేందుకు నిధులు మంజూరు కాలేదు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయితే అసంపూర్తిగా ఉన్న పనులు రెండు నెలల్లో పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు ప్రభుత్వం కొత్తగా తాండాలను గ్రామపంచాయతీలుగా మార్చింది. సొంత భవనాలు లేకపోతే అద్దె భవనాల్లో కొనసాగితే ప్రభుత్వానికి భారంగా మారుతుందన్న ఉద్దేశంతో నూతనంగా గ్రామపంచాయతీ భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంతోపాటు ప్రజలకు సౌకర్యంగా ఉండాలంటే మిగిలిపోయిన పనులకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## భక్తులకు కొంగుబంగారంగా నాగేంద్ర స్వామి

- ఆలయ అభివృద్ధికి భక్తులు దాతలు సహకరించాలి
- దేవాలయ చైర్మన్ ఉద్యమకారుడు గుగులోత్ అమ్మ నాయక్



డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 18(నినాదం న్యూస్): భక్తులు కోరిన కోర్కెలు తీర్చే నాగేంద్ర స్వామిగా ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయని దేవాలయ చైర్మన్ ఉద్యమకారుడు గుగులోత్ అమ్మ నాయక్ అన్నారు... ఆలయ చైర్మన్ తో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను దేవాలయ పూజారి బైరోజు బిక్షమాచారి అందజేశారు..మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఆనేపురం గ్రామ శివారు గుట్ట కింద వెలిసిన నాగేంద్ర స్వామి 24 వ వార్షికోత్సవ మహోత్సవము ఎంతో ఘనంగా నిర్వహించారు..చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నాగేంద్ర స్వామిని దర్శించుకున్నారు... భక్తులకు కొంగుబంగారంగా నాగేంద్ర స్వామి వరాలు ఇస్తారనే నమ్మకం ఇక్కడి భక్తుల్లో అధికంగా ఉందన్నారు...నాగేంద్ర స్వామి ఆలయం పక్కనే కాళికామాత ఆలయాన్ని దర్శించుకుని భక్తులు తమ మొక్కులను చెల్లించుకుంటున్నారని దేవాలయ చైర్మన్ గుగులోత్ అమ్మ నాయక్ అన్నారు.ఆలయ అభివృద్ధి కోసం భక్తులు, దాతలు ముందుకు రావాలని కోరారు... ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరగడంతో కనీస సౌకర్యాలు అయిన తాగునీరు,ప్రహరీ గోడ,గేట్లు లేకపోవడం భక్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు..ఆలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని కోరారు..ఈ కార్యక్రమంలో యాకయ్య,నితీష్ కుమార్,వెంకన్న,నరేందర్ కుమార్ ఇంకా భక్తులు పాల్గొన్నారు...

## రైతు పక్షపాతి కేసీఆర్

### -బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు




మహాదేవపూర్ ఏప్రిల్ 18, (నినాదం న్యూస్): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి అని మహాదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో ఈనెల 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభకు మండలంలోని రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండలంలోని ఆయా గ్రామాలలో పర్యటిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతుబంధు ప్రతి సంవత్సరంఎకరాకు 10,000 రూపాయల ఆర్థిక సహాయం రైతుకు సకాలంలో అందేదని, అలాగే రైతులకు రుణమాఫీ సైతం జరిగిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ రైతుల కోసం ఎన్నో పథకాలు ప్రారంభించాడని రైతు ప్రయోజనమే ధ్యేయంగా గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా పేరుగాంచారని ఆయన వివరించారు. సెల్లో వరంగల్ సభలో అధిక సంఖ్యలో పాల్గొని రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- పాల్గొన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద



నర్సంపేట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్): ప్రతీ ధాన్యం గింజను ప్రభు త్వమే కొనుగోలు చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గోట్లకొండ గ్రామంలో మహిళా సంఘాలచే నిర్వహించే గాయ త్రి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణా ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి ప్యాడి క్లీనర్ లను పూర్తిస్థాయిలో ఉపయోగించి ధాన్యంలో తాలు లేకుండా, 17శాతం తేమ తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

- జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి



ఎల్కతుర్తి, ఏప్రిల్ 18(నినాదం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, రైతుబంధు 15వేలు ఇస్తామని మోసం చేశారని, 2లక్షల రుణమాఫీ చేయలేదు, దొడ్డు వడ్లకు బోనస్ ను బోగస్ చేశారని జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను 10సంవత్సరాల కాలంలో కేసీఆర్ అద్భుతంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేస్తే,అమలుకాని హామీలతో గద్దె నెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్ 18 నెలల్లో తెలంగాణ ప్రభుత్వనికి దార్లు వేస్తుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి పేర్కొన్నారు. పండిన పంటను కొనే తెలివి లేదని, కొనుగోలు కేంద్రాలు ఓపెన్ చేయకపోవడం బాధకరమన్నారు. కట్టిన రిజర్వాయర్లలో మోటర్లు నడిపే తెలివిలేక, అవగాహన రాహిత్యంతో తెలివితక్కువ తనంతో రేవంత్రెడ్డి వ్యవసాయాన్ని కుంటు పడేశారని ఆరోపించారు. ఇప్పుడు 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని చెప్తున్నారని అది మీరు చేసింది కాదని గుర్తుంచుకోవాలని సూచించారు. 2014లో 24లక్షల మెట్రిక్ టన్నులు పండితే, 2023 మీము దిగిపోయే వరకే దాన్ని 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి ఎఫ్సీఐకి అందించామని, మరో కోటి 80 లక్షల మెట్రిక్ టన్నులు తినడానికి, ఇతర అవసరాలకు అందించిన ఘనత కేసీఆర్ అన్నారు. అంత తెలివే వీరికి ఉంటే 2004 నుంచి 14 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని, అప్పుడు నీళ్లు ఇచ్చి ఎందుకు పంటలు పండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ 46 వేల చెరువులకు మరమ్మతులు చేసి, రిజర్వాయర్లు కడితే సాధ్యమైందన్నారు. అంతేకాకుండా 72 వేల కోట్లను రైతుబంధు కింద అందించామని, లక్షా 50వేల మందికి రైతుబీమా అందించి రైతులను ఆదుకున్న ఘనత కేసీఆర్ దని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో తులం బంగారం, ఎకరాలకు 15వేలు, మహిళలకు 2500లు, 4 వేల పింఛన్ ఎక్కడపోయాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి సంవత్సరంలోనే 2లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పారని ఒక్క కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి, విద్యార్థినీలకు స్కూటీలు ఏవని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో భూములు కొల్లగొట్టే ప్లాన్ చేశారని, ధరణి పేరు మార్చి భూభారతి అంటూ ఏదో కాలయాపనచేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణను సాధించి విజయతీరాలను ముద్దాడిన పార్టీ బీఆర్ఎస్ అని, మళ్ళీ ఇప్పుడు కేసీఆరేనే రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ మాట విని మళ్ళీ స్ఫూర్తి పొందాలని ప్రజలంతా ఈ సభ కోసం ఎదురు చూస్తున్నారని, సభకు వాహనాలు సమకూర్చితే తామే స్వచ్ఛందంగా వస్తామని ప్రజలు చెప్తున్నారని చెప్పారు. ఎల్కతుర్తి సభ భారతదేశ చరిత్రలో నిలిచిపోతుందని వెల్లడించారు. సభకు వచ్చే ప్రజలు ముందుగానే 4 గంటల వరకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మాజీ జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్, వరంగల్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం దుగ్యని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## తనపై అసత్య ఆరోపణలు సరికాదు





- పిల్లలు సృజనాత్మకత పెరగడం కోసమే గానుగ చెట్టు పూలతో ఆటలు
- అంగన్వాడి టీచర్ బెస్త సంపూర్ణ

డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 18(నినాదం న్యూస్): పిల్లల్లో సృజనాత్మకత పెరగడం కోసమే గనుగు చెట్టు పూలతో ఆటలు ఆడించానని అంగన్వాడీ టీచర్ బేస్త సంపూర్ణ అన్నారు... మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పత్తి కుంట తండా అంగన్వాడి సెంటర్ లో తల్లితండ్రుల సమక్షంలో అంగన్వాడీ టీచర్ బేస్త సంపూర్ణ మాట్లాడారు... గత 25 సంవత్సరాల నుండి అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నానని,గురువారం రోజున అంగన్వాడి సెంటర్ ఆవరణంలో ఉన్న గనుగు చెట్టు పూలతో తల్లితండ్రుల సమక్షంలో పిల్లలకు పూల వాసన తెలియపరచడానికి, వారిలో సృజనాత్మకత పెంచడం కోసం ఆటలు ఆడించడం జరిగిందని,పూలతో ఆడించిన దాన్ని మట్టితో ఆడించినట్లు వక్రీకరించి నాపై తప్పుడు స్టేట్మెంట్ ను ఇవ్వడం సరైనది కాదన్నారు...అంగన్వాడి సెంటర్ లో ఫస్ట్ క్లాస్ చదివే విద్యార్థులతో సమానంగా విద్యను అందజేస్తున్నానని,ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉత్తమ 5 అవార్డులను పొందానని కొంతమంది నా ఎదుగుదలను ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు... చెయ్యని తప్పుని ప్రచారం చేయడం బాధగా అనిపించిందన్నారు...నా సొంత పిల్లల కంటే ఎక్కువగా అంగన్వాడి సెంటర్లో ఉన్న పిల్లలను చూసుకుంటున్నానని,పిల్లల తల్లితండ్రులు వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చేంత వరకు జాగ్రత్తగా చూసుకుని అందరిని వారి ఇంటికాడ తల్లిదండ్రులకు అప్పగిస్తానని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడారు... అంగన్వాడీ టీచర్ బెస్త సంపూర్ణ మా పిల్లలను ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారని,సొంత పిల్లలుగా భావించి ఆటపాటలతోపాటుగా విద్యను కూడా అంది స్తున్నారాని అన్నారు.అంగన్వాడి సెంటర్ ఆవరణంలో ఉన్న గానుగ చెట్టు పూలతో తల్లిదండ్రుల సమక్షంలోనే పిల్లలను ఆడించడం జరిగిందని,ఎవరో కావాలనే వక్రీకరించి మట్టితో ఆడించడం అని చెప్పడం సరికాదన్నారు... వికలాంగురాలు అయినా మా బిడ్డను ఆటపాటలతో సంపూర్ణంగా తీర్చిదిద్దిందన్నారు.అంగన్వాడి పిల్లల తల్లితండ్రులు జాటోత్ రేణుక,మౌనిక, శారదా,బాసు,శంకర్,అర్చ,దుర్గ, ఉమా ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## బీఆర్ఎస్ సభ విజయవంతం చేయాలి



నర్సంపేట, ఏప్రిల్ 18(నినాదం న్యూస్): ఈ నెల 27 న ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ తెలిపారు.సభ విజవంతంచేయుటకై నర్సంపేట మున్సిపాలిటీ 6 , 7 వార్డులలో సన్నాహక సమావేశాన్నిశుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వెంకట్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ , మరియు సెంట్రల్ ఏసి ఆడిటోరియం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సెంట్రల్ లైటింగ్, అంతర్గత రోడ్లు నిర్మించడం జరిగింది అని తెలియజేశారు.ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 6, 7 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి బిఆర్ఎస్ పార్టీ కుటుంబాన్ని 25 ఏళ్ల సభకు రావాలని ఆహ్వానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, మాజీ కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు ,వాసం సాంబయ్య, రామాసాయం సుధాకర్ రెడ్డి, పట్టణ మహిళా నాయకురాలు చింతం విజయరాణి,వార్డు అధ్యక్షులు దొంగల సురేష్, దుగ్గి రాజు, 7 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసరూ రవి, సట్ల బిక్షపతి, గద్దల ఎల్లయ్య, ఎల్లబోయిన కట్టయ్య, చీర శ్రీను, చీర చిన్న కొమురయ్య, మోట విక్రమ్, చీర కుమార్, పాపని రవి, మొగిలి హరిశంకర్, దేవులపెల్లి శ్రీను, పెండెం సాంబయ్య. 6 వార్డు ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, నాయకులు గాండ్లోజు భాస్కర్, మునిగాల సాయికృష్ణ రెడ్డి, కాసర్ల రవీందర్ రెడ్డి, రాయరాకుల వీరన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఆపద రానివ్వం

- ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



నర్సంపేట, ఏప్రిల్ 18(నినాదం న్యూస్): ప్రజా ప్రభుత్వంలోరైతులకు ఎలాంటి ఆపద రాదనీ ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి అన్నారు. నెక్కొండ మండలం, గోట్ల కొండ గ్రామంలో గాయత్రి వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ రైతులకు ఏకాకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.వాతావరణ సూచన మేరకు ధాన్యం రాశుల వద్ద టార్పిలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని రైతులకు సూచించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేసి లోడింగ్ రవాణా త్వరి తగతిన పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. గన్ని సంచుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవికాలం కాబట్టి వీలైనంతగా నీడలో ఉండాలని రైతులకు సూచించారు.ప్రజల సంక్షేమం,రైతు అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయమ న్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్లు, అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రవర్ణ అహంకారి జయరాంరెడ్డి



మంగపేట, ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్ ) : కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అగ్రవర్ణ అహంకారంతోనే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, శాసన సభ మాజీ సభ్యులు పొదెం వీరయ్యపై ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆదివాసీ సేన మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో పోలెబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ మాజీ ఎంఎల్ఏ పొదెం వీరయ్యపై విమర్శలు చేసే వారు పొదెం వీరయ్య వ్యక్తిత్వం గురించి తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. ములుగు నియోజకవర్గం నుండి శాసన సభ్యురాలిగా పోటీ చేసిన సీతక్కను ఓడగొట్టేందుకు శత విధాలా ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ నాయకులతో పొదెం వీరయ్య కలిసి తిరుగుతున్నారని పసలేని ఆరోపణలు చేస్తున్న మైల జయరాం రెడ్డి తాను చేస్తుంది ఏంటో తెలుసుకోవాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీతక్కను ఓడించేందుకు కంకణం కట్టుకుని ముమ్మర ప్రచారం చేసిన సిద్దంశెట్టి వైకుంఠం, పచ్చా శేషగిరిరావు తదితరులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుని వెంట బెట్టుకుని తిరగడమే కాకుండా సీతక్క గెలుపు కోసం పని చేసిన వారిని కాదని సిద్దంశెట్టి వైకుంఠం, పచ్చా శేషగిరిరావు తదితరులను స్టేజిపై కూర్చోబెట్టే జయరాంరెడ్డి వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి అని అన్నారు. ఆదివాసి రైతు ఆత్మహత్య చేసుకుంటే పరామర్శకు వస్తే శవ రాజకీయాలు చేయడం తగదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రామచందర్ బాబు ఇంటికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన లక్ష్మణ్ బాబు రావడం పొదెం వీరయ్యను విమర్శ చేస్తున్నజయరాం రెడ్డికి కనిపించలేదా అని ప్రశ్నించారు. అగ్రవర్ణానికి చెందిన సిద్దంశెట్టి వైకుంఠం, పచ్చా శేషగిరిరావు, లక్ష్మణ్ బాబుల విషయంలో ఓ తీరు ఆదివాసీ నాయకుల విషయంలో మరో తీరు ఉండడం జయరాంరెడ్డికి తగదన్నారు. జయరాంరెడ్డి అగ్రవర్ణ నాయకులకు కొమ్ము కాస్తూ ఆదివాసీ నాయకులను అణిచివేసేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు .కాంగ్రెస్‌లో ఉన్న ఆదివాసీ నాయకులు కూడా ఈ విషయంపై అగ్రవర్ణానికి చెందిన జయరాంరెడ్డిని నిలదీయాలని లేని ఎడల కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆదివాసీ నాయకులను కూడా ఆదివాసీ ద్రోహులుగా చూడాల్సి వస్తుందన్నారు.

## మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదం


- ప్రమాదంలో భర్త భార్యకు, పిల్లలకు తీవ్ర గాయాలు
- సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు




కోదాడ (నినాదం న్యూస్): అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామ సమీపంలో ఇటుక బట్టీల మూలమలుపు వద్ద శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కోదాడ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన కాసర్ల శ్యాంసుందర్ పాస్టర్ గా సేవలను అందిస్తున్నాడు. శుక్రవారం గుడ్ ఫ్రైడే కావడంతో అనంతగిరి మండలంలోని త్రిపురవరం గ్రామంలో గల చర్చికి వెళ్లేందుకు తన భార్య రజిత పిల్లలు శ్రేష్ట అభిషేక్ ఆరిక్. తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళు తున్నారు. ఈ క్రమంలో ఇటుక బట్టి వద్ద గల మూలమలుపు వద్ద అనంతగిరి మండల కేంద్రం నుండి కోదాడకు వస్తున్న లారీ టక్కరి ఇవ్వడంతో శ్యాంసుందర్ బైక్ అదుపుతప్పి క్రింద పడిపోయింది. దీంతో శ్యాంసుందర్ కు, రజిత, ఆరిక్ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వాహనదారులు అంబులెన్స్ కు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులకు సూచన మేరకు మెరుగైన చికిత్స కొరకు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు సమాచారం.

**ప్రమాదకరంగా మారుతున్న అనంతగిరి -కోదాడ రహదారి**

అనేక మూలమలుపులు కలిగి ఉండడం, టర్నింగ్ పాయింట్లు వద్ద సూచిక బోర్డు లేకపోవడంతో నిత్యం ఈ రహదారిపై ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి....అనంతగిరి మండల కేంద్రం నుండి కోదాడకు వెళ్లే క్రమంలో ఖానాపురం గ్రామ శివారులో గల ఇటుక బట్టీల వద్ద మూలమలుపు అనేక ప్రమాదాలకు కారణమవుతుంది. శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు కాగా ఇటీవల ఓ కారు ప్రమాదం కూడా చోటుచేసుకుంది. కొన్ని నెలల క్రితం ఓ కానిస్టేబుల్ కు సైతం ఈ స్పాట్ వద్ద ప్రమాదానికి గురయ్యారు. ఇదే రహదారి గుండా కొంచెం ముందుకు ప్రయాణిస్తే ఇదే గ్రామంలోని కొత్తూరు వద్ద మూలమలపు అత్యంత ప్రమాద కరంగా మారింది. ఈ మూలమలుపు వద్ద చాలా ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.. అమీనాబాద్ గ్రామానికి చెందిన ఒక చిరు వ్యాపారి ఈ మూలమలుపు వద్ద ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. అంతేకా కుండా గత రెండు రోజులు క్రితం కూడా ఏదో పని మొత్తం కోదాడకు వెళుతున్న క్రమంలో ఇద్దరు దంపతులు మూలమలుపు టర్నింగ్ అంచనా వేయకపోవడంతో అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారు. టర్నింగ్ ను అంచనా వేయక అనేక కార్లు ద్విచక్ర వాహనాలు పంట పొలాలలోకి దూసుకెళ్లిన సంఘటనలు కోకోల్లలు.



## ప్రధాని మోదీ నేతృత్వంలోనే దేశాభివృద్ధి సాధ్యం




చింతపల్లి, ఏప్రిల్ 18( నినాదం న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోనే దేశం అభివృద్ధి దిశలో పయనిస్తుందని బిజెపి జిల్లా నాయకులు, మండలంలోని పి.కే.మల్లెపల్లి కి చెందిన గోపిడి అనిల్ రెడ్డి అన్నారు. మండలంలోని వీటి నగర్ (మాల్) లో హైదరాబాద్ సాగర్ హైవే పై తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపా ప్రభుత్వ ఏర్పాటు తద్యమన్నారు. అటు దేశంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ, భాజపా ఆధ్వర్యంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. రెండు పార్టీల పాలనలో విసిగి పోయిన ప్రజలు ఈసారి ఎన్నికల్లో భాజపా ప్రభుత్వ ఏర్పాటుకు సంసిద్ధులవుతు న్నారని ఆయన అన్నారు. వేసవికాలంలో పేద ప్రజల దాహార్తిని తీర్చడానికి తాను ప్రతి వేసవిలోనూ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజేష్ సాగర్, లక్ష్మణ్ సాగర్, ,గొట్టేటి పర్వతాలు, పల్లపు శీను , క్రాంతి రెడ్డి, వినీత్ ,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన పన్నాల దేవేందర్ రెడ్డి



**నాచారం, ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీ రోడ్ నెంబరు 3 లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజి పనులను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులు డ్రైనేజి పైపు లైను మరో 40 మీటర్ల మేర పొండిగుంపు అవసరమని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే 40 మీటర్ల డ్రైనేజి లైను పొడిగింపు కొరకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు కోతి యాదగిరి గౌడ్, నర్సింగరావు, నాగేశ్వర్ రావు, చిన్న, శీలం ప్రవీణ్ పాల్గొన్నారు.

## నవమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ముగింపు



**అల్వాల్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలోని కానాజీ కూడా డైరీ ఫామ్ రోడ్డులో వెలిసినమరకత శ్రీ లక్ష్మీ గణపతి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటితో సాయి. స్వామివారికి సుప్రభాత సేవ విశేష అభిషేకం జప తర్పణ హోమాలు భక్తులచే మహాలింగార్చన కొనసాగించారు. సాయంత్రం శాంతి కళ్యాణం తో పరిపూర్ణం అవుతుందని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న భక్తులకు మరకత గణపతి లాకెట్ ఉచితంగా పంపిణీ చేశారు మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి దర్శనం సకల పాప వినాశనం మహా మంగళప్రదం అన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన రవీందర్‌నాయక్



**మహేశ్వరం, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయం పరిధిలోని ప్రధాన రహదారి సింగిరెడ్డి శివారెడ్డి ఫంక్షన్ హాల్ లో హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం చెందిన ధారావత్ సరోజ రామ్ కోటి నాయక్ కుమారుడు రోహిత్ నాయక్ శుభతో వివాహవేడుకలు రంగ రంగ వైభవంగా వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి మాజీ ఎంపీ ధారావత్ రవీందర్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, బి. డేవిడ్, నాయకులు దేశయా నాయక్, బి శంకర్ నాయక్, వైకుంఠం రాజశేఖర్, శంకర్ నాయక్, సబ్ రిజిస్టర్ పురియా నాయక్, శివాజీ, శ్రీరామ్ నాయక్, సూర్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మాడుగుల జంగయ్య, కృష్ణమూర్తి, డాక్టర్ శంకర్ నాయక్, రామ్ లాల్ నాయక్, బోనా నాయక్, శక్రు నాయక్, నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుటుంబసభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ నాయకులు, తదితరులు పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పత్రాలు లేని 77 వాహనాలు స్వాధీనం




**మహేశ్వరం, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** మైలారేవుపల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్, పహాడీషరీఫ్ ఠాణాల పరిధిలోని శివారుప్రాంతాల్లో రౌడీషీటర్లు మకాం వేస్తున్నారని మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి తెలిపారు. పహాడీషరీఫ్ పరిధిలోని ఉమర్కాలనీ పరిసరాల్లో తనిఖీలు ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, పహాడీషరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్తో పాటు 200 మంది పోలీసులు.. ఇంటింటికీ వెళ్లి పరిశీలించారు. అయిదుగురు పాతబస్తీ రౌడీషీ టర్లు, మరో 30మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. పత్రాలు లేని 70 ద్విచక్రవాహ నాలు, 7 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. రెండు గొలుసు దుకాణాలపై దాడులు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు కార్పొరేటర్ ఆశీర్వాదం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం రావి నారాయణరెడ్డి నగర్ వాస్తవ్యులు బిజెపి నాయకులు జిల్లా మోర్చా ఓబీసీ ఉపాధ్యక్షులు లక్కోజి మురళీకృష్ణ కుమార్తె చిత్రాడ శ్రావణి చిత్రాడ రాజేష్ మొదటి పెళ్లి రోజు వేడుకల సందర్భంగా బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో పలు వివాహ శుభకార్యాలలో కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, మురళీకృష్ణ, చిన్న మురళి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 27న వరంగల్ సభకు తరలిరావాలి



**అల్వాల్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** ఈనెల 27న జరిగే వరంగల్ సభకు వెంకటాపురం డివిజన్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలను తరలించాలని డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 27న చలో వరంగల్ కు బయలుదేరి సభను జయప్రదం చేసే విధంగా ప్రతి కార్యకర్త మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అనిల్ కిషోర్, సయ్యద్ మోసిన్, జామా మహేందర్, ఎత్తున ఉద్యమ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి





• ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.

## అర్హత ఆధారంగా సీఎం రిలీఫ్‌ఫండ్ నిధులు

• పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో సహాయపడుతుందని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి మండలం పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్, భారతి నగర్ (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా 193 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 1,93,22,388 ఆర్థిక సహాయాన్ని పిఏసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాసరావులతో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 193 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్య సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి పథకం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** నిరుపేదల పాలిట ఆరోగ్య సంజీవిని ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అని బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కార్పొరేటర్ తెలిపారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం ప్రాంతానికి చెందిన ఆకుల ధనుష్ గౌడ్ (20) తండ్రి ఏ.జుగల్ కిషన్, జగద్గిరి గుట్ట ప్రాంతానికి చెందిన ఫర్హానా బేగం (55) భర్త మహమ్మద్ ఫైజుద్దీన్ ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తెలుసుకొని వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకము ద్వారా ఒక్కొక్కరికి 1.50 లక్షల రూపాయల చొప్పున ఇద్దరికీ మూడు లక్షల విలువ గల ఎల్ఓసీ చెక్కులను మంజూరు చేయించారు. శుక్రవారం చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గాజుల రామారం, జగద్గిరిగుట్ట డివిజన్ల చెందిన ప్రజాప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్వోసీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు మంచి వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క నిరుపేద అనారోగ్యంతో బాధపడుతున్నా నేనున్నానంటూ వారికి మానసిక ధైర్యాన్ని ఇచ్చి సహాయం చేసే నాయకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ్ రాంరెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అజం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామావత్ అఖిల శ్రీకాంత్ నిశ్చితార్థం



**మహేశ్వరం, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామపంచాయతీ కు చెందిన రాష్ట్ర గిరిజన సీనియర్ నాయకులు విస్లావత్ లక్ష్మీ రవీందర్ నాయక్ కుమార్తె అఖిల తో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట తాలూకా అమ్రాబాద్ మండలం బికే ఉప్పునుంతల గ్రామానికి చెందిన రామావత్ చంపల్లి సూర్య నాయక్ కుమారుడు శ్రీకాంత్ నాయక్ అఖిల నిశ్చితార్థం అత్యంత వైభవంగా నిర్వహించారు. నిశ్చితార్థం వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్రం గిరిజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు లీలభాయి దేవిలాల్ నాయక్, గిరిజన నాయకులు మాజీ సర్పంచులు సునీత నరేందర్ నాయక్, ఉపాధ్యాయులు జ్యోతి సుదర్శన్ నాయక్, ఆంగోత్ చిలికి నరేష్ నాయక్, రామావత్ నరేష్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ పద్మా సింగ్ గ్రామ పెద్దలు నాయకులు స్థానిక నాయకులతో ఈ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని వారి బంధువుల, మిత్రుల, కుటుంబసభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అభిమానులు బంధువు మిత్రులు, కుటుంబసభ్యులు పెద్దలు చిన్నలు పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కదలిరావాలి





• 27న ఊరూరా బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలి
• సిల్వర్ జూబ్లీ వేడుల పోస్టర్ విడుదల
• సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**కొడంగల్, ఏప్రిల్,18 (నినాదం న్యూస్):** ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు బిఆర్ ఎస్ పార్టీ గులాబీ దండు కదంతొక్కి కదలాలనీ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బిఆర్ ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కోడంగల్ లో నిర్వహించిన బీఆర్ఎస్ సన్నాహాక సమావేశంలో సిల్వర్ జూబ్లీ (రజతోత్సవ) పోస్టర్ ను ఆవిష్కరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ 2001 సంవత్సరంలో కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు గులాబీ దండు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తికి పెద్ద ఎత్తున తరలివెళ్లామన్నారు. పట్టిన జెండాను విడవకుండా ప్రజలను ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించిన కేసీఆర్ స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు, భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూసే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణను దేశానికి మోడల్ గా నిలబెట్టారన్నారు, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం తో పాటు ఇతర రాష్ట్రాలు అమలు చేశాయన్నారు, మొట్టమొదటిసారిగా రైతులకే పెట్టుబడి సాయం అందించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు, గతంలో ప్రభుత్వాలకు శిస్తులు కట్టేదని బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత శీస్తులు లేకుండా రైతులకే సహాయం అందించారన్నారు, బీఆర్ఎస్ పార్టీ మాత్రం ప్రజలతోనే కలిసి ముందుకు వెళ్తుందని చెప్పారు, తెలంగాణ కోసం అనునిత్యం పరితపించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అందుకే ప్రజలు తమ ఇంటి పార్టీగా అక్కున చేర్చుకుంటానరని అన్నారు,27 న ఉదయం ప్రతిగ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేసి బయలుదేరాలని సూచించారు. నియోజవర్గం నుంచి 15 బస్సులు,150 తుఫాను లు కేటాయించామని, ఇవి కాకుండా మరికొందరు నాయకులు స్వంత వాహనాలలో బయలు దేరనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి,బోంరాస్ పేట్ మండల అధ్యక్షులు కోట్ల యాదగిరి. మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మధుసూధన్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు, మాజీ సర్పంచ్ రమేష్ బాబు,ఎర్రన్ పల్లి శ్రీనివాస్, రవీంద్ర చారి, మల్లేష్,నర్మదకిష్టప్ప, కవిత, నరేష్, బండశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టండి

**కాప్రా, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన ధార్మిక సలహాదారు ఆర్ గోవింద్ హరి కు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ కోరారు. ఎండోమెంట్స్ కమీషనర్ కార్యాలయంలో శుక్రవారం కలిసి ఆయనను అభినందించారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న దేవాలయాల స్థితిగతులు, ఆచార వ్యవహారాలు, కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత ప్రసాద పథకం అమలు తీరుతనులను వారితో చర్చించారు . సరియైన వ్యక్తికి సరైన సమయంలో ప్రభుత్వంలో ధార్మిక స్థానం కలగటం ఆనందించదగ్గ విషయమని ప్రభాకర్ అన్నారు.



## వరంగల్ సభకు తరలిరావాలి

• కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఏప్రిల్ 18( నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయకులకు కార్యకర్తలకు పార్టీ తగిన గుర్తింపిస్తుందని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కనకా రెడ్డి నివాసంలో నిర్వహించిన డివిజన్ సర్వసభ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.25 సంవత్సరాల భారతీయ రాష్ట్ర సమితి రజతోత్సవ సభ వరంగల్ లో నిర్వహిస్తున్న సందర్భంగా ప్రతి గులాబీ సైనికుడు దండుగా బయలుదేరి సభను విజయవంతం చేయాలని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27న చలో వరంగల్ కు బయలుదేరి సభను జయప్రదం చేసే కార్యక్రమం ప్రతి కార్యకర్త మీద ఉన్నదని బయలుదేరే వసతి కల్పించుట భోజన సదుపాయాల మొదలగు అంశాలపై సమీక్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, లడ్డు, రాపర్తి చంద్రశేఖర్, లింగారెడ్డి, యాదగిరి గౌడ్, శరన్ గిరి, పెద్ద ఎత్తున ఉద్యమ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తికి.. చలివేంద్రాలు దోహదం

• శ్రీ గురు విశ్వ స్ఫూర్తి చలివేంద్రాన్ని జేఎన్టీయూ వద్ద ప్రారంభించిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** వేసవికాలంలో రహదారులపై చలివేంద్రాలు ఏర్పాటు చేయడం వలన వాహనదారులు బాటసారిలకు ఎంతో దోహదపడతాయని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రజిత రవికాంత్ తెలిపారు. శ్రీ గురువిశ్వస్ఫూర్తి వారి దివ్య ఆశీస్సులతో ధ్యాన మనోప్రస్థానం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. శుక్రవారం నిజాంపేట్ 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రజిత రవికాంత్ ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక విశ్వ గురువు సైంటిఫిక్ సెయింట్ శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి మానవసేవయే మాధవసేవ అనే సిద్ధాంతంతో వాలంటీర్స్ చేస్తున్న ఈ సేవని రజిత రవికాంత్ అభినందించారు. శ్రీ గురువు ఆశీస్సులు అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. ఈ మండువేసవిలో పాదాచారులు ఆర్టీసీ ఉద్యోగులు ప్రయాణికులు అందరికీ ఈ చలివేంద్రం ఎంతోమందికి దాహార్తిని తీరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి చుట్టుపక్కల ఉన్న ధ్యానమనోప్రస్థానం వాలంటీర్స్ అందరూ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా "దళిత రత్న" అవార్డుల ప్రధానం





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** దళితుల అభ్యున్నతి కోసం చేసిన కృషికి తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ప్రధానం చేసే "దళిత రత్న" అవార్డులకు ఎంపికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు సామాజిక కార్యకర్తలకు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అవార్డులను ప్రధానం చేశారు.ఈ ప్రధానోత్సవ కార్యక్రమంలో సబ్ డివిజన్ అట్రాసిటీ (పిఓఏ) మానిటరింగ్ కమిటీ సభ్యులు మేకల నాగేష్, దళిత రత్న అవార్డులకు గ్రహీతలు డప్పు రామస్వామి, జోగు వెంకట్, బండ మహేందర్, అమృతయ్య, యు.అబ్రహం, కె.నాగులు, ఉప్పలయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

• రక్షణ చర్యలను పరిశీలించిన కమిషనర్ సుధీర్‌బాబు




**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్18(నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు శుక్రవారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

## దళిత నేత బత్తుల పాండుకు దక్కిన అరుదైన గౌరవం

- దళితరత్న అవార్డు గ్రహీతను సన్మానించిన దళిత సంఘ నేతలు



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలానికి చెందిన దళిత నేత బత్తుల పాండుకు అరుదైన గౌరవం దక్కింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ని పురస్కరించుకొని పలు సామాజిక ఉద్యమాలలో దళిత బహుజన ఉద్యమంలో పాల్గొని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమాలు నడిపించి నందుకు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లినందుకు దళిత నేత బత్తుల పాండు కు దళిత రత్న అవార్డు ప్రభుత్వ అధికారుల చే అందించి వారిని సత్కరించారు. హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన ఒక కార్యక్రమంలో బత్తుల పాండును ఈ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు అందుకున్న పాండు ను తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జమ్మికుంట మండల నాయకులు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతి కొరకు నేను చేసిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు అందించడం నాకు సంతోషంగా ఉందని ఈ అవార్డుతో నాపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దొబ్బేట రవీందర్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వైఎస్ఆర్ సాంబయ్య ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ జిల్లా ఉపాధ్యక్షులు ఓడేటి వేణు నియోజకవర్గ ఇన్చార్జి రాచపల్లి సాగర్ జిల్లా ఉపాధ్యక్షులు కులాల నరేష్ సీనియర్ నాయకులు పాతకాల సంపత్ పంబాల కులవృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పౌర సమాజం వెలుగులు

### - కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి




**కరీంనగర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** పౌర సమాజ సుఖసంతోషాల వెలుగులు చిమ్మడానికి ఏకైక సాధనంగా విద్య మాత్రమే నిలుస్తుందని ప్రముఖ కాలమిస్ట్, రిటైర్డ్ ప్రిన్సిపాల్, లీడ్ ఇండియా అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ప్రాంగణంలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ పక్షాన దాదాపు రూ: 40,000/-ల విలువ కలిగిన 131 పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి సరిత సమక్షంలో అందించి మాట్లాడుతూ, వివిధ పోటీ పరీక్షలు రాస్తున్న యువతకు ఇలాంటి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని, యువత ఇష్టంగా కష్టపడుతూ లక్ష్యాలను సుసాధ్యం చేసుకోవాలని సూచించారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటి పరిష్కారానికి ఏకైక ఔషధంగా విద్య ఉపకరిస్తున్నదని గుర్తు చేశారు. లుక్ కల్చర్ పెరిగి బుక్ కల్చర్ తగ్గిన వేళ నేటి యువత తిరిగి పుస్తకాలు చదవడం వైపు తమ దృష్టిని మళ్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, అసిస్టెంట్ లైబ్రేరియన్ సరిత, లీడ్ ఇండియా బాధ్యులు మిట్టపల్లి మహేందర్, కోటా సత్యం, యువతీ,యువకులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### -సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** సుడా నిధులతో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమట రెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ముందుగా చింతకుంట లోని వినాయకనగర్ ఇందిరమ్మ కాలనీకి వెళ్లే రోడ్డుకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 23 వ డివిజన్ లో మహిళా కమ్యూనిటీ భవనం. మురికి కాలువ నిర్మాణం జిమ్ అన్నీ కలిపి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే పనులకు శంకుస్థాపన చేశారు. 9 వ డివిజన్ లో 10 లక్షలతో పద్మశాలి సామాజిక భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక నాయకులు ప్రజల కోరిక మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో మడుపు మోహన్,శ్రవణ్ నాయక్,పిట్టల రవీందర్,మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం,గంగుల దిలీప్,లింగ మూర్తి,కంకణాల అనిల్ కుమార్, పోరండ్ల రమేష్,వంగల శ్రీనివాస్, మాసం రమేష్,రంగా నాయక్,స్వప్న,నిర్మల, సుజాత,ఆర్పిలు విజయలక్ష్మి,సిగిరిలక్ష్మి,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుండారపు కుమార్, తాళ్లపల్లి సమ్మయ్య గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా మానేరు పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా కరీంనగర్ టాస్క్ఫోర్స్ పోలీసులు పట్టుకున్న ఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది. జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం, మానేరు పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు జమ్మికుంట పోలీసులతో కలిసి కరీంనగర్ ట్రాన్స్పోర్ట్ పోలీసులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను జమ్మికుంట పట్టణంలోని ఎఫ్ సి ఐ వద్ద పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారని ఆయన తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## విజయవంతంగా సాగిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

- నాయకులు కార్యకర్తలు ప్రజల అందరి సహకారం వల్లనే విజయవంతమైంది
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** కరీంనగర్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర విజయవంతం అయ్యిందని ప్రజల నుండి మంచి ఆదరణ లభించిం దని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. భగతనగర్ భగత్ సింగ్ కూడలి నుండి ప్రారంభమైన పాదయాత్ర డివిజన్ల మీదుగా వరకు కొనసాగింది. అందరితో ప్రతిజ్ఞ చేపించిన అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ, అంబేద్కర్,రాజ్యాంగం మూడు చేతిలో పట్టుకొని ప్రతి రోజు అన్ని ప్రాంతాలలో పాదయాత్ర చేశామని సూర్య చంద్రులున్నంత వరకు ప్రజలు వీరి యొక్క గొప్పతనం, ప్రాధాన్యత గురించి తెలుసుకుంటూనే ఉండాలని భావితరాలకు వీరిపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ వీరి యొక్క ప్రాధాన్యత తగ్గించాలని రాజ్యాంగం మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత పదిహేను రోజులుగా కరీంనగర్ లోని అన్ని ప్రాంతాల నాయకుల,కార్యకర్తల, ప్రజల సహకారంతో ఈ పాదయాత్ర విజయవంతంగా సాగిందని ఈ పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే నియోజక వర్గ స్థాయి పాదయాత్ర ముగింపు విజయవంత సభ జరుగుతుందని ఆతర్వాత అన్ని నియోజకవర్గాల వారితో కరీంనగర్ జిల్లాసభ చివరగా హైదరాబాదులో అన్ని జిల్లాల వారితో విజయవంత రాష్ట్ర సభ జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,దన్న సింగ్,గడ్డం విలాస్ రెడ్డి,ఆకుల నర్సయ్య,మైనారిటీ సెల్ అధ్యక్షులు తాజద్దీన్,ఎస్సి సెల్ అధ్యక్షులు కరివి అరుణ్ కుమార్, ఎస్టీసెల్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వాడే వెంకట్ రెడ్డి,నెల్లి నర్సయ్య, గుడిపాటి రమణారెడ్డి,ములుగు ప్రకాష్,నయీమ్, అబ్దుల్ రహమాన్, పెంచాలకిషన్ రావు పాల్గొన్నారు.

# ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు

- మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం
- పాస్టర్ జోజి



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు ప్రభువు అని, ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని, క్రీస్తు బోధ నలు ప్రపంచశాంతికి దిక్సూచి అని, యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని కరుణాపురం పాస్టర్ జోజి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ పరిధిలోని మారుతీ నగర్ లో గెస్సమనే ప్రార్థన మందిరంలో గుడ్ ఫ్రైడే పర్వదినాన క్రైస్తవ సహోదరి సహోదరీమణులు ఉదయకాలము నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ బోధించు మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం పొందాడని, ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అని,మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని అన్నారు. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. జీసస్ బోధనలతో ప్రపంచ శాంతి మయం కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన భక్తుల కోసం ప్రాణాలు అర్పించిన గొప్పమహనీయుడని ఆయనను కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. యేసు దైవత్వము సంబం ధించిన విద్యను క్రిస్టోలోజి అని పిలు స్తారని, చరిత్రకారులు మానవ చరిత్రను యేసు క్రీస్తు జీవించిన కాలాన్ని కొల మానంగా తీసుకుంటారు. క్రీస్తు జన్మించకముందు కాలాన్ని క్రీస్తుపూర్వం అని, క్రీస్తు జన్మించిన తర్వాత కాలనీ క్రీస్తుశకం అని పేర్కొంటారని వివరించారు. క్రీస్తు ప్రభువు సూచించిన మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రేమ నిండాలని తెలిపారు. ప్రేమ, కరుణ, క్షమాగు ణాలను ఏసు తన జీవిత సందేశంగా మానవాళికి అందించారు.. ప్రతి మనిషి పరోపకార గుణం అలవరుచుకోకపోతే జీవితానికి అర్థం ఉండదన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ద్యానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరి కొప్పుల కొండయ్య, రామనాథ, ఎర్ర సారయ్య, రమేష్, కుమార్, ఎల్ల స్వామి, మొగిలి తో పాటు క్రైస్తవ సహోదరి సహోదరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణను సన్మానించిన ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం . కమలాపూర్ మండల కేంద్రంలోని ఉమామహేశ్వర గార్డెన్స్ లో పుల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన పుల్ల ఫ్యామిలీస్ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో కృతజ్ఞతలు తెలిపారు అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల క్రితం రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి మాదిగ జాతికి విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని ఊరు ఊరుణ వాడ వాడన తిరిగి సైకిల్ యాత్రల పాదయాత్రల రిలే నిరాహార దీక్షలు ఆమరణ దీక్షలు రైలు రోకోలు రాస్తారోకోలు అనేక అవమానాలు జరిగినప్పటికీ వెనకడుగు వెయ్యకుండా వారు చేస్తున్నటువంటి ఉద్యమాల ద్వారా మాదిగ జాతిని చైతన్యం చేసి అనేక ఉద్యమాలు చేశారు షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ విషయంలో గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అనేక అవమానాలు ఇబ్బందులు నిర్బంధాలు అనేక కేసులు జైల్లో పెట్టినప్పటికీ కూడా అధైర్య పడకుండా తన కుటుంబాన్ని సైతం విడిచిపెట్టి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు తిరిగి మాదిగ జాతి ప్రజలను చైతన్యం చేసి షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పించి మెప్పించి రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేసిన ఘనత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకే దక్కిందన్నారు మాదిగ జాతి మొత్తం మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటారని షెడ్యూలు కులాల ఎస్సీ వర్గీకరణ తొలి ఫలితమే తమ కుటుంబానికి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు అవకాశం కల్పించారని వారికి తమ కుటుంబం ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు వికలాంగుల కోసం వితంతువుల కోసం చిన్న పిల్లలు గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న విషయాలను అప్పటి ముఖ్య మంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టించి చిన్నపిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్ చేపించి వితంతులకు వికలాంగులకు పెన్షన్స్ పెరుగుదల సౌకర్యం కల్పించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ అధికారులను సన్మానించిన ఆలయ కమిటీ చైర్మన్



**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన పోలీసుల సేవలు చిరస్మరణీయమని ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి రూరల్ సీఐ కోరే కిషోర్ ఇల్లంతకుంట ఎస్ఐ రాజకుమార్ వీణవంక ఎస్ఐ తోట తిరుపతిలను మర్యాద పూర్వకంగా కలిసి వారికి స్వామి వారి ప్రసాదం మెమొంటో కళ్యాణం అక్షింతలు అందించి వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపినట్లు రామారావు పేర్కొన్నారు. అనంతరం రామారావు మాట్లాడుతూ, 13 రోజులపాటు సాగిన బ్రహ్మోత్సవాలలో పోలీస్ శాఖ అందించిన సేవలు అభినందనీయమని వారిని ఈ సందర్భంగా కలుసుకొని చిరు సన్మానం చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పరమేశ్వర్, రవికిరణ్,గోపాల్ రెడ్డి కిషన్ రెడ్డి చిరంజీవి రామ్ రెడ్డి, కాసం నాగరాజు, లావణ్య శ్రీనివాస్ ,నారాయణ రెడ్డి,రాజేందర్, మల్లేష్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణే మా ధ్యేయం



**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** కొత్తపల్లి మండలంలోని నాగులమల్యాల, కొత్త కొండాపూర్ గ్రామాలలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ లిజై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసకు వచ్చిందని, పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో గల ప్రతీ గ్రామంలో భారత రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. పేదలు బడుగు బలహీన వర్గాలు అనుభవించే రిజర్వేషన్లు తొలగించేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ గొప్పతనం తెలిపేందుకు జై బాపు, కేంద్ర హోంమంత్రి నిండు లోక్ సభలో రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ని అవమానించేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై భీం ,రాజ్యంగ పరిరక్షణకు జై సంవిధాన్ నినాదాలు ఎత్తుకున్నట్టు తెలిపారు. ఓవైపు కేంద్రంలోని బీజేపీ కుట్రలను ఎండగడుతూనే మరోవైపు తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాగులమల్యాల గ్రామంలో సీఎంర్ఫ్ లబ్దిధారులకు, చెక్కులు అందించి అనంతరం, రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కొత్తపల్లి మండల కో ఆర్డినేటర్ సత్య ప్రసన్న , కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, నాగులమల్యాల గ్రామశాఖ అధ్యక్షులు లస్మయ్య, మడుపు మోహన్, పట్టెం లక్ష్మీ నారాయణ, దుర్గం అంజయ్య, పెంట శేఖర్, పర్వతం మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ నూతన భవనం ప్రారంభం



**వెల్గటూర్, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** వెల్గటూర్ మండల కేంద్రంలో సుమారు 94 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ(ప్యాక్స్) భవనాన్ని ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు తో కలిసి ప్రారంభించారు. నూతన సంఘ భవనాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన లక్ష్మణ్ కుమార్,నాయకులకు సహకార సంఘం చైర్మన్ గోలి రత్నాకర్,సిబ్బంది పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికారు. సంఘ భవనం ప్రారంభోత్సవం అనంతరం లక్ష్మణ్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని,పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతుందని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,చివరి గింజ వరకు ప్రభుత్వమే ఎలాంటి కటింగ్ లు లేకుండా కొనుగోలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం మిలర్లతో కుమ్మక్కై రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ సహకార సంఘాలకు రైతులు వెన్నుదన్నుగా నిలిచి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా చెప్పినట్టుగా ఆరు గ్యారంటీ ల అమలుకు తగిన కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెలాఖరు లోగా మిగిలిన రైతులకు రెండు లక్షల లోపు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి సహకరించిన అందరికీ చైర్మన్ గోలి రత్నాకర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ..నూతన గోదాముల నిర్మాణానికి,సహకార సంఘం అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించాలని ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్,ఎంపీడీవో వేంకటేశ్వర రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటీ గోపిక,వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,పాక్స్ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి,సింగిల్ విండో మాజీ చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి,రాం రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటి పత్రి షైలెందర్ రెడ్డి,డైరెక్టర్లు,సహకార సంఘం సిబ్బంది కార్యదర్శి సుద్దాల పూర్ణ చందర్,స్టాఫ్ అసిస్టెంట్ నైనాల అనిల్,సబ్ స్టాఫ్ వడకాపురం సంతోష్,మాజీ కార్యదర్శి రాజయ్య,నాయకులుమురళీ,శ్రీకాంత్ రావు,నరేష్,సందీప్ రెడ్డి,వెంకటేష్,రమేష్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

- 3.5 తులాల బంగారం స్వాధీనం
- సిబ్బందిని అభినందించిన ఏసిపి సిహెచ్ శ్రీనివాస్




**జమ్మికుంట, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో అంతర్ జిల్లా దొంగ అల్లపు కృష్ణను అరెస్టు చేసి అతని వద్దనుండి 3.5 తులాల బంగారు పుస్తెలతాడును స్వాధీనం చేసుకున్నారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి మాట్లాడుతూ ఈనెల 15 న అల్లెపురెడ్డి కమలమ్మ కొమురెడ్డి కలిసి తనకు ఆరోగ్యం బాగోలేనందున జమ్మికుంటలోని వరుణ్ సాయి ఆసుపత్రికి వెళ్ళినారు. ఆసుపత్రిలో డాక్టర్ లేనందున తను, తన భర్త ఇద్దరు కలిసి ఇంట్లో సామాన్లు తీసుకుందామని కొండూరి. కాంప్లెక్స్ దగ్గరికి వెళ్ళి అక్కడ మెట్ల మీద కూర్చున్నారు. వీరు కూర్చున్న వద్దకు అల్లెపు కృష్ణ అను అతను కనపర్తి కార్యదర్శిని మీ ఇద్దరికి 4000 /- పెన్షన్ పెట్టిస్తా, మీ ఇద్దరివి ఆధార్కార్డ్స్ జిరాక్సు కావాలి అని అన్నాడు. అతని మాటలు నమ్మి అతని భార్యని అక్కడి కూర్చోపెట్టి ఆధార్ కార్డుజిరాక్సు తీసుకురావడానికి వెళ్ళినాడు. తన భర్త వెళ్లినాక అల్లెపు కృష్ణ ఐ సి ఐ సి ఐ బ్యాంకు ముందు తీసుకుని వెళ్ళి అక్కడ కూర్చొబెట్టి, అమ్మ నీ ఫోటో తీయాలి నీ ఒంటి మీద బంగారం ఉండకూడదు అని మాయమాటలు చెప్పి తనని మోసగించి తన మెడలో ఉన్న బంగారపు పుస్తెలతాడు గొలుసు తీసుకుని వెళ్లిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సిఐ రవి దర్యాప్తు చేస్తుండగా అల్లపు కృష్ణను పోలీసులు పట్టుకున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ జి తెలిపారు. నిందితుని పై జమ్మికుంటలో 3 కేసులు,హుజురాబాద్ లో 3 కేసులు, కరీంనగర్లో 10 కేసులు రాష్ట్ర వ్యాప్తంగా 85 కేసులు ఉన్నాయని , ఇతను గతంలో రెండుసార్లు పిడి యాక్ట్ కింద నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించినట్లు ఏసిపి తెలిపారు. 36 గంటల్లోనే దొంగతనం కేసును చేదించిన జమ్మికుంట పోలీసులను ఏసిపి ఈ సందర్భంగా అభినందించారు. దొంగను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్స్ సదయ్య నెల్లి మోహన్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## సెంట్రల్ ఫుట్ వేర్ ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్



**కరీంనగర్, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** నగరంలోని క్లాక్ టవర్ నుండి గుంజ్ వెళ్లే రోడ్డులో ప్రసిద్ధి గాంచిన సెంట్రల్ ఫుట్ వేర్ ను సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పది బ్రాంచీలు ఉన్న సెంట్రల్ ఫుట్ వేర్ కరీంనగర్ లో ప్రారంభించడం జరిగిందని, అందరికి అందు బాటు ధరలలో నాణ్యమైన ఫుట్ వేర్ ఇక్కడ లభిస్తుందని అన్నారు. కంపెనీ యజమాని బి లింగమూర్తి మాట్లాడుతూ, అన్ని నూతన వెరైటీలలో అన్ని బ్రాండ్లలో నాణ్యమైన ఫుట్ వేర్ ఇక్కడ దొరుకుతుందని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పూలే సినిమాను యధాతథంగా విడుదల చేసేందుకు అనుమతి ఇవ్వాలి

**కోదాడ,ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** మూడు వేల ఏళ్ళ కుల వ్యవస్థ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది మహాత్మా పూలే సినిమాను ఇటువంటి సెన్సార్ లేకుండా యధాతథంగా విడుదల చేయాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు. సంస్థ బాధ్యులు పందిరి నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. గురువారం కోదాడ బస్టాండ్ ఎదుట నెలకొని ఉన్న అంబేద్కర్ వద్ద నిరసన తెలిపిన అనంతరం వారు మాట్లాడారు.. బ్రాహ్మణ ఫెడరేషన్ ఈ సినిమాను నిలిపివేయాలని ఫిర్యాదు చేసిందని అయితే చారిత్రక వాస్తవాల ఆధారంగానే ఈ సినిమాను నిర్మించామని మూడు వేల ఏళ్ల పాటు శూద్రులు చండాలురు అనే పేర్లు తగిలించి బానిసలుగా చూసిన అమానుష కుల వ్యవస్థ ఈ దేశంలో రాజ్యమేలుందని తమ స్వార్థం కోసం మతాన్ని సమాజాన్ని భ్రష్టు పట్టించిన మనువాదుల దౌర్జన్యాలను ఒంటరిగా ఎదిరించిన దేశాలు పూలే అని బ్రాహ్మణుడైన దర్శకుడు అనంత్ మహదేవన్ స్పష్టం చేశారని పేర్కొన్నారు..

## ఈ ఫుడ్స్ తింటే
# మీ బుర్ర సూపర్ ఫాస్ట్



.ప్రతి రోజూ ఉదయం తీసుకునే ఆహారం మన శరీరానికి మాత్రమే కాదు.. మన మెదడు పనితీరుపైనా ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా బ్రేక్‌ఫాస్ట్‌లో మేధస్సును వేగవంతం చేయడానికి, జ్ఞాపకశక్తిని పెంచడానికి, అలసటను తగ్గించే ఆహారాలు తీసుకుంటే మెదడు శక్తివంతంగా ఉంటుంది. అలాంటి ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**.అవకాడో**
అవకాడోలో సహజంగా మంచి కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఎంతో ఉపయోగపడతాయి. శరీరంలోని రక్త ప్రసరణ మెరుగవ్వడంతో మెదడుకు అవసరమైన ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా అందుతాయి. దీనివల్ల మనం శీఘ్రంగా ఆలోచించగలగడం, ఏ విషయాన్ని అయినా గుర్తు పెట్టుకోవడం సులభంగా జరుగుతుంది.

**ఓట్స్**
.ఓట్స్‌లో పుష్కలంగా ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు మెదడుకు ఆవశ్యకమైన శక్తిని సమపాళ్లలో విడుదల చేస్తాయి. బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ తీసుకుంటే మెదడు మెల్లగా శక్తిని అందుకుంటూ రోజంతా చురుకుగా ఉంటుంది. ఇది శారీరకంగా కాదు, మానసికంగా కూడా మనకు శక్తిని ఇస్తుంది.

**వాల్‌నట్స్**
.వాల్‌నట్స్‌లో అధికంగా ఉండే ఒమెగా-3 కొవ్వు ఆమ్లాలు మెదడు ఆరోగ్యానికి అమూల్యమైనవి. ఇవి నాడీమండలాలకు అవసరమైన సహాయం చేస్తూ జ్ఞాపక శక్తిని బలోపేతం చేస్తాయి. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా వీటి పాత్ర చాలా ఉంటుంది.

**బ్లూబెర్రీలు**
.బ్లూబెర్రీలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడును ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి రక్షిస్తాయి. ఇవి మెదడు కణాలను డ్యామేజ్ కాకుండా కాపాడి దీర్ఘకాలికంగా మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. ముఖ్యంగా వయస్సుతో వచ్చే జ్ఞాపక శక్తి లోపాలను తగ్గించడంలో ఇవి సహాయకరంగా ఉంటాయి.

**చియా సీడ్స్**
.చియా సీడ్స్ చిన్నవైనప్పటికీ పోషకాల పరంగా అమితమైన శక్తిని కలిగివున్నవే. ఇందులో ఉండే ఒమెగా-3 యాసిడ్లు, ఫైబర్ మెదడుకు శక్తినిచ్చి దానిని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు సహాయపడతాయి.

**పాలకూర**
.పాలకూరలో విటమిన్ కె, ఫోలేట్ వంటి పోషకాలు మెదడుకు ఎంతో అవసరం. ఇవి మెదడును దృఢంగా ఉంచుతాయి. జ్ఞాపక శక్తిని కాపాడడంలో, మెదడు కణాల అభివృద్ధిలో పాలకూర కీలక పాత్ర పోషిస్తుంది.

**గుమ్మడి గింజలు**
గుమ్మడి గింజల్లో జింక్, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్క లంగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంతో పాటు, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.

## నడుం నొప్పి
# వదలట్లేదా..?






.రోజంతా కూర్చుని పని చేసే ఉద్యోగులు తప్పనిసరిగా శరీర భంగిమపై దృష్టి పెట్టాలి. కుర్చీలో కూర్చునేటప్పుడు వెన్నెముక నేరుగా నిలబడేలా చూసుకోవాలి. భుజాలు విశ్రాంతిగా ఉండేలా చేతులు సహజంగా నెమ్మదిగా ఉంచాలి.ఈ విధంగా కూర్చుంటే నడుముపై వచ్చే ఒత్తిడి తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఈ చిన్న చిన్న పనులు చేసి నొప్పి నుండి రిలీఫ్ పొందండి..!

.ప్రతిరోజూ కొన్ని నిమిషాలు నడక చేయడం, స్విమ్మింగ్ వంటివి చేయడం వల్ల నడుం చుట్టూ ఉన్న కండరాలు ఊపిరి పీల్చినట్లు పనిచేస్తాయి. ఇవి కాస్త తేలికగా మారి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ముఖ్యంగా ఉద్యోగస్తులు లేదా పెద్దవాళ్లు ఈ వ్యాయామాలను అలవాటు చేసుకోవాలి.ఆఫీస్‌లో పని చేసే వారు ఎర్గోనామిక్ డిజైన్‌తో కూడిన కుర్చీలను ఉపయోగించాలి. ఇవి వెన్నెముకకు సరైన మద్దతు ఇచ్చి నడుము నొప్పిని గణనీయంగా తగ్గిస్తాయి. అందువల్ల సాధ్యమైనంత వరకూ సర్దుబాటు చేసుకునే స్థిరమైన కుర్చీలు ఎంచుకోవడం మంచిది.జిమ్ లేదా ఇంట్లో బరువులు ఎత్తేటప్పుడు నడుము చుట్టూ ఉన్న కండరాలపై అధిక ఒత్తిడి పడకుండా జాగ్రత్తపడాలి. సరైన పొజిషన్ లేకుండా బరువులు ఎత్తడం వల్ల నడుములో నొప్పి అనుభవం ఉండవచ్చు. ఈ అలవాట్లు దీర్ఘకాలిక నొప్పికి కారణమవుతాయి.నొప్పి ఉన్న ప్రదేశంలో ఐస్ ప్యాక్ లేదా హాట్ బ్యాగ్ వాడడం వల్ల కండరాలు విశ్రాంతి పొందుతాయి. ఇది తాత్కాలికంగా అయినా నొప్పిని తగ్గించడంలో చాలా ఉపయోగపడుతుంది.ప్రతిరోజూ 10 నుంచి 15 నిమిషాలు స్ట్రెచ్చింగ్ వ్యాయామాలు చేయడం ద్వారా నడుం చుట్టూ ఉన్న కండరాలు బలంగా మారుతాయి. దీని వల్ల నడుమునొప్పి తగ్గుతుంది. స్ట్రెచింగ్ అనేది దీర్ఘకాలిక ఉపశమనం ఇస్తుంది.నిద్రపోతున్నప్పుడు పరుపు కూడా నడుము ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. చాలా గట్టి లేదా చాలా మెత్తగా ఉన్న పరుపులు కంటే మధ్యస్థ గట్టిగా ఉండే నడుముకు మద్దతు ఇచ్చే పరుపులు మంచివి. ఇవి నిద్రపోతున్నప్పుడు వెన్నెముకకు సహాయం చేస్తాయి.రోజూ సరిపడా నీరు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్ళిపోతాయి. ఇది కిడ్నీలు, వెన్నెముక, మొత్తం శరీరం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. అయితే నీరు తక్కువగా తాగితే శరీరంలోని కండరాలు గట్టిపడతాయి.వెన్నెముక ఆరోగ్యానికి మానసిక స్థితి కూడా ప్రభావితం చేస్తుంది. రోజూ కొన్ని నిమిషాలు యోగా, ధ్యానం, డీప్ బ్రీతింగ్ చేయడం ద్వారా శరీరానికి విశ్రాంతి కలుగుతుంది. ఇది నడుం నొప్పిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సులభమైన మార్గాలు పాటిస్తే నడుం నొప్పి నుంచి ఉపశమనం పొందొచ్చు.

# కిడ్నీల విషయంలో అశ్రద్ధగా ఉంటున్నారా..



### ముమ్ముందు గోస పడాల్సి వస్తుంది చూసుకోండి మరీ..!

.ప్రతి రోజు ఎక్కువ మాంసం తినడం శరీరంలో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతుంది. దీని ప్రభావం కిడ్నీలపై పడుతుంది. రెడ్ మీట్ లేదా మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు అధికంగా పనిచేయాల్సి వస్తుంది.దీని ఫలితంగా కిడ్నీల సామర్థ్యం సడలించి వాటి పని సామర్థ్యం క్రమంగా తగ్గిపోవచ్చు.రోజువారీ ఆహారంలో ఎక్కువగా ఉప్పు తీసుకోవడం వల్ల సోడియం స్థాయిలు పెరిగి, రక్తపోటు సమస్య తలెత్తుతుంది. ఇది కిడ్నీలపై ఒత్తిడిని కలిగిస్తుంది. ముఖ్యంగా ప్రాసెస్డ్ ఫుడ్‌లలో ఎక్కువ ఉప్పు ఉండటం వల్ల దీని ప్రభావం మరింత అధికంగా ఉంటుంది.చక్కెర ఎక్కువగా తినడం వల్ల బరువు పెరగడం, షుగర్ లెవల్స్ పెరగడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇవి కలిసివచ్చి కిడ్నీ పని సామర్థ్యాన్ని దెబ్బతీయగలవు. మధుమేహం ఉన్నవారికి కిడ్నీ సమస్యలు మరింత త్వరగా వచ్చే ప్రమాదం ఉంటుంది.తాత్కాలిక ఉపశమనం కోసం తరచూ పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్ వాడటం వల్ల అవి కిడ్నీకి నెమ్మదిగా హానికరం అవుతాయి. ఇలా అజాగ్రత్తగా వాడితే మూత్రపిండాల పనితీరును బాగా ప్రభావితం చేయవచ్చు.ధూమపానం చేయడం శరీరానికి ఎన్నో రకాల దుష్ప్రభావాలు కలిగిస్తుంది. అందులో కిడ్నీ ఆరోగ్యంపై కూడా గణనీయమైన ప్రభావం ఉంటుంది. సిగరెట్ వల్ల కిడ్నీలకు రక్తప్రవాహం తగ్గిపోతూ అవి బలహీనపడుతాయి.నీటిని సరిపడా తీసుకోకపోవడం వల్ల మూత్రపిండాలకు తగిన సహాయం ఉండదు. శరీరంలో తగినంత నీరు లేకపోతే మలినాలు సరిగ్గా బయటకు పోవు. దీంతో టాక్సిన్లు నిల్వవుతూ కిడ్నీలు అధికంగా పని చేయాల్సి వస్తుంది.సరైన నిద్ర లేకపోతే శరీరంలోని అన్ని అవయవాల పనితీరు బలహీనపడుతుంది. ఇందులో కిడ్నీలు కూడా ఉంటాయి. నిద్ర తగ్గితే హార్మోన్ల సమతుల్యత తప్పిపోతుంది. దీని ప్రభావం కిడ్నీల పనితీరుపై పడుతుంది.మీ కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉంటే మీకూ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది జన్యుపరమైన విషయమే. అందుకే కుటుంబ చరిత్ర ఉన్నవారు ముందుగానే జాగ్రత్తలు పాటించడం అవసరం. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే మన ఆహారం, జీవన విధానం సరిగా ఉండాలి.

## మార్కెట్


### మార్కెట్‌లో నయా ఈవీ బైక్ లాంచ్



అహ్మదాబాద్‌కు చెందిన స్టార్టప్ మ్యాటర్ మోటార్స్ బెంగళూరులో మ్యాటర్ ఏరా ఎలక్ట్రిక్ మోటార్ బైక్‌ను ఇటీవల విడుదల చేసింది. ఈ బైక్ ధర రూ.1.88 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది.అయితే ఈ మోటార్ సైకిల్‌ను ఇప్పటికే ప్రీ-బుక్ చేసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. పరిమిత కాల ఆఫర్ కింద కంపెనీ మొదటి 500 మంది రైడర్లకు రూ.1.79 లక్షల ప్రత్యేక ప్రారంభ ధరకు ఈ బైక్‌ను అందిస్తుంది. ఇందులో రూ.15,000 విలువైన లైఫ్ టైమ్ ఉచిత బ్యాటరీ వ్యారెంటీ కూడా అందిస్తుంది. ఈ కంపెనీ త్వరలో బెంగళూరులో ఒక అనుభవ కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తుంది. అలాగే కస్టమర్లు బైక్‌ను స్వయంగా చూడడానికి, అలాగే టెస్ట్ రైడ్‌లు చేయడానికి కూడా అందుబాటులో ఉంచుతుంది.ఏరా మోటార్ సైకిల్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 5000, 5000 ప్లస్ వేరియంట్స్‌లో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్ దేశంలో గేర్‌బాక్స్‌తో వచ్చే ఏకైక ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్‌గా ఉండనుంది. ఈ బైక్ లిక్విడ్-కూల్డ్ ఈ-మోటార్‌తో జత చేసి 4-స్పీడ్ సీక్వెన్షియల్ గేర్‌బాక్స్‌తో వస్తుంది. ఈ బైక్ స్థిర 5 కేడబ్ల్యూహెచ్ లిథియం-అయాన్ బ్యాటరీ ప్యాక్ ద్వారా శక్తిని పొందుతుంది. అలాగే 125 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. ఫీచర్ల విషయానికి వస్తే నావిగేషన్, రైడ్ డేటా, కాల్స్, మ్యూజిక్, మరిన్నింటిని ప్రదర్శించే ఏడు అంగుళాల ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో వస్తుంది. అలాగే ఓటీఏ అప్‌డేట్స్‌తో అనుసంధానించిన సాంకేతికతను కూడా పొందుతుంది. రియల్-టైమ్ బైక్ డేటా, రిమోట్ లాక్ సామర్థ్యాలు, జియో-ఫెన్సింగ్, సర్వీస్ హెచ్చరికలను చూపించే మొబైల్ యాప్ కూడా ఉంది.ఏరా బైక్ డ్యూయల్ డిస్క్ బ్రేక్లు, టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్, డ్యూయల్ రియర్ సస్పెన్షన్‌తో ఆకట్టుకుంటుంది. అలాగే బ్యాటరీ ప్యాక్ మూడు సంవత్సరాల వారంటీతో ప్రామాణికంగా వస్తుందని కంపెనీ చెబుతుంది. అంటే కేవలం 25 పైసలకే కిలోమీటర్ ప్రయాణించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం బెంగళూరు తర్వాత ఇతర కీలకమైన భారతీయ నగరాల్లో ఏరాను దశలవారీగా విడుదల చేస్తామని కంపెనీ తెలిపింది.

# భారత మార్కెట్‌కు ఈవీ కార్ల క్యూ

### ఆ కారుకు గట్టి పోటీనిస్తున్న కార్లు ఇవే..!



ఎంజీ విండ్సర్ ఈవీ సెప్టెంబర్ 2024లో భారత మార్కెట్లోకి ప్రవేశించింది. టాటా నెక్సాన్ ఈవీ అధిగమించి తనదైన ముద్ర వేసింది. ప్రస్తుతం విండ్సర్ ఈవీ 37.9 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో అమర్చబడి ఉంది.ఈ కారు 331 కిలోమీటర్ల పరిధిని అందిస్తుంది. అయితే తాజాగా ఎంజీ విండ్సర్ 50 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఎంపికను ప్రారంభించాలని యోచిస్తోంది. ఈ నెలలో అంటే ఏప్రిల్ 2025లో ప్రారంభించాలని భావిస్తున్న ఈ లాంగ్-రేంజ్ వెర్షన్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 460 కిలోమీటర్లు ప్రయాణించే అవకాశం ఉంది.హ్యుందాయ్ భారత మార్కెట్లో టాటా నెక్సాన్ ఈవీ వంటి వాటికి పోటీగా కొత్త కాంపాక్ట్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీను లాంచ్ చేయాలని ప్రయత్నాలు చేస్తుంది. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ గురించి వివరాలు తక్కువగా ఉన్నప్పటికీ ఎలక్ట్రిక్ వెన్యూ 2025 చివరి నాటికి దేశంలో విడుదల కానున్న నెక్స్ట్-జెన్ ఐసీఈ వెన్యూ ఆధారంగా ఉంటుందని భావిస్తున్నారు. వెన్యూ ఈవీ బహుశా ఈ-జీఎంపీ(కె) ప్లాట్‌ఫారమ్ ఆధారంగా పని చేస్తుంది. ఇది రాబోయే ఇన్‌స్టర్ ఆధారిత ఈవీ కోసం కూడా ఉపయోగించే ఉంది. అయితే ఈ కారు గురించి ప్రస్తుతానికి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. వెన్యూ ఒకే ఛార్జ్‌పై దాదాపు 400 కిలోమీటర్ల క్లెయిమ్ రేంజ్‌తో వస్తుందని నిపుణులు అంచనా వేస్తుంది.కియా ఫిబ్రవరి 2025లో భారత మార్కెట్లో సైరోస్‌ను ప్రారంభించింది. ఈ సంవత్సరం చివరి నాటికి లేదా 2026 ప్రారంభంలో ఈ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ భారత మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. సైరోస్ ఈవీ అప్‌డేటెడ్ బంపర్లు, కొత్త ఏరో-ఎఫిషియన్సీ అల్లాయ్ వీల్స్, కొన్ని ఈవీ-నిర్దిష్ట బ్రాండింగ్‌లను పొందుతుందని అంచనా వేస్తున్నారు. బ్యాటరీ ప్యాక్ వివరాలు రహస్యంగా ఉంచినప్పటికీ సైరోస్ ఈవీను ఒక్కసారి ఛార్జ్ చేస్తే దాదాపు 400 కిలోమీటర్ల రేంజ్‌తో వచ్చే అవకాశం ఉంది. కియా సైరోస్ ఈవీ టాటా నెక్సాన్ ఈవీ, మహీంద్రా ఎక్స్‌యూవీ400 ఈవీ వంటి వాటికి పోటీనిస్తుంది.2023 టోక్యో మోటార్ షోలో సుజుకి ఈ ఈడబ్ల్యూఎక్స్ కాన్సెప్ట్‌ను ప్రదర్శించింది. భారతదేశంలో మారుతి సుజుకీ ఈడబ్ల్యూఎక్స్ ఆధారంగా కొత్త చిన్న ఈవీని విడుదల చేయనుంది. 2024లో దేశంలో ఈడబ్ల్యూఎక్స్ కోసం డిజైన్ పేటెంట్ దాఖలు చేసింది. ఈ కారున 2026-2027 సంవత్సరంలో ప్రారంభించే అవకాశం ఉంది. ఈ కారు వివరాలు అందుబాటులో లేనప్పటికీ ఈడబ్ల్యూఎక్స్ ఆధారిత ఈవీ ఒకే ఛార్జ్‌పై దాదాపు 250 కిలోమీటర్ల పరిధితో వస్తుందని భావిస్తున్నారు.

## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్..
# 5 నెలల చెల్లుబాటుతో చౌకైన రీఛార్జ్ ప్లాన్

### బెనిఫిట్స్ ఇవే!




జియో, ఎయిర్‌టెల్, విఐ తమ ప్లాన్‌లను ఖరీదైనవిగా మార్చినప్పటి నుండి బీఎస్ఎన్ఎల్ దాని పూర్తి ప్రయోజనాన్ని పొందుతూ ఒకదాని తర్వాత ఒకటి గొప్ప ప్లాన్‌లను అందిస్తోంది.ఇటీవల కంపెనీ 5 నెలల పాటు రీఛార్జ్ చేయనవసరం లేని ప్లాన్‌ను కూడా ప్రవేశపెట్టింది. కంపెనీ రూ.400 కంటే తక్కువ ఖర్చుతో కూడిన గొప్ప ప్లాన్‌తో ముందుకు వచ్చింది. కానీ ఇందులో మీరు డేటా, అపరిమిత కాలింగ్, SMS సౌకర్యాన్ని కూడా పొందుతున్నారు. ఇది ఈ ప్లాన్‌ను మరింత ప్రత్యేకంగా చేస్తుంది. ఈ ప్లాన్ ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం....

70 రోజుల నుండి 365 రోజుల వరకు చెల్లుబాటు అయ్యే అనేక ప్లాన్‌లను అందిస్తున్నప్పటికీ, ఇటీవల కంపెనీ తన పోర్ట్‌ఫోలియోకు 150 రోజుల చెల్లుబాటును పొందుతున్న కొత్త ప్లాన్‌ను జోడించింది. ఈ ప్లాన్ ధర రూ.397. ఈ ధర వద్ద ఏ ప్రైవేట్ టెలికాం కంపెనీ కూడా 150 రోజుల పాటు ఉండే ప్లాన్‌ను అందించడం లేదు. కంపెనీ కస్టమర్లను తన వైపు ఆకర్షించడానికి ఇలాంటి ప్లాన్‌లను తీసుకువస్తున్నట్లు అనిపిస్తుంది.ఈ రూ. 397 ప్లాన్‌లో మీరు ప్రారంభంలో 30 రోజుల పాటు అపరిమిత కాలింగ్ సౌకర్యాన్ని పొందుతారు. ఇది మాత్రమే కాదు ఈ ప్లాన్‌లో మొదటి 30 రోజులు ప్రతిరోజూ 2 డేటా కూడా అందిస్తుంది. అంటే, ఈ ప్లాన్‌లో ఒక నెల పాటు మొత్తం 60%+ డేటా అందుబాటులో ఉంటుంది. అదే సమయంలో 30 రోజుల తర్వాత, మీరు మీ అవసరానికి అనుగుణంగా ప్లాన్‌కు డేటా, కాలింగ్ సౌకర్యాన్ని జోడించవచ్చు.దీనితో పాటు, కంపెనీ ఈ ప్లాన్‌లో 100 ఉచిత మెస్సేజ్ సౌకర్యాన్ని అందిస్తోంది. తక్కువ డబ్బు ఖర్చు చేస్తూ వీలైనన్ని ఎక్కువ రోజులు తమ సిమ్‌ను యాక్టివ్‌గా ఉంచుకోవాల్సిన వినియోగదారులకు ఈ ప్లాన్ ఉత్తమమైనది.

**జియో 200 రోజుల ప్రత్యేక ప్లాన్:**
మరోవైపు, జియో కూడా 150 రోజులు కాదు.. 200 రోజుల చెల్లుబాటుతో గొప్ప ప్లాన్‌ను అందిస్తోంది. కానీ దాని ధర కంటే చాలా ఎక్కువ. జియో ఈ ప్లాన్ ధర రూ. 2025. దీనిలో మీరు రోజుకు 2.5 డేటాను పొందుతున్నారు. దీనితో పాటు, ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్, సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. కానీ బీఎస్ఎన్ఎల్ లాగా ప్రారంభ 30 రోజుల పరిమితి లేదు. ఈ ప్లాన్‌లో ప్లాన్ ముగిసే వరకు మీరు అన్ని ప్రయోజనాలను పొందడం కొనసాగిస్తారు.

## తగ్గేదేలే.. మళ్లీ పెరిగిన
# పసిడి ధరలు



పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష మార్కుకు చేరువైంది.. అంతర్జాతీయంగా ఏర్పడిన ఆర్థిక ఉద్రిక్తతలతో బంగారం రేటు చుక్కలనంటుతోంది.అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు, ఇంకా అంతర్జాతీయంగా నెలకొన్న పలు పరిణామాల నేపథ్యంలో పసిడి ధర రికార్డు స్థాయికి చేరింది. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 98వేలకు చేరుకుంది. తాజాగా బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. 18 ఏప్రిల్ 2025 శుక్రవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.89,210, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.97,320 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది. కాగా.. బంగారం పది గ్రాములపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. ఇంకా ప్రతిరోజూ ధరల్లో మార్పులు జరుగుతుంటాయి..
దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..

**బంగారం ధరలు..**
హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,360, 24 క్యారెట్ల ధర రూ.97,470 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల రేటు రూ.97,320 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,210, 24 క్యారెట్ల ధర రూ.97,320 గా ఉంది.

**వెండి ధరలు..**
హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,09,900విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,09,900ఢిల్లీలో వెండి కిలో ధర రూ.99,900 లుగా ఉంది.ముంబైలో రూ.99,900గా ఉంది.బెంగళూరులో రూ.99,900 చెన్నైలో రూ.1,09,900 లుగా ఉంది.కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు.



# ఏసీబీ వలలో ఎస్సై సుగుణాకర్ : రిమాండ్‌కి తరలింపు






**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 18, (నినాదం న్యూస్):** ఓ వ్యక్తి సీజ్ చేసిన తనకు డబ్బులు ఇవ్వాలని కోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో బాధితుడు ఎస్సై చుట్టు ప్రదక్షణలు చేశాడు. ఎస్సై రేపు రా మాపు రా బాధితుడని ముప్పు తిప్పలు పెట్టాడు డబ్బులు ఇవ్వకపోయినా ఇచ్చినట్టు ఫోటోలు తీసుకొని సంతకం చేయించుకున్నాడు. ఎస్సై డబ్బులు ఇవ్వక పోవడంతో బాదితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు దీంతో మంచిర్యాల జిల్లా నస్పూర్ పోలీస్ స్టేషన్లో అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) బృందం దాడులు నిర్వహించారు ఈ దాడులలో సీజ్ చేసిన డబ్బులు కనిపించక పోవ దంతో పాటు బాధితుడికి ఇవ్వలే దని తేలడంతో ఎస్సైని రిమాండ్ తరలించారు. ఏసీబీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచి ర్యాలకు చెందిన మాద ంశెట్టి ప్రభంజనం క్షుద్రపూజల కోసం ఓ పూజారికి జనవరి 25న నస్పూర్లోని తన స్నేహితుడి ఇంటి వద్ద రూ.2 లక్షలు అందిం చాడు. పూజలపై ప్రభంజనంకు అనుమానం రావడంతో పూజారీని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో పూజారీతో తన వద్ద ఉన్న వ్యక్తులు బెదిరించడంతో అక్కడి నుంచి పారిపోయి నస్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై సుగుణాకర్ వారిపై కేసు నమోదు చేసి రూ. 2లక్షలు సీజ్ చేశాడు. దీంతో రూ. 2లక్షలు ఇవ్వాలని ప్రభంజనం కోర్టును ఆశ్రయించాడు. దీంతో కోర్టు అతని డబ్బులు ఇవ్వాలని పోలీసు లకు ఆదేశాలు జారీ చేశారు ప్రభంజనం ఏప్రిల్ 5న ఎస్సై సుగుణాకర్ వద్ద రాగ 3 కట్టలు ఇచ్చి డబ్బులు ఇచ్చినట్టు ఫోటోలు తీసుకోని సంతకం చేయించుకున్నాడు డబ్బులు ఇవ్వకుండా మళ్లీ రమ్మన్నాడు. ఏప్రిల్ 8న బాధితుడు ఎస్సై వద్దకు రాగ రూ.50 వేలు ఇస్తా తీసుకోమన్నాడు. మొత్తం ఇవ్వాలని డిమాండ్ చేశాడు 10వ తేదీన రావడంతో రూ.50 వేలతో పాటు మరో రూ. 25 వేలు తీసుకోమన్నాడు. దీనికి బాధితుడు ఒప్పుకో లేదు 15న రూ. 50వేలు తీసుకొని రూ.10 వేలు మద్యం దుకాణం వద్ద తీసుకోవన్నాడు అక్కడికి వెళ్లితే వారు ఇవ్వలేదు. బాధితుడికి ఒక్క రూపాయి. ఇవ్వకుండా తిప్పించుకోవడంతో ఏప్రిల్ 10వ తేదీని ఏసీబీని ఆశ్రయించాడు శుక్రవారం ఏసీబీ బృందం నస్పూర్ పోలీస్ స్టేషన్లో దాడులు నిర్వహించాడు.బాధితుడికి డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు సీజ్ చేసిన డబ్బులు పోలీస్ స్టేషన్లో లేవని నిర్ధారించారు. కోర్టు ఆదేశాలు సైతం దిక్కరించాడు . దీంతో ఏసీబీ అధికారులు ఎస్సై సుగుణాకర్ పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు.

## ముచ్చటగా మూడోసారి
## మేరు సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



**ధర్మారం, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** మండలంలోని మేర (టైలర్/ధర్జీ) కుల సంఘం సభ్యులు ఈరోజు నూతన అధ్యక్షుడు, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలం మేర సంఘం సభ్యులు నూతన హ్యాట్రిక్ అధ్యక్షుడిగా మూడవసారి మామిడి శెట్టి శ్రీనివాస్ ను, పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని మేరకులస్తులందరూ కలిసి ఈరోజు నన్ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పూర్తి బాధ్యతలు అప్పగించడం మరింత బాధ్యతను పెంచిందన్నారు. కచ్చితంగా మా ప్రియతమ నాయకులు, ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, మాన్యులు, మా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహాయ, సహకారాలతో "మేరు భవన్" ఏర్పాటు కోసం కృషి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వాలు మమ్ములను పట్టించుకోలేదు కానీ ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రాగానే మా కులానికి "మేరు ఫెడరేషన్" కల్పించడం, మా కులాన్ని ప్రభుత్వం గుర్తించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని, కష్టపడి పని చేసి కుల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. నా మీద ఎంతో నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్, కోశాధికారి కందుల సతీష్ ఉపాధ్యక్షుడు-1 మామిడి శెట్టి చిన్న కొండయ్య , ఉపాధ్యక్షుడు-2: కొత్తకొండ నాగేష్, ప్రచార కార్యదర్శి కందుల మల్లేశం,సహాయ కార్యదర్శి: కొట్టూరి శ్రీనివాస్ సహాయ ప్రచార కార్యదర్శి:ఓదెల సంతోష్ సహాయ కోశాధికారి: ఓదెల రమేష్ ముఖ్య సలహాదారులు: ఓదెల శ్రీనివాస్, మామిడి శెట్టి పెద్ద కొండయ్య కార్యవర్గ సభ్యులు: మామిడి శెట్టి తిరుపతి, రాపర్తి గంగాధర్, మామిడిశెట్టి రాకేష్, గట్ల అజయ్, గట్ల మధుకర్ తదితరులు ఎన్నికయ్యారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** వనపర్తి పట్టణంలోని మెట్టుపల్లి కి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ కార్యకర్త గోకం భాను, చందన వివాహానికి శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హైదరాబాదులోని పరిణయ ఫంక్షన్ హాల్ తుర్కాయంజాల్ లో వనపర్తి మండలం చీమనగుంటపల్లి గ్రామానికి చెందిన కోట్ల ధర్మారెడ్డి కూతురు హర్షిత, పవన్ కుమార్ రెడ్డి ల వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరుల ను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి వెంట మెట్టుపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలు సింగనామోని గోపాల్, బల రాం, శాంతన్న, జింకల మధు, రాజు, రంగం రమేష్, సింగనా మోని శేఖర్, జజాల వెంకటేష్, రంగం రాములు, శేఖర్, రంగం నర సింహ, గోకం బాలకృష్ణ, ఆంజనేయులు, హర్షవర్ధన్ రెడ్డి, రాజే శ్వర్ రెడ్డి, సత్యనారాయణ చారి, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## మత ఘర్షణలు పెట్టే ప్రయత్నాన్ని
## కేంద్రం విరమించుకోవాలి

**- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ.జబ్బార్**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** వక్ఫ్ ఆస్తులను అన్యా క్రాంతం చేసి దేశంలో మత ఘర్షణలు పెట్టే ప్రయత్నాన్ని కేంద్రం విరమించుకోవాలి ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి.జబ్బార్ కోరా రు. శుక్రవారం వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో ముస్లిం మత పెద్దలు ఆవాజ్ సంఘం జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మోడీ విధానాలను ఖండిస్తూ వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. గత వారం రోజుల క్రితం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లును వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించామని చెప్పారు. ముస్లింలు ఈ దేశ మూలవాసులని, వారి హక్కు 75 సంవత్సరాల దని ఆయన అన్నారు. వక్ఫ్ ఆస్తులను తూట్లు పొడిచి మత ఘర్షణలు పెట్టే ప్రయత్నం కేంద్ర మోడీ సర్కార్ చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు బొబ్బిలి నిక్సన్, ఆవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి ఎండి.పెద్ద కాజా తదితరులు పాల్గొన్నారు

# 4 లేబర్ కోడ్‌లపై పోరాడుదాం

- **మే 20న సమ్మెను జయప్రదం చేయండి**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 18(నినాదం న్యూస్):** మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, టియుసిఐ జాడి దేవరాజు, టిఎన్టియుసి మణిరామ్ సింగ్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున కార్మిక సంఘాల జేఏసీ సమావేశం మార్క్స్ భవన్లో జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు సహాయం చేస్తుందని అన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ కార్పొరేట్ల మెప్పు కోసమే కార్మిక చట్టాలను కుదించాలని ఆరోపించారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యా ప్తంగా నరేంద్ర మోడీ పతనం ప్రారంభ మైందని అన్నారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.. నాయకులు మిట్టపల్లి పౌలు, ఖలీందర్ ఆలీ ఖాన్ రాజేశ్వరీ మేకల రాములు, చిన్నయ్య, రాజేశం, సురేందర్, గణేష్ దేవరాజు సుధాకర్, రాజయ్య, సుభాన్, అన్వర్ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శుభ శుక్రవారం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 18(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ చర్చీలలో శుభ శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే అనగా యూదులు ఏసుక్రీస్తును శిలువ వేసి, కొట్టి చంపిన దినం గా క్రైస్తవులు గుర్తు చేసుకుంటారు. శుభశుక్రవారం పురస్కరించుకొని వివిధ చర్చిలలో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జిల్లాలోని క్యాథలిక్ చర్చిలలో క్రీస్తు సిలువలో అనుభవించిన కష్టాలను, శ్రమలను గుర్తు చేసుకుంటూ స్లీవ మార్గం కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని విజయనగరం గ్రామంలో క్రైస్తవులు పరిశుద్ధ శుక్రవారం పురస్కరించుకొని గ్రామ వీధుల్లో తిరుగుతూ క్రీస్తు సిలువలో అనుభవించిన కష్టాలను ప్రదర్శించారు. వివిధ క్యాథలిక్ చర్చీల ప్రాంగణంలో సిలువను మోసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చీ లలో ఫాదర్లు, పాస్టర్లు క్రీస్తు మరణం గురించి సందేశం అందించారు. శుభ శుక్రవారం పురస్కరించుకొని క్రైస్తవులు ఉపవాస దీక్షలు నిర్వహించారు. గత 40 రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన భక్తులు శుభశుక్రవారంతో దీక్షలు ముగించుకున్నారు. చర్చీలలో సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సీజో, ఫాదర్ టోమ్, వివిధ చర్చిల క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్‌టీపీపీలో భద్రత వారోత్సవాల ముగింపు వేడుకలు






**చెన్నూర్ ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్) :** జైపూర్ మండల కేంద్రం లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఓపెన్ ఆడిటోరియంలో 54వ జాతీయ భద్రత వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా ప్లాంట్ యాజమాన్యం ఘనంగా చేపట్టారు శుక్రవారం ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ గోపాల్ రావు,సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం సత్యనారాయణ రావు,ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రత సంబంధించి అన్ని నియమాలు పాటించాలని తెలిపి, వాటిని పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ, ఆస్తి నష్టాలను వివరించారు. మనం చేసే ప్రతి పని సురక్షితమైనదా,కాదా అని తెలుసుకొని చేయాలన్నారు.ప్రమాదాల నివారణకు సింగరేణి అన్ని రకాల చర్యలు తీసుకుంటూ, రక్షణకు సంబంధించి వివిధ కార్యక్రమాలకు కూడా చేపడుతున్నట్లు తెలిపారు.ఫ్యాక్టరీ చట్టం ప్రకారం ప్లాంట్ లో అన్ని రకాల భద్రతా నియమాలు పాటించాలన్నారు. ప్రమాదాల నివారణలో ముఖ్యంగా గతంలో జరిగిన ప్రమాదాల నుంచి భద్రత విషయాలు నేర్చుకోని,ఇతరులు చేసిన తప్పులు మరల చేయకు దదన్నారు.ప్రాణం కన్నా ఏది విలువైనది కాదని తెలిపారు.ప్రమాదాల నివారణకు కార్మికులకు పని పట్ల శిక్షణ ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు.భద్రత యొక్క విశిష్టతపై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి, అధికారులంతా భద్రతా ప్రతిజ్ఞను చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ టి పి ఈ డి చిరంజీవి , జిఎం ఈ అండ్ ఎం శ్రీనివాసులు, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, పవర్ మేక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, పి ఈ ఎస్ ప్లాంట్ హెడ్ రమేష్ చంద్ర, డీజీఎం పర్సనల్ అజ్మీరా తుకారం, సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్, కొండయ్య పాల్గొనడం జరిగింది

# మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లపై స్పందించిన పోలీసులు




**చెన్నూర్ ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్) :** కోటపల్లి మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్ల పై పోలీసులు స్పందించారు. పోస్టర్లు వెలసిన ప్రభావిత ప్రాంతాలలో ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇతర పోలీసు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. అనంతరం చెన్నూర్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ములుగు జిల్లా వెంకటాపురం, వాజెడు మండలాల్లోని ఆదివాసుల జీవనాధారమైన అడవుల్లోకి వెళ్లకూడదంటూ సిపిఐ మావోయిస్టులు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసి ఆదివాసి ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారు దీనిపై ప్రతిఘటించిన ఆదివాసీ యువత మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లను విడుదల చేయడం హర్షనీయమని ఏసిపి పేర్కొన్నారు ప్రజల్లో చైతన్యం కల్పించేందుకే గుర్తు తెలియని యువకులు వాల్ పోస్టర్లు వేశారని, ఈ ప్రాంతంలో మావోయిస్టుల ఉనికి లేదని, వారి ప్రాభల్యం తగ్గిందని ఏసీపీ తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో మావోయిస్టుల సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు...వాల్ పోస్టర్లు ఎవరు వేసారు, ఎందుకు వేశారో పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేస్తామని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సమావేశంలో చెన్నూరు టౌన్ సిఐ దేవేందర్ రావు కోటపల్లి రూరల్ సీఐ సుధాకర్ లు పాల్గొన్నారు



## బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలి

**చెన్నూర్ ఏప్రిల్ 18 (నినాదం న్యూస్) :** ఈ నెల 27 వ తేదీన వరంగల్ లో నిర్వహించబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ చెన్నూర్ పట్టణంలో నియోజకవర్గ కార్యకర్తలకు బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ తరుణంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరళి వచ్చి కెసిఆర్ అధ్యక్షతన వరంగల్ లో నిర్వహించబోయే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నేతలు కోరారు కనీవినీ ఎరగని రీతిలో సభ నిర్వహణ జరుగుతుందని తెలిపారు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభకు హాజరయెందుకు ముందుకు వస్తున్నారని బిఆర్ఎస్ నేతలు తెలిపారు కెసిఆర్ లేని లోటును ప్రజలు గుర్తించారని సభకు విశేష స్పందన లభిస్తుందని చెన్నూరు పట్టణ బి ఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.

## గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్



**చెన్నూర్ ఏప్రిల్ 18 (నినాదం న్యూస్):** గంజాయి కేసులో ముగ్గురు నిందితు లను అరెస్టు చేసినట్లు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం ఏసీపి కార్యాలయంలో కేసు వివరాలు వెల్లడించారు వేలాలకు చెందిన సాయి కార్తీక్, ప్యాగ శేఖర్,కిష్టాపూర్ కు చెందిన సుందిళ్ల సంపత్ అనే ముగ్గురు వ్యక్తులు వారి ద్విచక్ర వాహనంపై ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి కొనుక్కుని, కొంతమేర గంజాయిని తాగి, మిగతాది చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి, చుట్టుప్రక్కల ప్రాంతల వారికి ఇసుక క్వారీ వద్ద విక్రయించేందుకు చేరుకోగా కట్టుగా వెళ్తున్న పోలీసులకు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని, వారి నుండి 290 గ్రాముల గంజాయిని రెండు ద్విచక్ర వాహనాలు రెండు సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు జైపూర్ ఏసీబీ వెంకటేశ్వర్లు తెలిపారు ఈ కేసు ఎస్ఐ శ్రీధర్ ఎస్ఐ రామలక్ష్మి తో కలిసి కేసు విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## మూడవ యూనిట్ సన్నాహక పనుల సమీక్ష సమావేశం



**చెన్నూర్ ఏప్రిల్ 18 ( నినాదం న్యూస్) :** జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం సత్యనారాయణ రావు సందర్శించారు.శుక్రవారం ప్రాణహిత గెస్ట్ హౌస్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నూతన 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రం ఏర్పాటు పనుల పై ప్లాంట్ అధికారులతో సమీక్ష సమావేశం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడవ యూనిట్ కి సంబంధించిన సన్నాహక పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ముందస్తు ప్రణాళిక ప్రకారం అన్నీ పనులను, నిర్నిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను కోరారు. 40 నెలల్లో ప్లాంట్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి ఈడి చెన్నకేశవుల చిరంజీవి,జిఎం (ఈ అండ్ ఎం) కె. శ్రీనివాసులు,ఏజిఎం (ఫైనాన్స్)మురళీధర్, ఏజీఎం (ఈ అండ్ ఎం) శ్రీ మదన్ మోహన్,డీజీఎం సివిల్ శ్రీ అజాజుల ఖాన్, 800 మెగావాటు కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఎం.వి. వేణుగోపాలరావు, డీజిఎం(ఏ యు జి) ఎస్. లక్ష్మణ్, డీజిఎం (ఎం టి పి)కె. రాజేష్, డీజిఎం (సివిల్ )కె. శివ ప్రసాద్, డీజిఎం (పర్సనల్) అజ్మీర తుకారం పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ.. రైతుల ప్రభుత్వం

- రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సంపేట రాము గౌడ్



**డోర్నకల్/దంతల పల్లి ఏప్రిల్ 18(నినాదం న్యూస్) :** కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నరసింహుల పేట దంతాలపల్లి మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సంపేట రాము గౌడ్ అన్నారు.మహబూబాద్ జిల్లా దంతలాపల్లి మండలంలోని దాట్ల,రేపోని, గున్నేపల్లి,వేములపల్లి, రామనుజాపురం,పెద్ద ముప్పారం, రామవరం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా తో పాటుగా,సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందన్నారు... దంతాలపల్లి మండలాలలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు.. మహిళలకు ఉచిత బస్సు,వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి నాలుగు లక్షల రుణాలను అందజేసి వ్యాపారులుగా మారుస్తున్నామన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన కొట్లాడే ప్రభుత్వమని,నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు కాగా అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇండ్లను మంజూరు చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా డెయిరీ గేదెల కొనుగోలు పారదర్శకంగా జరగాలి

- అదనపు కలెక్టర్ స్థాయి అధికారికి బాధ్యత
- చెరువులు, పర్యాటక అభివృద్ధి పనులకు వెంటనే టెండర్లు పిలవండి
- అధికారుల సమీక్ష సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం



**ఖమ్మం, ఏప్రిల్18( నినాదం న్యూస్) :** మధిర నియోజకవర్గానికి ఇందిర కోపరేటివ్ డెయిరీ ప్రతిష్టాత్మక పథకం, ఈ పథకం కింద కీలకమైన గేదెల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధి ర నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరా డెయిరీ, చెరువులు-పర్యాటక రంగం పనుల అభివృద్ధిపై విస్తృతస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరా కో-ఆపరేటివ్ డెయిరీ ప్రాజెక్టులో గేదెల కొనుగోలు అనేది కీలకమైన అంశమని, ఈ వ్యవహారం అంతా కూడా అదనపు కలెక్టర్ స్థాయి అధికారి తో పాటు డిఆర్డిఏ , పీడీ పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. కొనుగోలు వ్యవహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన సంబంధిత అధికారిదే బాధ్యత అని స్పష్టం చేశారు. గేదెలు ఎక్కడ, ఏవి కొనుగోలు చేయాలి అనేది లబ్ధిదారుల నిర్ణయానికి వదిలివేయాలని ఆదేశించారు. 20 వేల మంది లబ్ధిదారులు, 40 వేల గేదెలతో డెయిరీ ప్రారంభిస్తున్న నేపథ్యంలో గేదెలకు అవసరమైన గడ్డి పెంపకం, అవసరమైన స్థలం పైన సమీక్ష చేశారు. గేదెలు కొనుగోలు చేసే సమయంలో ఇన్సూరెన్స్ చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహించేటప్పుడు అందరినీ ఆహ్వానించాలని, అదనపు ఆదాయం సృష్టించడం, గేదెల సంరక్షణ, పాల సేకరణ, మార్కెటింగ్ తదితర అంశాల అన్నిటి పైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాల వ్యాపారంలో లబ్ధిదారులకు అవగాహన కలిగించేందుకు ముల్కనూరు, విజయ వంటి డెయిరీ ల సందర్శనకు దశలవారీగా తీసుకువెళ్లాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. డెయిరీ నిర్వహణకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాలయం, సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. సలహాదారును వెంటనే నియమించాలని కోరారు. డెయిరీ కమిటీ సభ్యులు కనీసంగా వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారుల ఇళ్లల్లో గేదెల సంరక్షణకు షెడ్ల నిర్మాణం, పచ్చి, ఎండు గడ్డి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల పైన సమీక్షించారు. గేదెలకు నిరంతరం ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు నిర్వహించేందుకు ప్రతి మండలానికి రెండు పశు వైద్య అంబులెన్సులు అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు. చెరువులు - పర్యాటక అభివృద్ధికి వెంటనే టెండర్లు పిలవండి మధిర, జమలాపురం చెరువులను టూరిజం ప్రాజెక్టులు అభివృద్ధి చేసేందుకు అనుమతులు వచ్చిన నేపథ్యంలో వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం నీటిపారుదల, పర్యటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ చెరువుల పరిధిలో టూరిజం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న కాటేజీలు, బోట్స్, మినీ హాల్స్ కు సంబంధించిన డిజైన్లను డిప్యూటీ సీఎం పరిశీలించారు. వీటితోపాటు మాటూరు, బయ్యారం, కలకోట, చిరుమర్రి, ముత్తారం, చింతకాని చెరువులు,- పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రగతిని ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, సెర్ప్ సరిత, నీటిపారుదల శాఖ అధికారులు సి ఈ రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఈఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా ఖమ్మం అభివృద్ధికి చర్యలు

- ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- 16వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ఏప్రిల్18(నినాదం న్యూస్):** ప్రణాళికా బద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ లోటస్ హిల్స్ నందు టియుఎఫ్ఐడిసి నిధులు రూ.100 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, క్రమపద్ధ తిలో అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ప్లాన్ ప్రకా రం అభివృద్ధి జరగాలని అన్నారు. ఖమ్మం నగరం లో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. లోటస్ హిల్స్ నందు డ్రైనేజ్ వ్యవస్థ కు ప్రతిపా దనలు ఇవ్వాలని అధికారులను ఆదేశిం చారు. నది, కాల్వ లపై అక్రమ నిర్మాణాలు, రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్ధనా మందిరాలు ఉండవద్దని, అట్టి వాటిని ప్రారంభంలోనే అడ్డుకోవాన్నారు. క్రమపద్దతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఆక్రమణల లో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద ద్వారా సహాయం అందించాలని అన్నారు.మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు నీరు నిల్వ ఉండకూడదని, నగరం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు. పనులు నాణ్యత˘తో పూర్తిచేయాలని అన్నారు. చేపట్టిన పనులు వర్షాకాలం వచ్చే లోగానే పూర్తిచేయాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. మంజూరు పనులు పూర్తిచేయాలని, కావాల్సిన పనులకు ప్రతిపాద నలు సమర్పించాలని, నిధులు తెచ్చే బాధ్యత తనదని మంత్రి తెలి పారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రు లు మంజూరు చేయిం చారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. చేపట్టిన పనులు నాణ్యతతో, కాలపరి మితితో పూర్తయ్యే లా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి 39వ డివిజన్ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు మేడారపు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళీ, రాపర్తి శరత్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 18(నినాదం న్యూస్) :** కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండేపూడి గ్రామంలో స్వయంకృషి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ప్రారంభించి మాట్లాడారు... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా తో పాటుగా,సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందన్నారు... గుండెపుడి గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు.. మహిళలకు ఉచిత బస్సు,వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి నాలుగు లక్షల రుణాలను అందజేసి వ్యాపారులుగా మారుస్తున్నామన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన కొట్లాడే ప్రభుత్వమని,నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు కాగా అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇండ్లను మంజూరు చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో స్వయంకృషి మహిళా సంఘం సభ్యులు ఉమా,సైదమ్మ,మంజుల, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ గడ్డం వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సూరబోయిన ఉప్పలయ్య,కాంగ్రెస్ గ్రామ నాయకులు రేఖ ఉప్పలయ్య,గడ్డం దామోదర్ రెడ్డి,రేఖ శ్రీను,పెద్దపులి శ్రీను,రేఖ మల్లేశం,రేఖ నరేష్,యాకేష్, గడ్డం శ్రీనివాస్,అశోక్,గడ్డం శ్రీనివాస్, బైరోజు నాగేంద్ర చారి,దేవేంద్ర చారి, బలరాం చారి,బోడపట్ల రామ్మూర్తి, అంగడి లక్ష్మయ్య,అధికారులు ఏవో వీర సింగ్,ఏపీఎం రాములు నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## థగ్ లైఫ్ నుంచి ఫస్ట్ సింగిల్ విడుదల

కమల్ హాసన్ హీరోగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తోన్న చిత్రం 'థగ్ లైఫ్'. పాన్ ఇండియా స్థాయిలో భారీ తారాగణంతో ఈ చిత్రం రూపొందు తోంది. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం అందరినీ ఆకట్టు-కుంటోంది. ఈ పాటకు కమల్ హాసన్ లిరిక్స్ అందించారు. ఆయనతో పాటు శింబు కూడా ఈ పాటలో చిందేశారు. జూన్ 5న ఈ సినిమా విడుదల కానుంది.




## గుడి కావాలంటున్న ఊర్వశి రౌతేలా..



వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌతేలా.. ఆఫ్ స్క్రీన్‌లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ఫ్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నార్త్ ఇండియాలో నా పేరు మీద ఒక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్‌టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరు తున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పైత్యం ఎక్కువైతే ఇంతే ఇలానే మాట్లాడు తారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.

## కన్నప్ప అద్భుతంగా ఉంటుంది



నటుడు మంచు మనోజ్ వెల్లడి మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు. అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.

## అర్జున్ సన్నాఫ్ వైజయంతి..

### పాత కథకు కొత్త మెరుగులు




నిర్మాణంలో ఉండగానే చర్చనీయాంశమైన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్‌రామ్ సినిమా అనగానే మాస్ ఆడియన్స్ సినిమాపై ఆసక్తి చూపించడం సాధారణం. ఈ సినిమాలో ఆయనకు సీనియర్ నటి విజయశాంతి కూడా తోడవ్వడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. పైగా తల్లీకొడుకుల నేపథ్య కథాంశంతో రూపొందిన ఈ సినిమాలో విజయశాంతి తనకు బాగా కలిసొచ్చిన పోలీసాఫీసర్ రోల్ చేశారు. కల్యాణ్‌రామ్ పాత్ర అత్యంత శక్తిమంతంగా ఉంటుందని ప్రమోషన్స్‌లో మేకర్స్ తెలియజేశారు. కథలోకి వెళితే..వైజయంతి(విజయశాంతి) సిన్సియర్ ఐపీఎస్ ఆఫీస్. ఆమెకు ఒక్కకానొక్క కొడుకు అర్జున్(కల్యాణ్‌రామ్). అర్జున్‌ని ఎలాగైనా ఐపీఎస్ ఆఫీసర్‌గా చూడాలనేది వైజయంతి కల. అందుకు తగ్గట్టే తనను ఐపీఎస్ చదివిస్తుంది. ట్రైనింగ్ కోసం ఢిల్లీ పంపిస్తుంది. ఏడాది ట్రైనింగ్ పూర్తి చేసుకొని తిరిగిరావాల్సిన అర్జున్.. వెళ్లిన అయిదోరోజే తిరిగి వచ్చేస్తాడు. కారణం తన తండ్రి మరణం. నేవీ అధికారి అయిన తన తండ్రి సముద్రంలో ప్రమాదవశత్తూ మరణించాడని పోలీసులు చెబుతారు. నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు.. అదో హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్.. తన తండ్రిని చంపిన వ్యక్తులపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ.. అర్జున్‌ని వైజయంతి వారిస్తుంది. చట్టప్రకారం దోషులకు శిక్షపడేలా చేస్తానని, నువ్వు ఐపీఎస్ పూర్తి చేయాలని చెప్పి కొడుకుని మళ్లీ ట్రైనింగ్‌కి పంపించేస్తుంది. ఏడాది తర్వాత అర్జున్ శిక్షణ ముగించుకొని తిరిగొస్తాడు. తన తండ్రి కేసుకు సంబంధించిన జడ్జిమెంట్ ఆరోజే. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశత్తే జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుంచి బయటకొస్తూనే వైజయంతిని అవమానంగా మాట్లాడతారు. అన్యాయం ముందు చట్టం, న్యాయం ఓడిపోవడం కళ్లారా చూస్తాడు.

## విజయవాడలో కీర్తి సురేశ్ సందడి



విజయవాడలో టాలీవుడ్ మహానటి కీర్తి సురేశ్ సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా కీర్తి సురేశ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నటితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నేను శైలజా' అనే మూవీతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది కీర్తి సురేశ్. ఆ తర్వాత 'మహానటి'తో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ సినిమాతో జాతీయ ఉత్తమనటిగా అవతరించింది. ఆ తర్వాత తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం కీర్తి ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కీర్తి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటి రాధికా ఆప్టే కీలక పాత్రలో నటించబోతుంది.

## బద్రీ.. రీ రిలీజ్‌కు సన్నాహాలు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్ లో పూరి జగన్నాథ్ ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాథ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాలో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడీయో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741